ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నెల్లూరు : fb.com/vaartha
PUBLISHED FROM NELLORE, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-12-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 312, పేజీలు : 10+4 వెల : 6.50

20న 'యువగళం' జైత్రయాత్ర విజయోత్సవం 3లో

తెలుగు రాష్ట్రాలనుంచి శబరిమలైకి ప్రత్యేక రైళ్లు



# ఆర్టికల్ 370 రద్దు సరైనదే

● కేంద్ర ఉత్తర్వులను సమర్థించిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ● జమ్ము-కాశ్మీర్‌పై కేంద్రం నిర్ణయాన్ని సవాల్ చేయలేం ● ఆ రాష్ట్రం కూడా దేశంలో అంతర్భాగమే: సిజెఐ చంద్రచూడ్ ● వచ్చే సెప్టెంబర్‌లోగా జమ్ము, కశ్మీర్, లడఖ్‌లో ఎన్నికలు జరపాలని ఆదేశం ● కేంద్రం తీసుకునే ప్రతి చర్యను వ్యతిరేకించడం సబబు కాదని హితవు

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** జమ్ముకాశ్మీర్‌కు సంబంధించి రాజ్యాంగంలోని 370వ అధికరణం రద్దుచేయం రాజ్యాంగ బద్ధమేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చీఫ్‌జస్టిస్ డా.డివై చంద్రచూడ్ అధ్యక్షతన ఉన్న ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం రాష్ట్రపతి ఆగస్టు 2019లో జారీచేసిన ఉత్తర్వులు రాజ్యాంగపరిధిలో ఉన్నవేనని అన్నారు. 370వ అధికరణం రద్దును సవాల్ చేస్తూ దాఖలయిన పిటిషన్లను విచారించిన ధర్మాసనం పిటిషనర్ల వాదనను తోసిపుచ్చింది. జమ్ముకాశ్మీర్‌పై కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్‌చేయలేమని, భారత్‌లో విలీనం తర్వాత జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక సార్వభౌమాధికారం లేదని, అప్పట్లో యుద్ధపరిస్థితుల దృష్టి 370వ అధికరణాన్ని ప్రవేశపెట్టారు. అది తాత్కాలిక ఏర్పాటుమాత్రమే కానీ శాశ్వతం కాదని దాన్ని రద్దుచేసే అధికారం రాష్ట్రపతికి ఉందని,హక్కుల విషయంలో జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేకత ఏమీ లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. మిగిలిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో కూడా ఆ రాష్ట్రం సమానమే, 370వ అధికరణంలోని ఒకటవ అంశం ప్రకారం జమ్ముకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమేనని ఛీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ తీర్పును వెలువరించారు. అంతేకాకుండా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో ≫2

## అది ప్రజల ఐక్యతను ప్రతిధ్వనించే తీర్పు - ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమేనంటూ సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై ప్రధాని నరేంద్రమోడీ ≫2

మంగళగిరి వైఎస్సార్సీ ఎమ్మెల్యే

# ఆర్కే రాజీనామా

## ఇంకా ఆమోదించలేదన్న స్పీకర్ తమ్మినేని



**విజయవాడ,డిసెంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** అధికార పార్టీకి చెందిన మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ళ రామకృష్ణారెడ్డి (ఆర్కే) రాజీనామా చేసారు.అధికార వైకాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసారు.ఆర్కే రాజీనామా వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో పెనుసంచలనంగా మారింది.గత కొంత కాలంనుంచి క్రీయాశీలక రాజకీయాలకుదూరంగా ఉంటున్నారు. దాంతో ఆయన పార్టీకి దూరమవుతున్నట్లు ప్రచారం జరిగినా వాటిని ఆర్కే ఖండించారు.ఈ నేపథ్యంలో ఆయన ఎమ్మెల్యే పదవికి సోమవారం రాజీనామా చేసి అధికార పార్టీ వర్గాలకు షాకిచ్చారు.ఎమ్మెల్యే పదవితో పాటు వైకాంగ్రెస్‌కు ఆయన రాజీనామా చేసారు. శాసనసభ్యత్వానికి తన రాజీనామాను ఆళ్ళ రామకృష్ణారెడ్డి శాసనసభాపతి కార్యాలయానికి వెళ్లి సభాపతి కార్యదర్శికి ఆ లేఖను అందజేసారు.వైకాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌గా ఇటీవల గంజి చిరంజీవికి పార్టీ బాధ్యతలను అప్పగించింది.2019లో అప్పటి రాష్ట్రమంత్రి టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌పై ఆర్కే విజయం సాధించారు.అప్పట్లో ఆయనకు మంత్రి పదవి లభిస్తోందని ఆర్కే ఆశపడ్డారు. ఈ క్రమంలో ఆయన పార్టీకార్యకలపాలకు దూరంగా ఉంటున్నారు. సిఎం జగన్‌కు అత్యంత సన్నిహితునిగా ఉండే గంజి చిరంజీవికి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించడంతో ≫2

గాజువాక వైఎస్సార్సీ ఇన్‌ఛార్జి

## టి దేవన్‌రెడ్డి కూడా రాజీనామా

**గాజువాక, డిసెంబరు 11, ప్రభాతవార్త:** గాజువాకలో వైఎస్సార్సీకి భారీ షాక్ తగిలింది. విశాఖ జిల్లాలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తనయుడు, నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి తన పదవికి, పార్టీకి సోమవారం రాజీనామా చేసారు. దీంతో ఇన్నేళ్లుగా పార్టీ అభివృద్ధికి కృషి చేసిన తనను కాదని అధిష్ఠానం మరొకరికి గాజువాక సీటు కేటాయించినట్లు సంకేతం రావడంతో రాజీనామా చేసినట్లు దేవన్‌రెడ్డి తెలిపారు. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఇక్కడ నుంచి పోటీచేసిన జనసేన పార్టీ అధ్యక్షుడు, హీరో పవన్ కళ్యాణ్‌పై నాగిరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆ ఎన్నికలలో నాగిరెడ్డికి 75,292 ఓట్లు రాగా, పవన్ కళ్యాణ్‌కు 58,539 ఓట్లు పోలయ్యాయి. దీంతో పవన్‌పై నాగిరెడ్డి సుమారు 17వేల పైచిలుకు ఓట్లమెజార్టీతో నాగిరెడి గెలిచారు. విశాఖ వైఎస్సార్సీలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కీలకమైననాయకుడు. అంతేకాకుండా జనసేనపార్టీ అధి ≫2



సోమవారం 'లా నేస్తం' నిధులను బటన్ నొక్కి విడుదల చేస్తున్న సిఎం జగన్

# లాయర్లకు సర్కార్ అండ

## 'లా'నేస్తం నిధులు విడుదల చేసిన సిఎం జగన్

### రాష్ట్ర వ్యాప్తంగా 2807 జూ. లాయర్లకు రూ. 7.99 కోట్లు విడుదల

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలను సామాజికంగా,ఆర్ధికంగా అణచివేయాలని ప్రయత్నిస్తున్న పెత్తందారులకు దుశ్చర్యలకు చట్టపరంగా,రాజ్యాంగపరంగా రక్షణ కల్పించేందుకు న్యాయవాదులు అండగా నిలవాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు..“లా నేస్తం” కార్యక్రమం కింద ప్రభుత్వం న్యాయవాదులకు అండగా నిలబడుతుంది.రాష్ట్ర వ్యాప్తంగా 2,677 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులకు లబ్ధిని కలిగించారు.వారి తన పాదయాత్ర సమయంలో వాగ్దానం చేసిన మేరకు జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5000 చొప్పున ఉపకారవేతనంగా ఇస్తున్నారు.జూలై2023 నుంచి డిసెంబరు వరకు వారికి ఆరునెలలకు రూ.30వేలు చొప్పున ఆర్ధిక సహాయం సోమవారం సిఎం జగన్ విడుదల చేసారు. తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయం నుంచి బటన్ నొక్కి ఇందుకు సంబంధించిన మొత్తాలను జూనియర్ న్యాయవాదుల ఖాతాలకు జమ చేసారు.మొత్తం రూ.7,98,95,000ల మొత్తాన్ని వర్చువల్‌గా లబ్దిదారుల ఖాతాల్లో జమచేసారు. ఇందుకు సంబంధించిన నగదు మొత్తానికిగాను భారీ నకలు చెక్కును సిఎం జగన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ కొత్తగా న్యాయ శాస్త్రంలో పట్టభద్రులైన యువ న్యాయవాదులు వృత్తిలో మూడేళ్ల పాటు నిలదొక్కుకునే విధంగా 'లా నేస్తం”అమలు చేస్తున్నామన్నారు. వారికి నెలకు రూ.అయిదువేల చొప్పున ఏడాది రూ.60వేలు ఇస్తున్నామన్నారు.

2,807మంది అడ్వకేట్‌లకు రూ.7,98.95,000ల మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు.న్యాయవాద విద్య కోర్సు పూర్తి చేసిన, మొదటి మూడు సంవత్సరాల్లో ప్రాక్టీసు పరంగా నిలదొక్కుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ పరిస్థితుల్లో వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేందుకు, వారికి తోడుగా నిలుస్తూ ప్రతి నెలా రూ.5వేలు, ఏడాదిలో రూ.60వేలు ఇస్తున్నామన్నారు. మూడేళ్లలో ఇలా ఒక్కొక్కరికి రూ.1.8లక్షలు ఇస్తున్నామన్నారు. దీని వల్ల వృత్తిలో వాళ్లు నిలదొక్కుకుంటారన్నారు.జీవితంలో ముందుకు వెళ్తారన్న నమ్మకం తమదన్నారు. ఇప్పటి వరకు 6,069 మందికి మేలు చేసామన్నారు.తమ ప్రభుత్వపాలనలో గత నాలుగన్నరేళ్ల మొత్తంగా రూ.49.51 కోట్లు జూనియర్ లాయర్లకు ఇచ్చామన్నారు. ఇటువంటి పథకం,ఇలాంటి ఆలోచన దేశంలో ఏ రాష్ట్రంలో లేదన్నారు.కేవలం మనరాష్ట్రంలో మాత్రమే జరుగుతుందన్నారు.

అడ్వకేట్లకు మంచి జరగాలనే ఉద్దేశంతో రూ.100 కోట్లతో ఇప్పటికు న్యాయవాదుల సంక్షేమ ట్రస్టును పెట్టడం జరిగిందన్నారు,ఈ ఫండ్ నుంచి రూ.25 కోట్లు సాయం చేయడం జరిగిందని వివరించారు. న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం తోడుగా నిలిచిందన్నారు,మెడిక్లెయిం కానీ,ఇతరత్రా అవసరాలకు రుణాలు కావొచ్చన్నారు. ఈ ఫండ్ నుంచి రూ.25కోట్ల సహాయం చేయడం జరిగిందన్నారు. న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం తోడుగా నిలిచింది. ప్రభుత్వం తరపు నుంచి న్యాయవాదులను కోరేదొక్కటే,జూనియర్లుగా ఉన్న న్యాయవాదులకు దీని వల్ల మంచి జరిగితే, వీరు స్థిరపడ్డాక ఇదే మమకారం వీళ్లు పేదల పట్ల చూపిస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసారన్నారు.ఒక ≫2



మధ్యప్రదేశ్ సిఎంగా

# మోహన్ యాదవ్

## రెండు వారాల ఉత్కంఠకు తెర

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** మధ్యప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రిగా మోహన్‌యాదవ్‌ను బిజెపి కేంద్ర పరిశీలకుల సిఫారసుల మేరకు పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసింది. ప్రత్యర్థి పార్టీ కాంగ్రెస్‌ను ఓడించి బిజెపి మళ్లీ అధికారాన్ని నిలుపుకుని రెండు వారాలకుపైగా అయింది. గత ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్యాశాఖ మంత్రిగా ఉన్న మోహన్‌యాదవ్ ఉజ్జయిని దక్షిణ నియోజకవర్గం నుంచి గెలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను పార్టీలో ఓ సామాన్య కార్యకర్తనని, తనకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చినందుకు అధిష్టాన వర్గానికి కృతజ్ఞతలు తెయజేస్తున్నానని అన్నారు. అలాగే డిప్యూటీ సిఎంలుగా జగదీశ్ దియోర, రాజేశ్ శుక్లా పేర్లను బిజెపి పేర్కొన్నది. మల్హాగఢ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జగదీశ్ డియోర 60వేల ఓట్ల మెజారిటీతో, రెవా ≫2

విశాఖకు క్యాంప్ ఆఫీసులపై

# నేడు విచారణ

**విజయవాడ,డిసెంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖకు మజిలీ కార్యాలయాల ముసుగులో ప్రభుత్వ కార్యాలయాలను తరలించే అంశంపై హైకోర్టు అమరావతి ప్రాంతానికి చెందిన కొందరు రైతులు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది.ప్రభుత్వ మజిలీ కార్యాలయాల తరలింపుపై స్టే ఇవ్వాలని అమరావతి రైతుల తరపున న్యాయవాదులు హైకోర్టును కోరారు.ఈ పిటిషన్‌పై ప్రభుత్వం తరపున అడ్వోకేట్ జనరల్ రామ్ తీవ్రఅభ్యంతర చెప్పారు.పిటిషన్‌కు విచారణ అర్హత లేదన్నారు.రోస్టర్ ప్రకారం బెంచ్‌ముందుకు పిటిషన్ వచ్చిందని హైకోర్టు న్యాయమూర్తి తెలిపారు.విచారించిన తరువాతే ఆదేశాలు జారీచేసామని న్యాయమూర్తి తెలిపారు.దానిపై మధ్యంతర పిటిషన్ వేసుకోవచ్చునని చూసించారు.రాజధాని వ్యవహారాలను విచారించే త్రిసభ్య ధర్మాసనం,పాలనాపరంగా ఏంచేయాలనే అంశంపై ప్రభుత్వమే ఆలోచించుకోవా లన్నారు. ఒకవేళ ఇందుకు సంబంధించి ఎటువంటి ఆదేశాలు ఇవ్వకపోతే తానే విచారిస్తాని హైకోర్టు న్యాయమూర్తి సూచించారు.ప్రభుత్వం తరపు నుంచి రాజధానిని తరలించడం జరుగదని,కేవలం మజిలీ కార్యాలయాలు ఏర్పాటవుతాయన్నారు,ఒక వేళ రాజధానిని తరలించాలనుకుంటే ఆ దిశలో ప్రభుత్వం ఆదేశాల తీసుకోవాలని హైకోర్టు ప్రభుత్వం న్యామవాదికి ఆదేశించింది.దీంతో కేసు విచారణను హైకోర్టు 12కు వాయిదా వేసింది.



23నుంచి 8 రోజులు

# వైకుంఠద్వార దర్శనం

## ఎలాంటి సిఫార్సులు చెల్లవన్న టిటిడి

**తిరుమల, డిసెంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ ఏడాది కూడా పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు టిటిడి ఏర్పాట్లు చేస్తోంది. ధనుర్మాసంలో ఏకాదశి ఘడియలు వైకుంఠ ఏకాదశిగా వైష్ణవాలయాలలో అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఈఏడాది డిసెంబరు 23వతేదీ శనివారం వైకుంఠ ఏకాదశి, 24న ఆదివారం వైకుంఠద్వాదశి ఘడియలతో బాటు అదనంగా మరో ఎనిమిదిరోజులు పవిత్రమైన మోక్షమార్గం “వైకుంఠద్వారం”తెరచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఇందుకోసం 22వతేదీ శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత తిరుమలేశుని ఆలయంలో పవిత్రమైన వైకుంఠ ద్వారాలను ఆగమోక్తంగా ఆలయ అర్చకులు తెరిచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాజ్యాంగ పరిధిలోని ప్రముఖులను, విఐపిలను అనుమతినిస్తారు. ఉదయం 5గంటల నుండి సామాన్య భక్తులకు మోక్షమార్గంలో మూలవిరాట్టుతో బాటు వైకుంఠద్వారం దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ≫2

# మళ్లీ 'అన్న క్యాంటీన్లు'!



సోమవారం మూడువేల కి.మీ. మైలురాయి చేరుకున్న లోకేష్ వెంట బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ

## అధికారంలోకి రాగానే ప్రారంభిస్తామన్న లోకేష్

### 'యువగళం' 3వేల కి.మీ పైలాన్ ప్రారంభం

### యువతకు స్థానికంగా ఉద్యోగాలిస్తామని హామీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబరు 11, ప్రభాతవార్త :** తుని నియోజకవర్గం తేటగుంట విడిది కేంద్రం నుండి 219వ రోజు యువగళం పాదయాత్రను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించారు. చారిత్రాత్మక మైలురాయి మూడు వేల కిలోమీటర్లు అధిగమించిన చారిత్రాత్మక ఘట్టానికి గుర్తుగా తుని యనమల గెస్ట్ హౌస్ వద్ద పైలాన్‌ను యువనేత లోకేష్, బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ, భరత్, సీనియర్ టిడిపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం లోకేష్‌తో కలిసి కుటుంబ సభ్యులు నారా బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ, భరత్ యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. దీంతో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉత్సాహంతో ముందుకు సాగారు. చారిత్రాత్మక మైలురాయి చేరుకున్న సందర్భంగా ఆనందంతో యువగళం బృందాలు కేరింతలు కొట్టారు. దీంతో జాతీయ రహదారిపై తునినియోజకవర్గం తేటగుంట వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

వైఎస్సార్సీ ప్రభుత్వం కల్పించిన అన్ని అడ్డంకులను అధిగమిస్తూ ప్రజలే సైన్యంగా యువగళం పాదయాత్ర 3వేలు కి.మీ మైలురాయికి చేరింది. తుని నియోజకవర్గం తేటగుంట పంచాయతీలో ఈ మజిలీకి గుర్తుగా వెఎస్సార్సీ సర్కారు మూసేసిన పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లు, మళ్లీ ప్రారంభిస్తామని హామీ ఇస్తూ శిలాఫలకం ఆవిష్కరించాను అని నారా లోకేష్ ప్రకటించారు. తేటగుంట పద్మనాభ పంక్షన్ హాలు వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక వైద్య సంఘాల సమాఖ్య ప్రతినిధులు (ఆర్‌ఎంపి డాక్టర్లు) యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆర్‌ఎంపి డాక్టర్లను కమ్యూనిటీ పారామెడిక్స్‌గా గుర్తిస్తూ 2017లో టిడిపి ప్రభుత్వం జీఓ నెంబర్ 465ను విడుదల చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ జీఓను అమలు చేయడం లేదని తెలిపారు. అధికారంలోకి వచ్చాక ఆర్‌ఎంపిలకు జీఓ 465ను అమలుచేయాలని కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్స్‌గా వైద్య,ఆరోగ్య శాఖలో ≫2

క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులకు

# కేంద్ర కేబినెట్ ఆమోదం

5లో

23 నుంచి గుంటూరులో

# నంది నాటకోత్సవాలు

## వైఎస్సార్ పురస్కారానికి రూ.5లక్షలు నగదు, ప్రతిమ

## ఎన్టీఆర్ రంగస్థల పురస్కారానికి రూ.1.50లక్షల నగదు బహుమతి

### దరఖాస్తుల గడువు ఈ నెల 20వరకు పొడిగింపు: చైర్మన్ పోసాని



**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** రంగస్థలానికి పూర్వ వైభవం తీసుకొచ్చేలా ఆంధ్రప్రదేశ్‌లో నంది నాటకోత్సవాలు గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞానమందిరం (బలిజేపల్లి లక్ష్మీకాంతం)లో డిసెంబర్23 నుంచి 29వరకు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర చలనచిత్ర టివి, నాటకరంగం అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణ మురళి తెలిపారు. సోమవారం విజయవాడ ఆర్టీసీ కాన్ఫరెన్స్ హాలులో నంది అవార్డుల తుది పోటీల న్యాయనిర్ణేతల సమక్షంలో 22వనంది నాటకోత్సవం-2022కు సంబంధించిన వివరాలను పోసానికృష్ణమురళి మీడియాకు వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు నాటక రంగ విస్తరణకు ఎనలేని ప్రోత్సాహం అందించిందని తెలిపారు.నంది నాటకోత్సవాల్లో భాగంగా 115 ప్రదర్శనలకుగాను రాష్ట్రంనలుమూలల నుండి పద్య,.సాంఘిక నాటకాలు,నాటిలు,బాలల నాటిక, కళాశాల, విశ్వవిద్యాలయం నాటిక(ప్లేలెట్స్) అనే ఐదు విభాగాల్లో ఎంపిక చేసిన 38 నాటక సమాజాలు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయన్నారు. ఆయా విభాగాల్లో కలిపిమొత్తం 74 అవార్డులను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.పూర్తి పార్శదర్శకంగా నంది అవార్డుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించినట్లు పోసాని కృష్ణమురళి స్పష్టం చేసారు. తెలుగు నాటక రంగం దేదీప్యమానం వెలగాలని, రంగస్థలానికి పూనర్వైభవం తీసుకునిరావాలన్న సత్సంకల్పంతో నంది నాటకోత్సవాలను ప్రతిష్టాత్మకంగా పారదర్శకంగా తీసుకురావాలన్న నిర్వహించేందుకు ప్రభుత్వం సంకల్పించిందని పోసాని తెలిపారు.

ఎంట్రీలు ప్రాథమిక ఎంపిక ఈ ఏడాది సెప్టెంబరు 6-18 మధ్య జరిగిందని, ఫలితాలను సంస్థ 19న వెల్లడించనుందని పేర్కొన్నారు.మూడు న్యాయనిర్ణేతలు బృందాల పోటీల్లో పాల్గొనడానికి ముందు వచ్చిన నాటక సమాజాల వద్దకు వెళ్లి వాళ్ల ప్రదర్శనలు తిలకించి ఎంపిక చేసాయన్నారు.

వీటిలో పద్యనాటకాల్లో 26కుగాను 10,సాంఘిక నాటకాల్లో 22కుగాను ఆరు, సాంఘిక నాటికల్లో 49కుగాను 12,కాలేజీ,విశ్వవిద్యాలయాల స్థాయిలో 9కుగాను 5,బాలల విభాగాల్లో 9కుగాను 5ఎంపిక చేయడం జరిగిందన్నారు.వారం రోజుల పోటీల్లో తుది ఎంపిక కోసం సంబంధిత సమాజాల సంస్థల చైర్మన్ సమక్షంలో జరిగిన 'లాటరీ'లో పాల్గొన్న అనంతరం ప్రదర్శనల షెడ్యూల్‌ను సంస్థ ఖరారు చేసిందన్నారు. ప్రతి రోజు ≫2




సోమవారం లా నేస్తం నమూనా చెక్కును విడుదల చేస్తున్న సీఎం జగన్

# లాయర్లకు సర్కార్ అండ

≫అన్నారు, ఒక స్నేహితుడిగా వారి దగ్గరనుంచి ఆశిస్తున్నది ఇదేనన్నారు.దీన్ని ఎప్పుడు మరిచిపోవద్దని సీఎం జగన్మోహనరెడ్డి కోరారు. వృత్తిలో అన్యాయానికి గురవుతున్న వారి పక్షాన నిలవాలన్నారు.పేదలకు అవసరమైన విద్య,వైద్యం,ఉపాధి,నివాసం మనం కల్పించాలన్నారు.ఈ లక్ష్యంతో వేసే పనులకు కొందరు ఇబ్బంది కలిగించాలని ప్రయత్నిస్తారు.వారు పెత్తందారులుగా బాగుపడాలనే ఆశతో ఉంటారన్నారు.ఈ క్రమంలో న్యాయవాదులు వారికి అండగా నిలవాలన్నారు.వృత్తిరంగంలో రాణించేందుకు ఆయా ప్రాధాన్యత రంగాల్లోని యువతకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.విద్యను పూర్తి చేసిన వెంటనే ఉపాధి కల్పించే విధంగా ఇతర విద్యాకోర్సుల వారికి అందించేందుకు అనేక చర్యలు చేపట్టిందన్నారు.ఉపాధి,ఉద్యోగ రంగాల్లో అనేక అవకాశాలను తాము అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.నైపుణ్యాభివృద్ధిరంగంలో అందరికి తాము శిక్షణ అందిస్తున్నామన్నారు.ప్రతి యువకుడు తమ సృజనాత్మక శక్తి, స్వయం ప్రతిభతో రాణించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ప్రపంచస్థాయి విద్యను పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. న్యాయవాదులకు ప్రాక్టీస్‌లో రాణింపుకు అధ్యయనం, అవగాహన అవసరమన్నారు. ఇందుకు వీలుగా వారు నిలద్రొక్కుకునేందుకు ప్రభుత్వం సహాయకారిగా నిలుస్తుందన్నారు. న్యాయవాదులు సామాజికంగా అణగారిన వర్గాలకు అండగా నిలవాలని సిఎం జగన్ పలు పర్యాయాలు విజ్ఞప్తి చేసారు.వైఎస్సార్ లా నేస్తం పథకానికి సంబంధించి ఎటువంటి ఇబ్బందులున్నా టోల్‌ఫ్రీ నెంబరు 1902కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చునన్నారు.మరింత సమర్థవంతంగా ఈ పథకాన్ని పర్యవేక్షించే విధంగా ఏకకాలంలో యువ న్యాయవాదులు పెద్ద మొత్తం సొమ్మును అందుకుని వారి అవసరాలు తీర్చిదిద్దేందుకు మరింత ఉపయోగపడే విధంగా రూపొందించామన్నారు.ప్రతి ఆరు నెలలకు ఒక సారి మీ జగనన్న ప్రభుత్వం బటన్ నొక్కి లబ్ధిని అందిస్తున్నందున అంశాన్ని గుర్తుంచుకోవాలన్నారు.ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే యువన్యాయవాదులు సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు.అందులోనే బ్యాంకు ఖాతా, ఆధార్ నెంబర్లను ఇవ్వాలి. విద్యార్హత ధృవీకరణ పత్రాలను జతపర్చాలన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,న్యాయశాఖ కార్యదర్శి జి.సత్యప్రభాకరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుంటూరులో నంది నాటకోత్సవాలు

≫ ఉదయం 9.30గంటల నుంచి రాత్రి 10గంటల వరకు నాటక ప్రదర్శనలు జరుగుతాయని తెలిపారు.5 విభాగాల్లో స్వర్ణ,రజత,కాంస్య నంది బహుమతుల కోసం జరిగే పోటీల్లో ఒక్కోదానిలో ముగ్గురు చొప్పున మొత్తం 15 మంది న్యాయనిర్ణేతలు ఈ తుది ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేస్తారని పోసాని తెలిపారు. ఎన్టీఆర్ రంగస్థల, డాక్టర్ వైఎస్సార్ రంగస్థల పురస్కారాలకు దరఖాస్తుల గడువును ఈ నెల 20వరకు పొడిగించినట్లు సమాచార,పౌరసంబంధాల శాఖ కమీషనర్, చలనచిత్ర, టీవీ,నాటకరంగ అభివృద్ధి సంస్థ ఎక్స్‌అఫీషియో కార్యదర్శి,ఎండీ తుమ్మా విజయకుమార్‌రెడ్డి తెలిపారు.ఎన్టీఆర్ రంగస్థల పురస్కారం పేరిట రూ.1,50,00నగదు అవార్డును వ్యక్తిగత స్థాయిలో విశేష కృషిచేసిన నటులు,కళాకారులకు అందజేస్తామన్నారు. కళారంగంలో సమిష్టి కృషి(టీమ్) చేసిన సమాజాలు,పరిషత్తులకు రూ.5లక్షల నగదు, వైఎస్సార్ ప్రతిమ మెమోంటో అందిస్తామన్నారు.

# రద్దు సరైనదే

≫తాము జోక్యంచేసుకోలేమని స్పష్టంచేసింది. ధర్మాసనంలోని ఐదుగురు న్యాయమూర్తులుమూడు విభిన్న తీర్పులు వెలువరించారు. దీనితో రాజ్యాంగ ధర్మాసనంలోనే విభిన్న తీర్పులు వెల్లడి అయినట్లు యింది. 370వ అధికరణం రద్దుపై కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ భారత్‌లో అంతర్భాగం అయినందున ప్రత్యేక హక్కులు ఉండవని స్పష్టంచేసింది. ఆరోజు ఉన్న ప్రత్యేకపరిస్థితులు, యుద్ధం కారణంగా 370వ అధికరణాన్ని తీసుకురావాల్సి వచ్చిందని పేర్కొంది. తాత్కాలిక అవసరాలకోసమే 370వ అధికరణాన్ని ప్రవేశపెట్టారని ఈసందర్భంగా సుప్రీంకోర్టు వెల్లడించింది. కేంద్రం తీసుకునే ప్రతిచర్యను సవాలుచేయకూడదని 370వ అధికరణం రద్దును వ్యతిరేకించే పక్షాలకు హితవు పలికింది. ఈసందర్భంగా 370వ అధికరణం రద్దుచేసేటప్పుడునిర్ణయం సరైనదేనని వెల్లడించింది. బెంచ్‌పై చంద్రచూడ్‌తోపాటు జస్టిస్ సంజయ్ కిషన్‌కౌల్, జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ సూర్యకాంత్‌లు ఉన్నారు. 16 రోజులపాటు సుదీర్ఘ విచారణచేసిన తర్వాత సుప్రీం కోర్టు తన తీర్పును గత సెప్టెంబరు ఐదో తేదీ రిజర్వులో ఉంచింది. పిటిషన్లు 370వ అధికరణం ఏకపక్షంగా రద్దుచేయడానికి వీలులేదని, ఎన్నికైన అసెంబ్లీకిఅధికారాలుంటాయని, 1957లో జమ్మూకాశ్మీర్ శాసన వ్యవస్థను రద్దుచేసారని వాదించారు. గడచిన నాలుగేళ్లుగా రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి కొనసాగుతోందని ప్రభుత్వం వాదించింది. ఉగ్రమూలాలను ఏరివేయడంతోపాటు అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలతో సమాన అభివృద్ధిని కాంక్షించడం కోసమే అధికరణం రద్దు జరిగిందని కేంద్రం వాదించింది.

**సెప్టెంబరులోపు ఎన్నికలు**

ఐదుగురు సభ్యుల ధర్మాసనం జమ్మూకాశ్మీర్‌కు వచ్చే ఏడాది సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. 2019 ఆగస్టులోనే అధికరణం రద్దయి, రెండు కేంద్రపాలితప్రాంతాలుగా ఆవిర్భవించాయని, పరిస్థితులు చక్కబడుతున్నక్రమంలో అక్కడ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని సుప్రీం ఆదేశించింది. ఐదుగురుసభ్యుల ధర్మాసనం ఎదుట కేంద్రం తన వాదనలు వినిపించింది. న్యాయపరమైన వ్యవస్థపరిధిలోనే నిర్ణయాలు తీసుకున్నామని, జమ్మూకాశ్మీర్‌జనజీవన స్రవంతిలో కలవాలని, ఉగ్రవాదం నిర్మూలనద్వారా శాంతి వాతావరణం కల్పించేందుకే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 2019లో పిడిపి బిజెపి కూటమి సంకీర్ణ ప్రభుత్వం రద్దయిన తర్వాతనే జమ్మూకాశ్మీర్‌కు నిర్దేశించిన 370వ అధికరణాన్ని కేంద్రం రద్దుచేసింది.

**హక్కుల ఉల్లంఘనపైనా దర్యాప్తు జరగాలి**

370వ అధికరణం రద్దు అంశంపై రాజ్యాంగ ధర్మాసనం మొత్తంమూడు తీర్పులు వెలువరించింది. చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ గవాయి, జస్టిస్‌సూర్యకాంత్‌లు కలిసి ఒక తీర్పు వెలువరించగా, జస్టిస్ సంజయ్‌కిషన్‌కౌల్,జస్టిస్ సంజీవ్ ఖన్నా మరో రెండుతీర్పులు వెలువరించారు. జస్టిస్ కౌల్ తన తీర్పును వెలువరిస్తూ జమ్మూకాశ్మీర్‌లో చోటుచేసుకున్న మానవ హక్కుల ఉల్లంఘనపై దర్యాప్తు జరగాలన్నారు. ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటుచేయాలని 1980 నుంచి జమ్మూకాశ్మీర్‌లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలు, హింసాత్మక ఘటనలపై ఈ కమిషన్ దర్యాప్తు చేయాలని ఆదేశించారు.

కాగా ఆగస్టు ఐదు 2019న జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే 370వ అధికరణం కేంద్రం రద్దుచేసింది. రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజించింది. అసెంబ్లీతోకూడిన జమ్మూకాశ్మీర్ కేంద్రపాలితప్రాంతం, అసెంబ్లీ లేని కేంద్ర పాలితప్రాంతంగా లడక్‌ను ఏర్పాటుచేసింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆరాష్ట్రానికి చెందిన పలు పార్టీలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలుచేసాయి. వాటిపై సుప్రీం చీఫ్‌జస్టిస్ చంద్రచూడ నేతృత్వంలోని ఐదుగురుసభ్యుల ధర్మాసనం ఈ ఏడాది ఆగస్టునుంచి సుదీర్ఘ విచారణచేసింది. సెప్టెంబరు ఐదున తీర్పు రిజర్వులో ఉంచి తాజాగా సోమవారం తన తీర్పును వెలువరించింది.



మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఆర్కే రాజీనామా

≫ మనస్తాపానికి గురై ఆర్కే రాజీనామా చేసినట్లు సమాచారం. అయితే రాజీనామా అనంతరం ఆర్కే మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే పదవికి, వైకాంగ్రెస్ పార్టీకి తాను రాజీనామా చేసానన్నారు. స్పీకరు కార్యాలయంలో ఆ లేఖను అందజేసానని తెలిపారు.దీన్ని ఆమోదించాలని స్పీకర్‌కు కోరినట్లు తెలిపారు. త్వరలోనే తన రాజీనామాకు గల కారణాలను తెలియజేస్తానన్నారు. 1995 నుంచి రాజకీయాల్లో ఉన్నానన్నారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్ కోసం పనిచేసానన్నారు. 2004లో కాంగ్రెస్ నుంచి సత్తుపల్లి సీటు ఆశించానన్నారు,కాంగ్రెస్ అధిష్టానం ఇవ్వలేదన్నారు.2009లో పెదకూరపాడు సీటు ఆశించాను.అది దక్కలేదన్నారు.రెండుసార్లు సీటు రాకపోయినా కాంగ్రెస్ కోసం పనిచేసానన్నారు. ఇప్పటి వరకు ఇసిఎం జగన్, వైకాంగ్రెస్ కోసం పనిచేసానన్నారు.కేవలం వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు ఆర్కే వెల్లడించారు

**ఆర్కే రాజీనామా లేఖను ఇంకా చూడలేదు: స్పీకరు తమ్మినేని**

ఆళ్ల రామకృష్ణారెడ్డి శాసనసభ్యత్వానికి చేసిన రాజీనామా తమ కార్యాలయానికి చేరిందని శాసన సభా స్పీకరు తమ్మినేని సీతారామ్ తెలిపారు. ఆయన అంశాన్ని పరిశీలించాల్సి ఉందన్నారు. ఆయనతో వ్యక్తిగతంగాను మాట్లాడాల్సి ఉందన్నారు. ఆపై రాజీనామా లేఖ సరైన ఫార్మట్‌ల ఉందా?లేదా! అన్నది పరిశీలించాలన్నారు.ఆ తరువాతనే నిర్ణయం తీసుకుంటామని స్పీకరు తెలిపారు.అసంతృప్తితో ఆర్కే రాజీనామా చేసారన్న విషయాన్ని ఆయన ఖండించారు.ఆయన అసంతృప్తితో ఉంటే ఎందుకు సిఎం జగన్‌తో సన్నిహితంగా ఉంటారన్నారు.

# ప్రతిధ్వనించే తీర్పు

≫ హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రజల ఐక్యత, ఆశలు, పురోగతిని ప్రతిధ్వనించే చారిత్రక తీర్పు అని కొనియాడారు. ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు నేడు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం. 2019 ఆగస్టు 5న భారత పార్లమెంట్ తీసుకున్న నిర్ణయాన్ని కోర్టు రాజ్యాంగబద్ధంగా సమర్థించింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ సోదర సోదరీమణుల ఆశలు, ఐక్యత, పురోగతిని ప్రతిధ్వనించే ప్రకటన ఇది. భారతీయులుగా మనమెంతో గర్వపడే ఐక్యతను కోర్టు మరోసారి బలపరిచింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ ప్రజల కలలను నెరవేర్చేందుకు మేం నిబద్ధతతో ఉన్నాం. ఆర్టికల్ 370తో నష్టపోయిన వారందరికీ అభివృద్ధి ఫలాలను అందిస్తాం. ఈ రోజు తీర్పు కేవలం చట్టపరమైనది మాత్రమే కాదు. రానున్న తరాలకు ఇదో ఆశాకిరణం. ఉజ్వల భవిష్యత్తుకు వాగ్దానం. బలమైన ఐక్యభారతాన్ని నిర్మించాలనే మన సంకల్పానికి నిదర్శనం అని మోడీ ఆనందం వ్యక్తం చేశారు.

ఆర్టికల్ 370 రద్దు పూర్తిగా రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేసింది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత పేదలు, అణగారిన వర్గాల హక్కులను పునరుద్ధరించగలిగాం. వేర్పాటువాదం, రాళ్లు రువ్వే ఘటనలు ఇక గతమే.దేశ ఐక్యత, సమగ్రత నేడు మరింత బలపడిందని కేంద్ర హోంమంత్రి మిత్‌షా అన్నారు.

# దేవన్‌రెడ్డి కూడా రాజీనామా

≫ నేత, సినీహీరో పవన్ కల్యాణ్‌ను భారీ మెజార్టీతో ఓడించి రాష్ట్ర రాజకీయాలనే తిరగరాసిన నేతగా ఎమ్మెల్యే నాగిరెడ్డి గుర్తింపు పొందారు. వాస్తవానికి నాగిరెడ్డికి మంత్రి పదవి కూడా ఇస్తారని అప్పట్లో పెద్ద టాక్. మంత్రిపదవి ఇవ్వకపోయినా పార్టీకి విధేయులుగా తిప్పల కుటుంబం ప్రస్థానం నడుస్తుంది.అటువంటి చరిత్ర, రాజకీయ అనుభవం గల్గిన ఎమ్మెల్యే తనయుడు రానున్న ఎన్నికలలో గెలుపు గుర్రం అయిన తిప్పల దేవన్‌రెడ్డిని చేజార్చుకోవడంతో పార్టీకి పెద్ద షాక్ తగిలినట్లయింది.

# మోహన్ యాదవ్

≫ స్థానం నుంచి శుక్లా దాదాపు 21 వేల మెజారిటీతో తమ ప్రత్యర్థులపై విజయం సాధించారు. వచ్చే యేడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ అధిష్ఠానం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈ నెల 3న వెలువడిన ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాలను గెలుచుకున్న బిజెపికి ముగ్గురు సిఎంల ఎంపికలో ఇద్దరిని ఎంపిక చేసి నియమించడంతో ఉత్కంఠకు తెరపడినట్టయింది. కాగా, ఆదివారమే విష్ణుదియో సాయిను చత్తీస్‌గఢ్‌కు ముఖ్యమంత్రిగా పార్టీ అధిష్ఠానం ప్రకటించిన విషయం విదితమే. గత నెలలో అయిదు రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో ప్రస్తుతం రాజస్థాన్‌కు మాత్రమే ఇంకా సిఎం ఎంపిక జరగలేదు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గెలిచి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిని ఎంపిక చేయగా, మిజోరంలో జోరం పీపుల్స్ మూవ్‌మెంట్ (జడ్‌పిఎం)కు చెందిన లాల్దుహోమా అఖండ మెజారిటీతో గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు. కాగా, మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని జిల్లా నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగాగెలిచిన మోహన్‌యాదవ్ (58)ను శివరాజ్‌సింగ్ చౌహాన్‌వారసుడిగా నియ మించారు. శివరాజ్‌సింగ్‌చౌహాన్ విస్తృతమైన రాజకీయ మార్గాన్ని దాటుకుని మోహన్‌యాదవ్ సిఎంగా నియమితులయ్యారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయబోతున్న యాదవ్ రాజకీయ ప్రస్థానం 2013లో ఎన్నికలో ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో మొదలైంది. అలాగే 2018లో జరిగిన ఎన్నికల్లోనూ మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచారు. ఇటీవల మధ్యప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి గెలిచారు. ఈసారి ఉజ్జయిని దక్షిణ నియోజకర్గంలో తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతన్‌ప్రేమ్‌నారాయణ్‌యాదవ్‌పై 12,941 ఓట్ల మెజార్టీతో గెలిచారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:11/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 561800
2nd Prize Rs.7000/- 39295
3rd Prize Rs.3500/-
14388 23559 35655 53416 56654
67528 80414 87420 97831 97849
4th Prize Rs.200/-
0829 2899 4276 7004 7022 8575 8691
8716 9503 9534
5th Prize Rs.100/-
1128 1925 2382 3616 4327 4462 4852
7453 8417 9180
6th Prize Rs.50/-
0095 1648 3529 5266 6244 7396 9099
0127 1727 3553 5316 6261 7438 9338
0280 1768 3626 5327 6404 7498 9476
0635 1794 3679 5398 6486 7702 9521
0841 1862 3935 5402 6490 7789 9524
0865 1943 4217 5522 6521 7852 9561
0866 2204 4228 5577 6533 8050 9638
1083 2299 4238 5632 6598 8080 9690
1155 2543 4247 5684 6656 8083 9721
1188 2676 4358 5693 6726 8105 9891
1220 2750 4385 5725 6789 8511
1319 2885 4408 6009 6931 8512
1422 3064 4444 6130 7007 8771
1432 3171 4729 6139 7080 8857
1492 3366 5120 6194 7349 8981

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 943799
2nd Prize Rs.7000/- 21165
3rd Prize Rs.3500/-
00735 21206 44436 47917 53851
58918 59020 78410 93231 97703
4th Prize Rs.200/-
4706 4850 5055 5212 6908 7433 7874
8359 8613 9313
5th Prize Rs.100/-
0457 1810 4375 5174 6683 7477 7717
7760 9664 9920
6th Prize Rs.50/-
0040 0863 2373 3694 5523 6943 8049
0130 1286 2444 3737 5533 6982 8053
0148 1389 2523 3781 5623 7070 8185
0278 1554 2614 3802 5657 7098 8532
0304 1738 2628 4103 5713 7125 8568
0396 1768 2736 4474 5957 7173 8871
0421 1993 2777 4481 5970 7403 8894
0430 2025 3016 4484 6073 7617 9010
0592 2076 3156 4490 6129 7626 9622
0605 2134 3170 4491 6417 7627 9864
0640 2189 3185 4772 6611 7684
0690 2195 3379 4778 6744 7766
0710 2266 3413 5124 6758 7773
0744 2319 3510 5371 6863 7776
0837 2350 3691 5426 6885 7938

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:11/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 441228
2nd Prize Rs.7000/- 48575
3rd Prize Rs.3500/-
14712 16948 25571 27435 28139
28530 56658 71255 86834 99348
4th Prize Rs.200/-
1496 2631 3539 5296 5536 8549 8630
9421 9474 9611
5th Prize Rs.100/-
0301 1928 3937 4074 5859 6613 7255
8645 9678 9859
6th Prize Rs.50/-
0075 1707 3444 4427 6056 7668 9417
0202 1773 3446 4569 6116 7887 9418
0303 2102 3554 4596 6187 8374 9669
0383 2124 3570 4822 6390 8499 9693
0482 2313 3626 4951 6519 8611 9708
0652 2358 3628 4975 6675 8680 9738
0788 2426 3858 5079 6781 8763 9770
0925 2577 3869 5130 6830 8799 9801
1040 2784 3893 5260 6930 8894 9943
1120 2897 4078 5496 6936 8960 9950
1220 2951 4100 5585 6945 9073
1241 3028 4148 5615 7060 9117
1261 3164 4157 5645 7192 9244
1539 3171 4183 5948 7217 9295
1657 3413 4326 6021 7388 9364

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 255671
2nd Prize Rs.7000/- 32335
3rd Prize Rs.3500/-
32068 33860 39152 40831 41723
44458 52753 82917 85336 93098
4th Prize Rs.200/-
2018 2023 4051 4375 6221 6679 8824
9087 9449 9545
5th Prize Rs.100/-
3408 3597 4068 4410 5137 5432 7091
8826 9112 9366
6th Prize Rs.50/-
0077 1800 3428 5435 6930 8184 9292
0371 1838 3468 5483 7129 8288 9298
0377 2059 3534 5589 7317 8299 9299
0388 2109 3579 5610 7386 8311 9495
0514 2200 3823 5995 7441 8397 9566
0646 2459 3963 6026 7490 8496 9604
0709 2647 3965 6076 7525 8502 9756
0983 2659 4214 6161 7614 8530 9809
1027 2873 4220 6217 7652 8713 9926
1222 2914 4259 6256 7662 8831 9984
1286 2939 4266 6315 7960 8895
1352 3016 4367 6670 8094 8998
1561 3039 4578 6797 8095 9128
1696 3299 4582 6817 8114 9141
1700 3409 4708 6876 8126 9248

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:11/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 368242
2nd Prize Rs.7000/- 42262
3rd Prize Rs.3500/-
14167 32716 43189 54971 64123
64401 72011 92059 93577 98964
4th Prize Rs.200/-
1196 2741 6374 7283 8048 8165 8507
8739 9069 9816
5th Prize Rs.100/-
2381 3651 3659 4009 4447 4670 6661
7372 7933 8412
6th Prize Rs.50/-
0055 1743 3064 4548 5406 7065 8887
0082 1774 3093 4599 5474 7142 8985
0286 1935 3163 4605 5524 7380 9077
0365 1967 3172 4623 5607 7404 9195
0426 1999 3440 4625 5687 7825 9257
0893 2007 3551 4626 5688 8083 9352
0917 2024 3585 4804 5852 8116 9464
0954 2075 3618 5020 6236 8192 9524
0995 2142 3846 5056 6394 8429 9823
1201 2326 3902 5061 6481 8501 9939
1499 2358 3905 5083 6651 8606
1574 2401 4150 5290 6660 8730
1617 2416 4255 5317 6725 8767
1643 2502 4375 5319 6733 8768
1682 2933 4446 5385 7053 8875

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 126575
2nd Prize Rs.7000/- 50403
3rd Prize Rs.3500/-
04613 07293 10641 19235 33884
36789 61796 67719 85991 94497
4th Prize Rs.200/-
0432 0787 2875 3042 3230 4038 4536
7098 8703 9577
5th Prize Rs.100/-
0874 1371 1919 2305 2544 3974 6945
7287 9178 9909
6th Prize Rs.50/-
0209 2080 3424 4931 6306 7916 8875
0239 2104 3425 5019 6332 7921 9002
0309 2134 3451 5031 6460 8002 9183
0371 2180 3572 5255 6523 8010 9231
0453 2252 3751 5310 6677 8075 9246
0631 2396 3806 5420 6679 8116 9520
1079 2549 3875 5422 6741 8172 9567
1106 2607 4083 5482 7073 8177 9568
1177 2749 4120 5774 7281 8214 9625
1366 2973 4208 5823 7368 8237 9814
1514 3006 4223 5894 7377 8460
1588 3015 4280 5953 7409 8604
1885 3098 4299 6038 7600 8776
1992 3122 4670 6120 7730 8807
2006 3397 4914 6209 7776 8840

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:11/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 217334
2nd Prize Rs.7000/- 65472
3rd Prize Rs.3500/-
05142 12693 39528 43815 66049
66314 72382 82419 85750 97550
4th Prize Rs.200/-
0028 3034 5158 5989 6361 6961 7219
7645 8514 9578
5th Prize Rs.100/-
0150 0477 1078 1429 1785 2400 3502
5744 5954 9285
6th Prize Rs.50/-
0238 1775 3225 4793 6053 7667 8760
0278 1897 3341 4817 6404 7738 8765
0344 2278 3365 4823 6485 7766 8893
0422 2314 3473 5025 6564 7809 9063
0562 2337 3680 5053 6565 7850 9453
0595 2363 3809 5114 6793 7861 9523
0745 2387 4057 5151 6905 7885 9555
0932 2738 4075 5292 7034 7991 9624
0969 2742 4136 5526 7231 8101 9657
1042 2793 4195 5602 7234 8343 9943
1146 2824 4493 5704 7436 8420
1323 2867 4543 5782 7443 8454
1358 2889 4568 5936 7460 8559
1570 2951 4618 6009 7503 8593
1612 3058 4672 6045 7520 8629

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 672710
2nd Prize Rs.7000/- 82899
3rd Prize Rs.3500/-
07977 08026 20095 20432 43403
64865 83434 94952 96042 98487
4th Prize Rs.200/-
1634 2278 2452 3691 4003 5615 6757
7415 8813 9216
5th Prize Rs.100/-
0639 1034 1633 2173 3252 6205 6464
7390 7954 9732
6th Prize Rs.50/-
0090 1364 3441 4863 6738 7914 9089
0145 1461 3548 4918 6796 8028 9190
0329 1543 3561 5071 6804 8068 9287
0486 1960 3590 5166 6872 8267 9480
0561 2268 3822 5225 6957 8315 9595
0600 2282 3855 5247 7020 8545 9597
0820 2345 3915 5375 7033 8604 9687
0896 2559 3947 5577 7084 8680 9769
0921 2662 4062 5589 7187 8795 9883
0934 2766 4177 5744 7205 8898 9973
0982 3084 4530 5951 7379 8901
1086 3098 4555 6003 7618 8955
1090 3273 4712 6199 7673 8997
1197 3308 4809 6291 7875 9029
1273 3309 4826 6690 7881 9041

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:11/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 867142
2nd Prize Rs.7000/- 85907
3rd Prize Rs.3500/-
25097 27836 46094 46427 48245
54926 65409 76495 87004 87799
4th Prize Rs.200/-
0211 0513 1875 3379 3422 4150 4216
6007 7154 7471
5th Prize Rs.100/-
0408 0844 1411 2299 5032 5070 5414
6838 9340 9691
6th Prize Rs.50/-
0190 1772 3468 5330 6364 7806 9254
0290 1810 3472 5332 6383 7857 9332
0482 1835 3535 5359 6392 7866 9362
0622 2019 3651 5444 6606 7913 9473
0758 2302 3929 5544 6640 8093 9503
0859 2470 3978 5751 6961 8286 9586
0959 2539 3999 5808 7059 8312 9634
1132 2542 4012 5895 7082 8361 9642
1138 2688 4178 6000 7120 8647 9668
1195 2830 4276 6044 7167 8753 9919
1247 3002 4468 6066 7361 8870
1338 3123 4789 6068 7392 9016
1363 3129 4977 6097 7595 9110
1645 3305 5139 6165 7640 9132
1653 3355 5241 6325 7708 9215

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 743249
2nd Prize Rs.7000/- 37711
3rd Prize Rs.3500/-
08458 17613 18423 69062 71051
79611 81202 84919 90258 96204
4th Prize Rs.200/-
0042 2462 2998 3628 5964 6076 6982
7324 8899 9304
5th Prize Rs.100/-
0146 2200 3091 4330 6126 6724 6999
7636 8456 8642
6th Prize Rs.50/-
0068 1383 2218 3848 4974 6902 8649
0129 1387 2322 3974 5054 6941 8803
0136 1617 2391 3991 5349 7220 8833
0175 1691 2453 4021 5396 7448 9013
0250 1807 2670 4102 5437 7536 9115
0432 1861 2783 4114 5610 7655 9215
0488 1882 2850 4341 5691 7748 9337
0534 1917 2912 4356 5785 7755 9638
0558 1972 2934 4376 6050 7884 9642
0670 1988 3012 4542 6329 8089 9871
0671 2045 3496 4680 6351 8199
0708 2047 3506 4781 6361 8286
1000 2130 3638 4782 6428 8321
1043 2131 3643 4815 6565 8619
1309 2201 3717 4838 6574 8623

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:11/12/23

DAY - SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 351105
2nd Prize Rs.7000/- 73892
3rd Prize Rs.3500/-
16375 16890 27487 27768 49589
51975 62632 73246 84559 95733
4th Prize Rs.200/-
0551 2075 2148 4057 4444 6583 7001
7093 7358 9425
5th Prize Rs.100/-
2685 3210 3411 4079 4614 5927 6124
6243 7483 9535
6th Prize Rs.50/-
0140 2333 3140 4441 5734 7361 8899
0209 2364 3207 4551 5784 7380 8952
0390 2417 3236 4599 6035 7494 9230
0823 2429 3471 4604 6172 7520 9273
0998 2430 3491 4801 6313 7702 9314
1022 2558 3722 4919 6742 7885 9389
1132 2572 3729 5048 6780 7931 9473
1698 2604 3746 5068 6803 7967 9654
1821 2683 3752 5176 6852 8101 9700
1833 2699 3775 5190 6914 8108 9713
1931 2762 3871 5220 6935 8217
1962 2763 3899 5278 7043 8291
2021 3032 3973 5369 7208 8355
2131 3035 4023 5544 7281 8511
2133 3096 4064 5672 7305 8713

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 761169
2nd Prize Rs.7000/- 61640
3rd Prize Rs.3500/-
15861 26725 37411 48504 59106
61458 72341 83405 83964 94922
4th Prize Rs.200/-
1447 1719 2009 2822 4079 4511 6085
7729 7950 9891
5th Prize Rs.100/-
0021 2799 6499 6840 6919 7022 8016
8850 9349 9735
6th Prize Rs.50/-
0175 2409 3846 5252 6603 8138 9009
0260 2694 3860 5341 6696 8139 9125
0422 2797 3922 5655 6809 8190 9147
0529 2967 3984 5663 6848 8372 9248
0681 2995 4098 5711 6950 8411 9328
0686 3052 4313 5776 7027 8461 9384
0714 3136 4400 5806 7166 8531 9621
0836 3269 4708 5919 7218 8653 9690
0892 3459 4811 5969 7269 8674 9769
1012 3518 4815 6018 7319 8718 9857
1668 3767 4840 6400 7799 8721
1767 3777 4955 6417 7894 8784
2017 3812 4966 6446 7973 8839
2049 3823 5053 6478 8109 8898
2085 3837 5135 6555 8110 9002

# వైకుంఠద్వార దర్శనం

≫ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథం కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే తిరుమల ఆలయం పరిసరాల్లో శుభ్రంచేసి గేట్లను ముస్తాబు చేస్తు న్నారు. వైకుంఠద్వార దర్శనాలను ఈ ఏడాది కూడా ప్రముఖులకు హారతి లేని లఘు దర్శనం అమలుచేసి తదనంతరం భక్తులకు మహాలఘు దర్శనం చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో సామాన్యభక్తులకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం 2.25లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను రోజుకు 2వేల టిక్కెట్లు పదిరోజులకు 20వేల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. భక్తులు శ్రీవాణి ట్రస్ట్‌కు 10వేల రూపాయలువిరాళమిచ్చినా 300 రూపాయలు దర్శన టిక్కెట్లు కొనుగోలుచేయాల్సి ఉంటుంది.

**23న స్వర్ణరథం, 24న చక్రస్నానం:**

పవిత్రమైన దనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుమలలో ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం ఊరేగుతుంది. శ్రీదేవిభూదేవి సమేతంగా మలయప్పస్వామివారు విశేష అలంకరణలో స్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో ఊరేగనున్నారు. కాగా 24వతేదీ ద్వాదశిరోజు పవిత్ర పుష్కరిణిలో స్వామివారి చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం జరిపిస్తారు.

**22నుండి ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టోకెన్లు:**

డిసెంబర్ 23వ తేదీ నుండి 2024 జనవరి 1వతేదీ వరకు వైకుంఠద్వారదర్శనం కల్పించేందుకు సామాన్యభక్తులకు వీలుగా తిరుపతి,తిరుమలలో 9కేంద్రాలలో 94 కౌంటర్లలో డిసెంబర్ 22వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు రోజుకు 50వేల లెక్కన 4.25లక్షలు విడుదల చేస్తారు.తిరుపతి,తిరుమల పరిసరాల భక్తులతో బాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు ఆధార్‌కార్డుతో క్యూలైన్లలో నిలబడితే టోకెన్లు తీసుకునేలా ఏర్పాట్లు చేశారు.

**ఆ పదిరోజులు సిఫార్సులకు చెక్:**

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠద్వారం తెరచి ఉంచే పదిరోజులు పాటు సిఫార్సు లేఖలు స్వీకరించడం లేదని టిటిడి ప్రకటించింది. తదనుగుణంగా సామాన్యభక్తులకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నారు. అంతేగాక టిక్కెట్,టోకెన్లు లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు.

# మళ్లీ 'అన్న క్యాంటిన్లు'!

≫ అవకాశం కల్పించాలని సీనియర్ ఆర్‌ఎంపీలకు జీవిత భీమా, ఆరోగ్య భీమా, పెన్షన్ సదుపాయం కల్పించాలని, కరోనా సమయంలో మృతిచెందిన ఆర్‌ఎంపిల కుటుంబాలకు పరిహారం ఇప్పించాలని కోరారు. లోకేష్ స్పందిస్తూ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగాన్ని నిర్వీర్యం చేసిందని కరోనా సమయంలో ఆర్‌ఎంపీ వైద్యులు సేవలందిస్తూ చనిపోవడం బాధాకరమని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రత్యేక మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి ఆర్‌ఎంపిలను కమ్యూనిటీ మెడిక్స్‌గా గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని వైద్య, నిపుణులు ఆరోగ్య శాఖలో కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్స్‌గా తీసుకునే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

**యువనేత లోకేష్‌కు విద్యార్థుల అపూర్వ స్వాగతం**

తుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద యువనేత లోకేష్‌కు వందలాది మంది విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. యువనేతకు సంఘీభావం తెలియజేస్తూ ... సెల్ఫీ కోసం విద్యార్థినీ విద్యార్థులు పోటీపడ్డారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను యువనేత లోకేష్ అడిగి తెల్సుకున్నారు. మా ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి ఇక్కడే ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాబోయే ప్రజాస్వామ్యం పరిశ్రమల ఏర్పాటుకు అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని చెప్పిన యువనేత టిడిపి- జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఉద్యోగాల కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన అవసరం ఉండదని లోకేష్ భరోసా ఇచ్చారు.

## వారం - వర్జ్యం

12-12-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
అమావాస్య తె.5.01, అనూరాధ ఉ.11.56,
వ.సా.5.20-6.53, దు.ఉ.8.40-9.25,
2) రా.10.43-12.39
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** నిష్ణాతుల నుండి సలహాలను తీసుకుంటారు. ప్రకటనలు లాభిస్తాయి.

**వృషభం :** విద్యా, వైద్యరంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. అధిక ధన వ్యయం చేస్తారు.

**మిథునం :** మీ శక్తి సామర్థ్యాలకు తగినటువంటి అవకాశాలు కలిసి వస్తాయి. విందు, వినోదాలు.

**కర్కాటకం :** నూతనమైన ఫైనాన్షియల్ స్కీమ్స్‌లో సభ్యత్వాన్ని తీసుకుంటారు. దైవదర్శనం.

**సింహం :** మనస్సులోని భావాలను మిత్ర వర్గంతో పంచుకుంటారు. గృహాలంకరణకు ప్రాముఖ్యతనిస్తారు.

**కన్య :** భూమి, గృహసంబంధమైన విషయాలు సానుకూల పడతాయి. వ్యాపార దక్షతను కనబరుస్తారు.

**తుల :** ఖర్చులు అధికంగా ఉంటాయి. వ్యాపార విస్తరణకు సమాయత్తమవుతారు.

**వృశ్చికం :** మీ ఆలోచనలు చురుగ్గా సాగుతాయి. సంగీత, సాహిత్యాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు.

**ధనుస్సు :** దూరప్రాంతాల నుండి శుభవార్తలను అందుకుంటారు. రాజకీయ పరపతిని పెంచుకుంటారు.

**మకరం :** ఇతర భాషలలో ప్రావీణ్యతను సాధించాలని నిర్ణయించుకుంటారు.

**కుంభం :** నూతన ఉద్యోగ ప్రయత్నాలలో సానుకూల ఫలితాలు సాధిస్తారు. వస్తు లాభం.

**మీనం :** అదనపు ఆదాయ మార్గాలను అన్వేషించడంలో సఫలమవుతారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో౦, హైదరాబాద్

# విజయనగరం జిల్లాలో 18న ముగియనున్న లోకేష్ పాదయాత్ర

## 20న బహిరంగ సభ

### పాల్గొననున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్, బాలకృష్ణ

**విజయనగరం,డిసెంబర్11 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయనగరం జిల్లాలో ముగియనుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. ఈనెల 18వ తేదీన పాదయాత్ర ముగియనుందని, ఒక రోజు విరామం తర్వాత ఈనెల 20వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని తెలిపారు. లోకేష్ పాదయాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లకు సంబంధించి భోగాపురం మండలంలోని పోలిపల్లిలో ఆయన ఈరోజు లాంఛనంగా భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర ముగింపు, అనంతరం నిర్వహించే బహిరంగ సభకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సోమవారం ఉత్తరాంధ్రాలో ప్రవేశించిన లోకేష్ పాదయాత్ర ఈనెల 18వ తేదీతో ముగుస్తుందన్నారు. నిజానికి పాదయాత్ర శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముగియాల్సి ఉందని, అయితే సమయాభావం వల్ల విజయనగరం జిల్లా భోగాపురంలో ముగించాల్సి వస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని యువతీ యువకులను మోసం చేసి, దగా చేసి జగన్ అధికారంలోకి వచ్చారని దుయ్యబట్టారు. ప్రతీ ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇస్తానన్న జగన్ మాటలు నమ్మిన యువత ఆశలన్నీ జగన్ అడియాశలు చేశారని విమర్శించారు. ఈ తరుణంలో యువతలో స్ఫూర్తినిచ్చేందుకు లోకేష్ యువగళం పేరిట పాదయాత్ర చేపట్టారన్నారు. యువగళం ప్రారంభించిన తొలి రోజుల్లో పాదయాత్రను వైసీపీ హేళన చేసిందని, అయితే ప్రజల నుంచి లభించిన అనూహ్యమైన స్పందన చూసి అడుగడుగునా ఆటంకాలు సృష్టించిందని, అనేక ఇబ్బందులు పెట్టిందని అచ్చెన్నాయుడు విమర్శించారు. యువగళం పాదయాత్రలో లోకేష్ ఆచరణ సాధ్యమైన హామీలనే ఇస్తూ అన్ని వర్గాల వారికీ భరోసా కల్పించారన్నారు. ఇది చూడలేక వైసీపీ ప్రభుత్వం తమ పార్టీ అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టించిందని ఆరోపించారు. తదనుగుణంగా లోకేష్ పాదయాత్రకు బ్రేక్ పడిందన్నారు. యువగళం ముగింపు సభ విశాఖలోని ఏయూ ప్రాంగణంలో నిర్వహిద్దామని తొలుత నిర్ణయించామని, ఇందుకు ఏయూ ఉన్నతాధికారులు కూడా సానుకూలంగానే స్పందించారని చెప్పారు. కానీ ఆ తర్వాత ఉన్నత స్థాయిలో వత్తిడులు రావడంతో ఆర్గానిక్ డే పేరిట ఏయూలో సభ నిర్వహించేందుకు అనుమతి నిరాకరించారని, ఇలాంటిది ఇంతకు మునుపెన్నడూ లేదని ఆయన ఆక్షేపించారు. ఈ నేపథ్యంలో విజయనగరం జిల్లా భోగాపురం మండలంలోని పోలిపల్లి గ్రామంలో ఈనెల 20 వ తేదీన సుమారు ఐదు లక్షల మందితో లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సభ నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సభలో చంద్రబాబు నాయుడుతో పాటు జనసేనాని పవన్ కళ్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పాల్గొంటారని చెప్పారు. ఈ సభకు సంబంధించి బస్సులు ఇవ్వాలని ఇప్పటికే ఆర్టీసీ అధికారులను కోరామని, ఒకవేళ ఇప్పటికే వెంటిలేటర్ మీదున్న వైసీపీ ప్రభుత్వం చెప్పిన మాటలు విని నిరాకరిస్తే మాత్రం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అచ్చెన్నాయుడు ఈ సందర్భంగా హెచ్చరించారు. పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, కిమిడి కళా వెంకటరావుతో పాటు పార్టీ నాయకులు బండారు సత్యనారాయణ మూర్తి, కోండ్రు మురళి, కిమిడి నాగార్జున తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.



సోమవారం పోలేపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

**అమరావతి: సలహా కమిటీ:** సీనియర్ నేతలు యనమల రామ కృష్ణుడు, అశోకగజపతిరాజు, అయ్యన్న పాత్రుడు, కళా వెంకట్రావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కావలి ప్రతిభా భారవతి ఉన్నారు. సమ న్వయ కమిటీలో కింజరాపు అచ్చెన్నాయుడు, దామర్ల సత్య, రవికుమార్, మంతెన సత్యనా రాయణ రాజు, రాంగోపాల్‌రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్ ఉన్నారు. మీడియా కమిటీలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడి జనార్ధన్, బివి వెంకట్రాయుడు, ఆలూరి రమేష్, సభా ప్రాంగణ కమిటీలో నిమ్మకాయల చినరాజప్ప, పల్లా శ్రీనివాసరావు, బండారుసత్యనారాయణ, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ, గణబాబు, భరత్, కూన రవికుమార్, ఫుడ్ అండ్ వాటర్ కమిటీలో అయ్యన్నపాత్రుడు, దేవినేని ఉమ, పీలా గోవింద్, కెఎస్‌ఎన్‌ఎస్ రాజు, జ్యోతుల నెహ్రూ, వసతి కమిటీలో గంటా శ్రీనివాసరావు, బుద్దా వెంకన్న, దీపక్‌రెడ్డి, గండి బాబ్జి, వీరంకి గురుమూర్తి, వాసు , పార్కింగ్ కమిటీలో రామరాజు (ఉండి ఎమ్మెల్యే), చిం తమనేని ప్రభాకర్, వెలగపూడి రామకృష్ణ, నజీర్, వేదిక నిర్వహణ కమిటీలో నిమ్మల రామానాయుడు, దీపక్‌రెడ్డి, రవినాయుడు, వలంటీర్స్ కోఆర్డినేషన్ కమిటీలో గణబాబు, రాంగోపాల్‌రెడ్డి, ప్రణవ్ గోపాల్, బ్రహ్మం చౌదరి, రవాణా కమిటీలో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, పెందుర్తి వెంకటేష్, ఎమ్మెల్సీ వేసాడ చిరంజీవి, ఆర్థిక వనరుల కమిటీలో అనగాని సత్యప్రసాద్, ప్రత్తిపాటి పుల్లారావు, బిసి జనార్ధన్‌రెడ్డి, మెటీరియల్ కమిటీలో శ్రీకాంత్ (పార్టీ కార్యాలయం), మలిశెట్టి వెంకటేశ్వర్లు, విశాఖ బ్రాండింగ్ కమిటీలో వెలగపూడి రామకృష్ణ, గణబాబు, గండి బాబ్జీ, మాస్టర్ ఆఫ్ సెర్మనీలో కింజరాపు అచ్చెన్నాయుడు, పయ్యా వుల కేశవ్, ఎంఎస్ రాజును పార్టీ అధిష్ఠానం నియమించింది.

# టిడిపి జాతీయ కార్యాలయంలో 'యువగళం' విజయోత్సవం



లోకేష్ 'యువగళం' 3వేల కి.మీ పాదయాత్ర విజయోత్సవ వేడుకలో పార్టీసీనియర్ నేతలు

**అమరావతి, డిసెంబర్ 11,ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర సోమవారం 3వేల కిలోమీటర్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఇక్కడి పార్టీ జాతీయ కార్యాయంలో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ శ్రవణ్ కిలారు ఆధ్వర్యంలో భారీకేక్‌ను కట్ చేసి వేడుక జరిపారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మండలి మాజీ చైర్మన్ షరీఫ్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, మీడియా కోఆర్డినే టర్ దారపనేని నరేంద్ర, పార్టీనాయకులు బొద్దు లూరి వెంకటేశ్వరరావు, కట్ట జనార్ధన్, పంతగాని నరసింహ ప్రసాద్, దారు నాయక్, పాతర్ల రమేష్, హసన్‌రావు, దేవినేని శంర్ నాయుడు, తెలుగు యువత సభ్యులు గద్దిసుశీల్ ,పెద్ది శరత్, బండి సాయి, కందెల శివరామ్, వర్ధన్, బసవయ్య, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మనోహర్ అరెస్టు అప్రజాస్వామికం: అచ్చెన్నాయుడు



**అమరావతి, డిసెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌తోపాటు జనసేన నాయకులను విశాఖలో అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. విశాఖలో అత్యంత రద్దీగా ఉండే టైకూన్ జంక్షన్‌ను వైకాపా నేతలు స్వప్రయోజనాల కోసం మూసేసి ప్రజలను ఇబ్బంది పెట్టటం దుర్మార్గం అని అన్నారు. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న ప్రతిపక్ష నేతలపై పోలీసులు దౌర్జన్యం చేయటం సరికాదన్నారు. వైకాపా నేతల ఆస్తులకు వాస్తుదోషం ఉందంటూ ప్రజా రహదారిని మూసి వేయటం వైకాపా అరాచకాలకు అద్దం పడుతోందన్నారు. నాలుగున్నరేళ్లలో కొత్తగా ఒక్కరహదారి నిర్మించకుండా ఉన్న రహదారులను వాస్తు పేరుతో మూసేస్తారా? అని ప్రశించారు. కేంద్ర ప్రభుత్వం రహదారుల నిర్మాణం కోసం కేటాయించిన నిధులను కూడా దారిమళ్లించి అక్రమాలకు పాల్పడ తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అసలు రూల్ ఆఫ్ లా' అమలవు తుందా? అని ప్రశ్నించారు. ప్రజాప్రయోజనాల కోసం ఉపాయోగించాల్సిన చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని, వెంటనే టైకూన్ జంక్షన్‌ను తెరిచి రహదారిని పునరుద్ధరించాలని, అరెస్టు చేసిన జనసేన నేతలను వెంటనే విడిచిపెట్టాలని టిడిపి డిమాండ్ చేస్తోందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

### మనోహర్ అరెస్టును ఖండిస్తున్నాం: లోకేష్

ప్రజాసమస్యలపై శాంతియుతంగా విశాఖలో నిరసన తెలుపుతున్న జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, జనసేన నేతల అక్రమ అరెస్టును ఖండిస్తున్నానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. నిరసన తెలిపే హక్కు కూడ లేకుండా చేసిన నియంత పాలనకు చరమగీతం పాడుదామని ఆయన పిలుపునిచ్చారు.

# నార్మల్ రూట్‌లోనే హాంపీ ఎక్స్‌ప్రెస్

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే హంపి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఇకపై నార్మల్ రూట్ లోనే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతీ రైల్వే, బెంగుళూరు డివిజన్ పరిధిలోని సత్య సాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)-బాసంపల్లే రైల్వే స్టేషన్ల మధ్య జరుగుతున్న రైల్వే భద్రతా పరమైన పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే అనేక రైళ్లను రైల్వే శాఖ ఈ నెల 08 శుక్రవారం నుంచి 2024 ఫిబ్రవరి 08 వరకు రద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైళ్లను పాక్షికంగా, ఇంకొన్ని రైళ్లను దారిమళ్లించి నడుపుతున్న విషయం పాఠకులకు విధితమే. ఇందులో భాగంగా, హుబ్లీ-హైసూర్-హుబ్లీ మధ్య తిరిగే నెంబర్ 16591/92 హంపి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను కూడా రెండు మాసాలపాటు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలతోపాటు, రైల్వే యంత్రాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశాలున్న విషయాన్ని పరిగణలోకి తీసుకొని అంశాలను పరిశీలించిన నైరుతీ రైల్వే అధికార యంత్రాంగం హంపీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జనరల్ రూటులోనే నడపాలని రైల్వే వర్గాలు ఎట్టకేలకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో హుబ్లీ-మైసూర్-హుబ్లీ మధ్య తిరిగే నెంబర్ 16591/92 హంపి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను యధావిధిగా నార్మల్ రూట్‌లోనే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు వెల్లడించాయి.



# తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలైకి మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డివిజన్ 11 ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వాముల వారి దర్శనార్థం తెలుగు రాష్ట్రాల నుంచి భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ మరికొన్ని ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**కాచిగూడ-కొల్లాం-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :** కాచిగూడ నుంచి కొల్లాం వ ఎళ్లే నెంబర్ 07109 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 18, 25, జనవరి 01, 08, 15 తేదీల్లోప్రతి సోమవారం రాత్రి 11:45 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి, బుధవారం త ఎల్లవారుజామున 5:30 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07110 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 20, 27, జనవరి 03, 10, 17 తేదీల్లో ప్రతి బుధవారం ఉదయం 10:45 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి, గురువారం మధ్యాహ్నం 03 :45 గంటలకు కాచిగడ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, శ్రీరాం నగర్, గద్వాల, కర్నూలు, డోన్, గుత్తి, తాడిపర్తి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట, తిరుపతి, పాకాల, చిత్తూరు, కాట్పాడి, జోలార్ పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పోదనూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం టౌన్, కొట్టయాం, చెంగనశేరి, తిరువళ్ల, చెంగనూరు, మవళికెర, కన్యాకులం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# లాండ్ టైట్లింగ్ చట్టంపై హైకోర్టులో సవాల్ చేస్తాం

### బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్త:** ప్రభుత్వం ఈ మధ్య ప్రవేశపెట్టిన ఎపి లాండ్ టైట్లింగ్ చట్టం చెల్లుబాటుపై హైకోర్టులో రిట్ పిటీషన్‌ను దాఖలుచేస్తామని రాష్ట్రబార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు తెలిపారు. ఈ చట్టం గురించి సుదీర్ఘంగా బార్ కౌన్సిల్‌లో చర్చించామని, ఇది ప్రజా ప్రయోజనాలకు ప్రత్యేకించి పేద,ఆర్థికంగా బలహీన వర్గాల ప్రయోజనాలకు విరుద్దంగా ఉందన్నారు. కాబట్టి దానిని రద్దుచేయడానికి చర్యలు తీసుకోవాలని సిఎంకు విజ్ఞప్తి చేయాలని బార్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించిందని ఆయన తెలిపారు. ఇదేఅంశంపై న్యాయవాదులు తమ విధులను బహిష్కరిస్తున్నట్లు తెలియవచ్చిందని, విధులను బహిష్కరించకుండా ప్రత్యామ్నాయమార్గాలలో తెలియ చేయాలని ఆయనఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# భక్తులకు నాణ్యమైన లడ్డూలు

## టిటిడి దిట్టం ప్రకారమే ముడిపదార్థాలు వినియోగం



**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతి నిధి:** కోట్లాదిమంది భక్తుల ఇష్టదైవమ్ కొండల రాయుడు దర్శనం తరువాత అంతే పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాలు నాణ్యతగా, రుచిక రంగా తయారీకి తిరుమల తిరుపతి దేవస్థానం దృష్టి సారిస్తోంది. లడ్డూల నాణ్యతపై ఇప్పటికే భక్తుల నుండి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ప్రసాదాల తయారీ పోటులో వైష్ణవ బ్రాహ్మ ణులు ఎంతో భక్తితో,పవిత్రంగా విధులు నిర్వహి స్తున్నారు. టిటిడి నిర్ణయించిన దిట్టం ప్రకారమే లడ్డూలు తయారుచేస్తున్నారు. లడ్డూతయారీలో కీలకమైన బూందీ తయారు పోటులో వినియో గిస్తున్న పదార్థాలను తనిఖీ చేస్తున్నారు. కలకండ, ఎండుద్రాక్ష,యాలకులు, జీడిపప్పు వినియోగం దిట్టం ప్రకరామే ఉండేలా పర్యవేక్షిస్తున్నారు. ప్రతిరోజూ 4లక్షల వరకు లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి. లడ్డూ ప్రసాదాల కోసం భక్తులు నుంచి డిమాండ్ ఏర్పడుతోంది. సరాసరి 4.50లక్షల వరకు లడ్డూలు అవసరమవుతున్నాయి. భక్తుల రద్దీ లక్షమంది పైగాచేరిన రోజుల్లో సరాసరి 80వేలమందికి పైగా 90వేలమంది భక్తులకు స్వామివారి దర్శనం చేయించిన రోజుల్లో ఒక్కో భక్తునికి 4 లడ్డూలు మాత్రమే విక్రయిస్తున్నారు. ప్రస్తుతం టిటిడి అమలుచేస్తున్న విధానంలో గోవిందుని దర్శనం చేసుకున్న ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నారు. ఇలా రోజుకు సరాసరి 70వేల వరకు లడ్డూలు సరిపోతు న్నాయి. ఇక మిగిలిన 3.30లక్షల లడ్డూలనే భక్తులకు విక్రయించాల్సి వస్తోంది.ఇందులో టిటిడి ఉద్యోగులు, విఐపి బ్రేక్ దర్శనాలకు వచ్చే ప్రముఖులు, ఇతరత్రా శాఖల సిబ్బంది కూడా లడ్డూలు అవసరాలకోసం కొనుగోలుచేస్తుం టారు. ఈ నేపథ్యంలో వెంకన్న లడ్డూప్రసాదాలను భక్తులకు కోరినన్ని అందించేందుకు ప్రత్యామ్నా యంపై టిటిడి అధి కారులు కూడా దృష్టి పెట్టారు. ప్రతినెలా కోటి లడ్డూల అమ్మ కాలు జరుగుతున్నాయి. తిరుమల బూందీపోటులో కార్మికులు పనిచేస్తున్నా రోజుకు సరాసరి 4లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేస్తున్నారు. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు) తో బాటు 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు (పెద్దవి) 3వేల వరకు ,వడలు 2వేల వరకు తయారుచేస్తున్నారు.

# పడవల ద్వారా గట్టుకు చేరుతున్న వరి

### వరి చేలల్లోనే పడవలు

### వర్షం లేకపోయినా తగ్గని నీరు

### మళ్లీ తుఫాను ముప్పుతో ఆందోళన

**ప్రభాతవార్త - ఏలూరు, పశ్చిమ:** కాయకష్టం చేసి అప్పులు తెచ్చి పండించిన వరి మిచౌంగ్ తుఫా నుతో నీట మునిగింది. తుఫాను వెళ్ళాక వర్షం తగ్గిపోయింది. గత నాలుగు రోజుల నుండి వర్షం లేదు. కానీ చేలల్లో నీరు మాత్రం ఏమాత్రం తగ్గలేదు. పల్లాలు మెరకలు అనే తేడా లేకుండా వరి చేలపై నీరు అలాగే నిలిచి వుంది. తుఫానుకు నేలకు వరిగిన వరి దాదాపు అన్నీ చోట్ల మొక్కలు వచ్చింది. దీంతో రైతులు వాటిని వదులుకున్నారు. మరో వైపు దాళ్వా ఆకు కోసం వేసిన నారుమడులు నామరూపాల్లేకుండా పో యాయి. నరసాపురం, మొగల్తూరు, యలమం చిలి, ఆచంట, పెనుగొండ, పోడూరు, వీరవాసరం మండలాల్లో అత్యధికంగా వరికి చేటుకల్గింది. మిగతా మండలాల్లో నష్టం పాక్షికంగా వుంది. మునిగిన చేలల్లో నుండి వరిని కోసి పడవల్లో తెచ్చుకుంటున్నారు అది కూడా కుళ్ళిపోకుండా కనీసం 50 శాతం చేలల్లో రైతులు కుటుంబ సభ్యులతో వెళ్ళి సొంతంగా కోత కోసుకుని వరిని గట్టుకు తెచ్చుకుని రోడ్డు పొడవున ఆరబెట్టుకుంటున్నారు. నరసాపురం, పాలకొల్లు, భీమవరం, పోడూరు, ఆచంట మండలాల్లో ఈ దృశ్యాలు ఎక్కువగా కనబడుతున్నాయి. రంగుమారిన మొక్కలు వచ్చిన ధాన్యాన్ని కొంటామని తేమ శాతాన్నీ పరిగణలోకి తీసుకోమని ప్రభుత్వ అధికారులు నేతలు చేబుతున్నా అది క్షేత్ర స్థాయిలో అమలు జరుగుటలేదని రైతులు ఆలోచిస్తున్నారు.

# తిరుమల సమాచారం



## భక్తిమార్గంతోనే ముక్తి: విద్యాదీశ తీర్థస్వామి

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం భగవంతుని నామస్మరణ చేయడంతోనే ప్రజలు ముక్తికి చేరువవుతారని ఉడిపి పాలిమర్ మఠం మఠాధిపతి విద్యాదీశ తీర్థస్వామి తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం విద్యాదీశతీర్థస్వామి శిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తోలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఇఒ ధర్మారెడ్డి ,అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## భక్తులసేవలో తరించండి

### అసౌకర్యం లేకుండా స్వామిదర్శనం చేయించాలి

### చెన్నై ఎల్ఎసి సభ్యుడు రాధాకృష్ణకు ఛైర్మన్ భూమన హితవు

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనాడు చెన్నైనగరంలోని శ్రీవేంకటేశ్వర స్వామిఆలయంలో భక్తులకు స్వామివారి దర్శనం సంతృప్తికరంగా చేయించాలని, భక్తుల సేవలో స్థానిక సలహామండలి సేవలందించాలని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి హితవు చేశారు. చెన్నై స్థానిక ఆలయ సలహామండలి సభ్యుడిగా నియమితులైన రాధాకృష్ణ సోమవారం సాయంత్రం తిరుపతికి చేరుకున్నారు. ఇక్కడ ఛైర్మన్ నివాసంలో నియామకపత్రం అందుకున్నారు.



## 17నుండి పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పారాయణం

17వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభం కానుండటంతో తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. నెలరోజులపాటు రోజుకో తిరుప్పావై ప్రవచనంతో స్వామివారిని మేల్కొలపనున్నారు. ఉదయం గంటల నుండి 8గంటల వరకు తిరుప్పావై పాశురాలను పారాయణం చేస్తారు. 2024 జనవరి 14వరకు తిరుమలేశుని ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేస్తారు. తిరుమలలోని పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పాశురాల పారాయణం నిర్వహించి, భక్తులందరూ పఠించేలా ఎస్వీ బిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు.

## సుప్రభాతసేవ రద్దు

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజామున వైఖానస ఆగమోక్తంగా నిద్రనుండి మేల్కొలిపేందుకు నిర్వహించే సుప్రభాతసేవ ధనుర్మాసం ఆరంభంతో రద్దవుతుంది. సుప్రభాతం స్థానంలో పవిత్రమైన ధనుర్మాసంలో గోదాదేవి తిరుప్పావై పాశురాళ్ళ ప్రవచనంతో ఆలయ అర్చకులు,జీయంగార్లు మేల్కొలపడం ఆనవాయితీ. ఈనెల 16వతేదీ వరకు వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ నిర్వహి స్తారు.

## తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ: నదుల్లో పుణ్యస్నానాలు..శివాలయాల్లో ప్రత్యేక పూజలు

**నందిగామ, డిసెంబరు11 ప్రభాతవార్త ప్రతినిధి :** కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో వేకువ జామునే శైవాలయాలు,నదీ తీరాలు దీప శోభతో వెల్లివిరి సాయి.దాదాపు అన్నిన ప్రముఖ పుణ్య క్షేత్రాల్లోని శివాలయాలు కిటకిలాడాయి. వేకువ జాము నుంచే గోదావరి, కృష్ణా నదుల్లో పుణ్య స్నానాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరం, విజయవాడ, శ్రీశైలం, శ్రీకాళహస్తి, తదితర ప్రాంతాల్లో భక్తుల రద్దీ నెల కొంది. నదుల్లో పుణ్యస్నానాల అనంతరం మహి ళలు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరంలో పుష్కరఘాట్, కోటిలిం గాలఘాట్‌కు వేకువజాము నుంచే భక్తులు తరలి వచ్చి శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఇక కృష్ణానదిలో అయితే నది ఉత్తర వాహినిగా ప్రవహించే ముక్త్యాలనుంచి విజయవాడ వరకు దాదాపు మూడు,నాలుగు కిలో మీటర్లు దూరంలో ఉండే పర్వతశ్రేణులపై వేంచేసియున్న ప్రాచీన శివాలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. గుడిమెట్ల,రామన్నపేట, కాసరబాదా, ముక్త్యాల్లో శివాలయాల్లో భక్తులు నదుల్లో పుణ్యస్నానాల అనంతరం ప్రత్యేక పూజల చేసారు. ఇక ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలన్నింటిలోను మహిళా భక్తులు వేకువ జామునే ఆలయానికి తరలివెళ్ళి ఆయా ఆలయాల ప్రాంగణాల్లో దీపారాధనలు చేసారు.పలు జిల్లాల్లోని పట్టణాల్లోని శైవాలయాల్లో జ్వాలతోరణం,కోటి లింగార్చాన కార్యక్రమాలు నిర్వహించారు.


**INCRED FINANCIAL SERVICES LIMITED**
**(Erstwhile known as KKR INDIA FINANCIAL SERVICES LTD)** InCred finance

నమోదిత కార్యాలయం: యూనిట్ నం.1203, 12వ అంతస్తు, బి వింగ్, ది క్యాపిటల్, ప్లాట్ నం.సి-70, జి-బ్లాక్, బంద్రా, కుర్లా కాంప్లెక్స్,బంద్రా ఈస్ట్,ముంబై-400 051.

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు/IES) సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యొక్క 13 (4) సెక్షన్ క్రింద (స్థిరాస్తులు/ IES) నిమిత్తం స్వాధీనతా ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క రూల్ 8(1)కి అనుగుణంగా, సదరు నోటీసుల స్వీకరణ తేదీ/నోటీసుల తేదీ నుండి 60 రోజులలోగా ప్రతి అకౌంట్‌పై పేర్కొన్న విధంగా మొత్తాన్ని తిరిగి చెల్లించుటకు ఆయా రుణగ్రహీతలకు పిలుపునిస్తూ దిగువ సంతకందారు ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయినందున ప్రతి అకౌంట్ పై పేర్కొన్న తేదీన డిమాండు నోటీసులను జారీ చేసినారు. మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు విఫలమైనందున సాధారణ ప్రజానీకం మరియు రుణగ్రహీతలకు ఇందుమూలముగా సూచించునది ఏమనగా ప్రతి అకౌంట్‌పై పేర్కొన్న తేదీలలో సదరు నిబంధనల యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె పై సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకం మరియు ముఖ్యంగా రుణగ్రహీతలను హెచ్చరించునది ఏమనగా ఆస్తులతో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఆస్తులతో ఎలాంటి లావాదేవీలైనా రుణ అగ్రిమెంటు ప్రకారం అటుపై వడ్డీ మరియు మొత్తం కొరకు ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉండును. చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లను సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతలు గమనించగలరు.

| రుణ ఒప్పందం నం./రుణగ్రహీత(లు) పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకొన్న తేదీ & స్వాధీనం తరహా |
|---|---|---|
| LNHYD31520-211618951<br>1) కురు చేటి వీరబ్రహ్మాచారి గోల్డ్ వర్క్స్ రుణగ్రహీతగా<br>2) వీరబ్రహ్మాచారి కురుచేటి<br>3) సంపూర్ణ కురుచేటి సహరుణగ్రహీతలుగా | 22వ సెప్టెంబరు 2023 మరియు రూ.99,28,196/- (రూపాయలు తొంభై తొమ్మిది లక్షల, ఇరవై ఎనిమిది వేల, ఒక వంద మరియు తొంభై ఆరు మాత్రమే) 21/09/2023 నాటికి | 11-12-2023 & సింబాలిక్ స్వాధీనం |

**తనఖా పెట్టిన ఆస్తి షెడ్యూల్**

ఆస్తి I:- శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పిన్ కోడ్ నం. 524001 యొక్క నెల్లూరు S.R.O యొక్క పరిధిలోని మరియు నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ యొక్క పరిధిలోని నెల్లూరు బిట్-1లో వున్న ASST: 1031025470, నెల్లూరు, రెవిన్యూ వార్డ్ నం.20-1, NMC క్వార్టర్స్, ఇం.నం 20/1/1667 - పన్ను రసీదు ప్రకారం ASST: No.25999/498/54579, పాత ఇం.నం. 1201, కోట మిట్ట రోడ్, వార్డ్ నం.20 C.A.S.No.323, 324 మరియు 1394 (మునిసిపల్ సర్వేయర్ నివేదిక ప్రకారం)లో ప్లాట్ నం.46 కలిగివున్న 12 అంకణాలు లేదా 96.0 చ.గజాలు లేదా 80.26 చ.మీటర్ల యొక్క విస్తీర్ణంలో నిర్మింపబడిన 3 అంతస్తులతో కలిగిన RCC పై కప్పు భవనం యొక్క భూమితో కలిపి ఇతర అన్ని కామన్ హక్కుల వినియోగంతో సహా. సరిహద్దులచే : తూర్పు చే : రోడ్-20.0 "అడుగులు. దక్షిణం చే: చిన్నకోట్ల లక్ష్మమ్మకు చెందిన ఇల్లు 43'-06". పడమర చే: యాసానికి చెందిన ఇల్లు-20.0". ఉత్తరంచే : అల్లా బక్షుకు చెందిన ఇల్లు- 42.09" అడుగులు. ఆస్తి II :- శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, పిన్ కోడ్ 524001 యొక్క బుచ్చిరెడ్డి పాలెం పరిధిలో S.R.O పరిధిలో యల్లయపాలెం పంచాయత్‌లో వున్న, సర్వే నం: 620/2లోని "శ్రీవిఘ్నేశ్వర నివాస్" పేరిట లే అవుట్‌లోని ప్లాట్ 9,10 నం. కలిగిన 48.82 అంకణాలు లేదా 390.56 చ.గజాలు యొక్క విస్తీర్ణం ఖాళీ స్థలం. సరిహద్దులు: తూర్పుచే: లే-అవుట్ రోడ్. దక్షిణం చే: ముస్లిమ్‌కాలనీ, పడమరచే : ప్లాట్ నం: 7,8, ఉత్తరం చే: ప్లాట్ : నం.11, ఆస్థలంపై వున్న అన్ని భవనం మరియు కట్టడాలు కలిపి, లేదా ఆ భూమిపై శాశ్వతంగా నెలకొల్పబడినవి ఏవైనా, ప్రస్తుత మరియు భవిష్యత్ రెండింటా మరియు అన్ని ఈజమెంటరీ/మామూల్ హక్కులు దానితో అనుబంధమైనవి అన్నీ.

సదరు రుణగ్రహీతలు ముందు పేర్కొన్న విధంగా ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు చెల్లింపులు చేయడంలో విఫలమైతే, సదరు చట్టం యొక్క 13(4)సెక్షన్ క్రింద పై సెక్యూర్డ్ ఆస్తులపై IFSL ప్రొసీడ్ కావచ్చు మరియు వర్తించే నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న పార్టీలు పరిణామాలు మరియు ధర మొత్తంగా రిస్క్‌కు బాధ్యత వహించవలసి ఉంటుంది.

సం/- అధీకృత అధికారి, ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ తరవున.
(గతంలో KKR ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా తెలిసినది)

ప్రదేశం: నెల్లూరు, తేదీ: 12.12.2023

వార్త

ఇతరుల మాటలను శ్రద్ధగా వినేవారు ప్రతిచోటా తమ పలుకుబడిని పెంచుకుంటారు.

-విల్సన్ మైజ్నర్

# అమలుకాని చట్టాలతో అభాసుపాలు!


జాగ్రత్తలు తీసుకోవడానికి, భయపడడానికి చాలా వ్యత్యాసం ఉంది. అంతేకాదు జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడం ఏ మాత్రం సమంజసం కాదు.ప్రజారోగ్యంపై దాడిచేస్తున్న విషజ్వరాలు,గుండె, కేన్సర్, తదితర ప్రాణాంతక జబ్బులతో దేశవ్యాప్తంగా కోట్లాదిమంది అల్లాడుతున్నారు. లక్షలాది మంది అసువులు బాస్తుండగా కోట్లాది మంది ఆస్పత్రుల పాలవుతున్నారు. అయితే అందరికీ ఆరోగ్యం అనేది ఇప్పటికీ అందుబాటులోకి రాలేదనే చెప్పొచ్చు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించినా,వెచ్చిస్తున్నా ఇంకా లక్ష్యానికి కనుచూపుమేరలో కూడా చేరుకోలేదు. మొన్న కరోనా రక్కసి విజృంభణతో దేశంలో కోట్లాదిమంది ఎంతటి ఇబ్బందులకు గురయ్యారో, మనవైద్య ఆరోగ్య వ్యవస్థ డొల్లతనం తేటతెల్లమైంది. ఆ అనుభవాల దృష్టితోనైనా పాలకులు వైద్యరంగానికి అవసరం మేరకు నిధులు కేటాయించడం లేదు. ఇప్పటికీ అవసరం మేరకు సిబ్బంది కానీ, మౌలిక వసతులు కానీ అందుబాటులోకి తీసుకురాలేదనేది వాస్తవం.వైద్యం సంగతి దేవుడెరుగు కనీసం వ్యాధులు సోకకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవడంలో కూడా పాలకవర్గాలు విఫలమవుతున్నాయి. సాధారణ ప్రజల కన్నా నిత్యం సిగరెట్లు, బీడీలు, చుట్టా తదితర పొగాకు ఉత్పత్తులను వినియోగించేవారు, మద్యం సేవించేవారు ఇలాంటి వ్యాధులకు అధికశాతం గురవుతున్నారని ఎన్నో అధ్యయనాలు వెల్లడించాయి. ముఖ్యంగా మద్యం కంటే ధూమపానంతోనే అధికశాతం ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. కేవలం పొగతాగడం వల్ల యేటా దాదాపు ఎనభై లక్షల మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది.పొగతాగేవారే కాదు. వారు పీల్చి వదిలేసిన పొగను పీల్చినవారు కూడా అధికసంఖ్యలోనే రోగాలబారినపడి మరణిస్తున్నారు. ఇలా పరోక్షంగా మరో ఇరవై లక్షల మందికిపైగా మరణిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలే వెల్లడిస్తున్నాయి. దీనికితోడు పొగాకు, దాని ఉత్పత్తులు ఏ రూపంలో తీసుకున్నా ఊపిరితిత్తుల కేన్సర్ వంటిరోగాలు విజృంభించిపోతున్నాయి. ప్రజల అనారోగ్యానికి కారణమైన ఈ పొగాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు జరుగుతున్నా అవి ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితం అవుతున్నాయి. అలాని పొగాకు ఉత్పత్తుల నిషేధం విషయంలో చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు గూర్చి పట్టించుకోవడం లేదు. అసలు చట్టాలు చేసే ముందు ఇలాంటి విషయాలు సమగ్రమైన అధ్యయనం చేసి చట్టాలవల్ల ఎవరికి నష్టం? మరెవరికి ఉపయోగం? నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి? అమలులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలు, అసలు ఆ చట్టాన్ని అమలుచేసే సామర్థ్యం అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిశీలించి చట్టం చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నిషేధిస్తూ కేంద్రప్రభుత్వం ఏనాడో చేసిన చట్టం ఇప్పటికీ అమలుకు నోచుకోలేదనే చెప్పొచ్చు.అసలు ఈచట్టంపై సమగ్ర అధ్యయనం, పరిశీలన అనంతరమే విడుదల చేశారా?అనే విషయంలో ప్రశ్నలు తలెత్తుతున్నాయి.భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ధూమపానం సమస్యపెరిగిపోతున్నది.దాదాపు 130కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగి తేలుతున్నట్లు అంచనా. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకుఉత్పత్తులకు అలవాటుపడుతున్నారు. ఇందులో బీడీలుతాగేవారే ఎక్కువమంది ఉన్నారు.బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై,ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయస్సులోనే ఇది ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం.ఒక్క భారత్‌లోనే మరోపదేళ్ల నాటికి యేటా ఇరవైఐదు లక్షల మందికి పైగా ఈ వ్యసనానికి బలికాకతప్పదని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.సిగరెట్ పొగలో నాలుగువేల ఐదు వందల ప్రమాదకరమైన విషవాయువులున్నాయని గుర్తించారు.ఇవిఅనేక రోగాలకు కారణాలవుతున్నాయి. వీటన్నింటిని దృష్టిలోఉంచుకొని కేంద్రప్రభుత్వం ఏనాడో పొగాను పారద్రోలేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఆ మేరకు ఆదేశాలు కూడా ఇచ్చింది. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారి కుటుంబాల గూర్చి పట్టించుకోలేదు. దీంతో లక్షలాది మంది బీడీ కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.జీవనోపాధి కోల్పోతున్నామనిఅప్పట్లోనే ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు. వాస్తవంగా చూసినా బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో,పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేనివాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాదిమంది గిరిజన కుటుంబాలకు బీడీఆకు సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లోఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా బీడీవినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేయడం అవివేకమే అవుతుంది. దీంతో వారంతా సంఘటితమై ఎదురుతిరగడం, బీడీ ఆకుల కాంట్రాక్టర్లు మరికొందరు రాజకీయ నాయకుల ఒత్తిడి కారణంగా విరమించుకోవాల్సి వచ్చింది.దీనికితోడు పొగాకుపై ఆధారపడి లక్షలాదిమంది రైతులు సాగుచేస్తున్నారు. ఈ కుటుంబాలను వీధిపాలుకాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ఇలా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నో కుటుంబాలు ఆధారపడ్డాయి.ముందుగా వారికి ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనంఉండదు.అమలుచేయలేని,ఆచరణసాధ్యంకానీ చట్టాలుచేస్తే నవ్వులపాలవుతారు.

మానవత్వం విజయం పొందాలంటే, సాత్వికశక్తి అవసరం.



బాబాసాహెబ్

మన అదృష్ట. దురదృష్టాలకు తరచు కారణమయ్యేది మన మాటలు.



సర్.డబ్ల్యూ.ర్యాలీ

# ప్రజావాక్కు



## ప్రజాదర్బార్ ప్రారంభం

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాదర్బార్ జరపడం శుభపరిణామం.కానీరాష్ట్ర ప్రభుత్వ ప్రజావాణి కార్యక్రమం నామమాత్రంగా జరుగుతున్నది. ఫిర్యాదులు ఇవ్వడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారం కూడాఉంది. కానీ అధికారులు పట్టించుకోవడం లేదు. నెలలు గడిచినా ఫిర్యాదులు చూడడం లేదు.కావున కొత్తగా వచ్చినప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కారం చూపిస్తే, ప్రజలు ప్రజాదర్బార్‌కి హైదరాబాద్ రావాల్సినపని ఉండదు. ఉదాహరణకు కేంద్ర ప్రభుత్వం 'పిజిపోర్టల్.గవర్నమెంట్.ఇన్'చాలా బాగుంది ఫిర్యాదులు ఇవ్వడానికి, పరిష్కారం కూడా 30 రోజులలో వస్తుంది. ఈ విధంగా ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫారం డెవలప్ చేయాలి.

-సునీల్ కుర్రే, భూపాలపల్లిజిల్లా

## కేన్సర్ మందుల్లో కూడా కల్తీలేనా!

అనేకరకాల రోగాలతో కార్పొరేట్ వైద్యం చేయించుకునే స్తోమత లేకఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండగా, కొంత మంది మాత్రమే ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను ఉపయోగించుకొని ఒడ్డున పడుతున్నారు. మనిషికి ప్రాణం కన్నా విలువైనది మరేదీఉండదు. ముఖ్యంగా కేన్సర్ బారిన పడిన వ్యక్తులు కేన్సర్‌వ్యాధి వచ్చిందని తెలియగానే మృత్యు ముఖంలోనికి వెళ్లినట్లే ఆందోళన చెందుతున్నారు. ట్రీట్‌మెంట్ భరించలేక కృంగిపోయేవారు ట్రీట్‌మెంట్ చేయించవద్దని బతిమిలాడుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కూడా ధనార్జకోసం మానవత్వాన్ని మరుగుపరచి రాక్షసుల్లా నకిలీ మందులు తయారు చేయడం, వాటిని దళారుల ద్వారా మార్కెట్‌లోకి ప్రవేశపెట్టడం దారుణం.ఒక్క హైదరాబాద్‌లోనే నాలుగు కోట్ల రూపాయల విలువైన కేన్సర్ డూప్లికేట్ మందులు పట్టుబడితే దేశవ్యా ప్తంగా ఈ దందా ఎంతగా విస్తరించి ఉంటుందో.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## బడులకు ఫ్రీ కరెంట్

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ చర్యలతో భాగంగా గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఫ్రీగా కరెంట్ ఇవ్వాలని నిర్ణయించడం హర్షణీయం. ఈ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వర్తింపచేస్తే ఇంకా బాగుంటుంది.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామ జిల్లా

## ఎంపీ బహిష్కరణ

తృణమూల్ ఎంపి మొహువా మొయిత్రీని లోక్‌సభ అనైతిక వర్తనం,ధిక్కారంప్రాతిపదికన బహిష్కరించింది. అధికార పక్షం ఇది తనచర్యకు సరైనశిక్షగా భావిస్తుండగా,ప్రతిపక్షాలు తమపై దాడిగా భావిస్తున్నాయి.అయితే ఈవిషయంలో జరిగిన నేరాని కన్నా శిక్ష మరీకఠినం అనిపిస్తుంది. ఆమె పాల్పడిన లేదా చేసినట్టుఆరోపించబడ్డ పార్లమెంటు నిబంధనల అతిక్రమణలు రెండు.అందులో మొదటిదిపార్లమెంట్ ధిక్కార చర్యలు. రెండోది సభ్యులుగా అనైతికవర్తనం.ప్రశ్నలు సంధించడానికి ఉపయోగించాల్సిన తనవ్యక్తిగత ఖాతాపాస్ వర్డ్ ఇతరుల చేతిలో పెట్టడం. ఆ చర్య ద్వారా లోక్‌సభ గౌరవం కోల్పోయే అవకాశం ఉన్నందున ధిక్కారచర్యగా నేరారోపణ. అలా చేయడం మామూలేనంటూ, అయినా అది ధిక్కారచర్యగా నిబంధనల్లో రాసిలేదన్నది ఆమె వాదన. ఇక రెండోది ఒక కంపెనీ వారి నుండి డబ్బులు తీసుకొని,వారి ప్రత్యర్థి కంపెనీపై లోక్‌సభలో ప్రశ్నలు గుప్పించడం ద్వారా నైతికంగా ప్రవర్తించడం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

భారతదేశానికిస్వాతంత్య్రంవచ్చి 76సంవత్సరాలు పూర్తి అయినది. వికలాంగుల చట్టం 2016 వచ్చి ఏడు సంవత్సరాలు పూర్తి అయినది. గ్రామపంచాయతీ నుండి పార్ల మెంటు స్థాయి వరకు వికలాంగులు ఓటు వేసే యంత్రాలుగానే మిగిలిపోయారు.కానీ ప్రజాప్రతినిధులుగా ప్రజాసేవ చేసేవారుగా మారడానికిగాను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి. వికలాంగులు శారీరకంగా వివిధ రకాలైన వైకల్యం కలిగి ఉన్నారు. కానీ వివిధ రంగాల్లో ప్రతిభ కృషి పట్టుదల నైపుణ్యం కలిగిన వికలాంగులు కూడా ఉన్నారు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## మనుషులలో మార్పు రావాలి

ఈగోమనిషిని నిలువునా దహించి వేస్తోంది. అహంను, అడ్డుపెట్టుకొని ఎన్నో యుద్ధాలు జరిగాయి. కారణం లేకుండా ఇంకా జరుగుతూనే ఉన్నాయి. ఒక మెట్టుదిగరు, ఒక మెట్టు ఎక్కరు. పంతానికే పెద్దపీట వేస్తూ ముందుకు దూకుతారు. తరువాత పరిణామాలగురించి పట్టించుకోరు. ప్రపంచమంతా వ్యాపించిన ఈగోను మానవుడు అదుపులో పెట్టుకుంటే శాంతికి మారుపేరుగా గుర్తింపు పొందగలడు.

-ఆర్.వెంకటేష్ చరణ్, బెంగళూరు

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# తెలంగాణలో 'మహాలక్ష్మి' సిరులిస్తుందా?

**సుమారుగా 50 మంది వ్యక్తిగత వాహనాలలో వెళ్లేవారు ఒక బస్సులో వెళ్లగలరు. రోడ్లపై ట్రాఫిక్ తగ్గుతుంది. మహిళలు షాపింగ్ చేయడానికి ఆసక్తి చూపుతారు. డబ్బులుపెట్టి రవాణాచేసే మహిళల ఆలోచనా విధానంలో కూడా మార్పు వస్తుంది. సాధారణ బస్సుల్లో రద్దీఎక్కువగా ఉండే సమయంలో ఎ.సి బస్సుల్లో వెళ్లడానికి ఆసక్తి చూపుతారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుంది. రాష్ట్ర జి.డి.పి కూడా పెరుగుతుంది.**

డి.జె.మోహన్‌రావు

వ్యవసాయ కార్యకలాపాలు క్షీణిస్తున్నందున గ్రామీణ మహిళలకు ఉద్యోగ అవకాశాల కొరత కొనసాగుతోంది. నిరుపేద ప్రజలలో సాధారణమైన కుటుంబంలో ఆర్థికసంక్షోభం ఉంటే మహిళలే మొదట ప్రభావితమవుతారు. తెలంగాణలో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం అనేదిచాలా ఉపయుక్తకరమైన ఆలోచన. చాలా మంది అనుకుంటున్నట్లు అది ఓట్లకోసం ప్రవేశపెట్టిన పథకంకాదు. ఈపథకం వలన మహిళల సాధికారత పెరుగుతుంది.ఫేర్-ఫ్రీ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ అనేది అమాయక భావన కాదు.దాని అమలుకు సంబంధించి అనేకట్రయల్స్, ప్రయోగాలు నిర్వహించబడ్డాయి. ప్రపంచ దేశాలలో మొట్టమొదటిసారిగా అన్ని ప్రజారవాణాను ఉచితంగాఉపయోగించే విధానాన్ని 29ఫిబ్రవరి2020న లక్సెంబర్గ్ దేశం ప్రవేశపెట్టింది. తరువాత మాల్టా దేశం 1అక్టోబరు 2022న ప్రవేశపెట్టింది. 4,20,000కంటే ఎక్కువమంది జనాభాకలిగిన ఎస్టోనియా దేశ రాజధాని టాలిన్ నగరంలో, అలాగే అనేక మధ్యస్థ జనాభా కలిగిన యూరోపియన్ నగరాలలో, ప్రపంచంలోని అనేక చిన్న పట్టణాలు తమ ప్రజారవాణా నెట్‌వర్క్‌లను జీరో-ఫేర్‌గా మార్చుకున్నాయి. బెల్జియంలోని హాసెల్ట్ నగరంలో 1997లో ఛార్జీలు రద్దు చేయబడ్డాయి.అమెరికా రాజధాని వాషింగ్టన్‌లో 14గ్రామీణ రవాణా వ్యవస్థలు 2020 సంవత్సరంలో శాశ్వతంగా జీరో-ఫేర్ విధానాన్ని అవలంబిస్తున్నాయి. ఇక్కడ సెప్టెంబర్ 2022 నుండి చాలా లోకల్, అంతరనగర రవాణా వ్యవస్థలలో 18యేళ్ల లేదాఅంతకంటే తక్కువ వయస్సుగల ప్రయాణీకులకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించబడింది. ఇక మనదేశంలో చూస్తే మహిళలకు ఉచితబస్సుప్రయాణాలకోసం పథకాన్ని 3జూన్ 2019న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రారంభించారు. దీని కింద ప్రభుత్వం ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బస్సులలో మహిళలకు ఉచితప్రయాణాన్ని అమలుచేసింది. 2021న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కూడా బేసిక్ ఫేర్ ప్రభుత్వబస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రకటించారు. కర్ణాటక రాష్ట్రంలో (నాన్ ఎ.సి ప్రభుత్వ బస్సుల్లో) విద్యార్థులు, మహిళలతోపాటు ట్రాన్స్‌జెండర్‌లకు ఉచిత బస్సుప్రయాణాన్ని అందించేశక్తి అని పిలువబడే పథకం జూన్ 11,2023న ప్రారంభించబడింది.ఈ ప్రకటనను మహిళా జనాభాలోని విస్తారమైనవర్గాలు సంతోషంతో స్వాగతించాయి.దీనివలన అనేక ఉపయోగాలున్నాయి. వ్యక్తిగత వాహనాలు లేని మహిళలు,తక్కువ సామాజిక, ఆర్థిక నేపథ్యాలకు చెందిన మహిళలు ఎక్కువగా వారి నివాసానికి దగ్గరగా ఉన్న ప్రదేశాలలో ఉద్యోగాలు చేయవలసి వస్తుంది. ఇదివారికి అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాల సంఖ్య పరిమితం చేస్తుంది.ఛార్జీల రహితబస్సు ప్రయాణాన్ని అందించడం వల్ల మహిళలుఇంటికి దూరంగా ఉన్న ఉద్యోగాలను కూడా చేసేందుకు వీలు కల్పిస్తుంది. శ్రామికశక్తి భాగస్వామ్యాన్ని మెరుగుపరుస్తుంది. కుటుంబంపై ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుంది. బస్సులలో నగరాలలో మహిళలు ఉపాధికొరకు వెళ్లడం వలన ఇంతకుముందు వారు పొందుతున్న వేతనాలకంటే ఎక్కువ సంపాదించుకోగలుగుతారు. ప్రస్తుతం తమ సంపాదనలో కొంత భాగాన్ని బస్ ఛార్జీల కోసం వెచ్చిస్తున్న మహిళలు ఆదా చేసుకోగలుగు




తారు. దీనిని విద్య లేదా ఆరోగ్య సంరక్షణ వంటి ఇతర ప్రాథమికఖర్చులకు దానిని ఉపయోగించుకుంటారు. ఇంతకు ముందు తమపని ప్రదేశానికివెళ్లి తిరిగి వచ్చే మహిళలు ఇప్పుడు బస్సులో ప్రయాణించడం ద్వారా సమయాన్ని ఆదా చేసుకోవచ్చు.ఛార్జీరహిత బస్సు ప్రయాణం ఈ మహిళలు ఎంచుకంటే వారి సమయాన్ని మరింత ఉత్పాదకంగా గడపడానికి శక్తినిస్తుంది. నగరాలలోని కళాశాలల సొంత బస్సుల ఛార్జీలమోత భరించలేక కేవలం దగ్గర్లో ఉన్న కారణాన్న బోధనలో నాణ్యతా ప్రమాణాలు లేకపోయినా కొన్ని కళాశాలలో బాలికలు తమవిద్యను కొనసాగిస్తున్నారు. ఇప్పుడు వీరు ఉచితప్రయాణం వలన నగరాలలో నాణ్యత కలిగిన విద్యను అభ్యసించగలుగుతారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన అనేకమంది మహిళలు వారి తక్కువ ఆదాయం కారణంగా నాణ్యమైన వైద్యసేవలను పొందలేకపోతున్నారు. తనిఖీలు, అపాయింట్‌మెంట్‌ల కోసం క్రమం తప్పకుండా ఒక నగరం నుండి మరొక నగరానికి ప్రయాణించేటప్పుడు అయ్యేఖర్చులు ఎక్కువగా ఉంటున్నాయి.కాబట్టి ఈ పథకం ప్రయాణానికి అయ్యే ఖర్చు లేకపోవడం వలన నాణ్యమైన చికిత్సలను పొందడానికి పట్టణాలకు పోవచ్చు. ఇది వారి ఆరోగ్యం, మెరుగైన స్థితిని పొందవచ్చు. ఢిల్లీలో ఛార్జీలు లేని బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత,ప్రైవేట్ బస్సుల్లో ప్రయాణించడం కంటే ప్రభుత్వబస్సుల్లో ప్రయాణించడం సురక్షితంగా మారిందని,మహిళా ప్రయాణీకులసంఖ్య పెరగడంతో సాధారణ వేధింపుల సంఘటనలు తగ్గాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఎక్కువ మంది మహిళలతో ఉన్నప్పుడు సుఖంగా భద్రత ఉంటుంది. ఇది మహిళలకు ఎక్కువ భద్రతకు దారి తీస్తుంది. వ్యక్తిగత వాహనాలతో పోల్చితే బస్సుప్రయాణం పర్యావరణానికి అనుకూలంగా మారుతుంది. తక్కువ ఇంధనంతో ఎక్కువ ప్రయాణీకులు వారి గమ్యాన్ని చేరుకోవచ్చు.కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడతాయి.సుమారుగా 50 మంది వ్యక్తిగత వాహనాలలో వెళ్లేవారు ఒక బస్సులో వెళ్లగలరు. రోడ్లపై ట్రాఫిక్ తగ్గుతుంది. మహిళలు షాపింగ్ చేయడానికి ఆసక్తి చూపుతారు. డబ్బులుపెట్టి రవాణాచేసే మహిళల ఆలోచనా విధానంలో కూడా మార్పు వస్తుంది. సాధారణ బస్సుల్లో రద్దీఎక్కువగా ఉండే సమయంలో ఎ.సి బస్సుల్లో వెళ్లడానికి ఆసక్తి చూపుతారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుంది. రాష్ట్ర జి.డి.పి కూడా పెరుగుతుంది. కొంత మంది రాజకీయాలు చేయాలని ఈపథకాన్ని విఫలయత్నం చేయడానికి రకరకాల కుయుక్తులు పన్నుతారు. పరిష్కారాలు వాళ్లని తలదన్నే విధంగా ఉండాలి. బస్సు సర్వీసుల సమయపాలన, ఫ్రీక్వెన్సీ మెరుగుపరచాలి. మహిళలు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును ఉపయోగించకుండా సిగ్గుపడటానికి మరొక కారణం అధికరద్దీ. రద్దీ తరచుగా లైంగిక వేధింపులకు సహాయపడే పరిస్థితిని సృష్టిస్తుంది.దీనికి పరిష్కారంగా అప్పుడప్పుడు బస్సులలో మఫ్టీలో మహిళా పోలీసులు ప్రయాణించాలి. దీనికోసం ఒక ప్రత్యేకమైన స్క్వాడ్‌ని ఏర్పాటు చేయాలి. చివరి స్టాప్ వచ్చేంత వరకూ మహిళల భద్రతకు భరోసా కల్పించాలి.బస్‌డ్రైవర్లు,కండక్టర్లు,సెక్యూరిటీగార్డులు, టికెట్ కలెక్టర్లు, మొదలైన ఫ్రంట్‌లైన్ పాత్రల్లో ఎక్కువ మంది మహిళలను నియమించడం ద్వారా మహిళల భద్రతను మెరుగుపరచవచ్చు. ప్రయాణించే మహిళలు వాళ్ల ఫీడ్ బ్యాక్, వారు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కరించడానికి ఒక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలి. పరిశోధనాత్మకంగా, ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని సమీక్షించి, అవసరమైన దగ్గర మార్పులు చేర్పులు చేపట్టాలి. జనాదరణ పొందిన ఈపథకం మహిళలు, ట్రాన్స్‌జండర్లకు ఉచిత బస్సుప్రయాణం రాజకీయ జిమ్మిక్ కాదని, ఇది మహిళా సాధికారతకు దారితీసే మొదటి అడుగు అని నమ్మకం కలిగించాలి. అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలం. •

# ఎస్సీవర్గీకరణపై కేంద్రం హామీ అమలయ్యేనా?

బూర్గుల నాగేందర్

ఎస్సీ,ఎబిసిడి వర్గీకరణ పోరాటం మొదలై మూడు దశాబ్దాలు అవుతుంది. ఉమ్మడి తెలంగాణ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 1994లో 20 మంది మాదిగ యువకులతో వ్యవస్థాపక అధ్యక్షులుగా మందకృష్ణ మాదిగ నాయకత్వన ఎమ్మార్పీఎస్ ఉద్యమం పురుడు పోసుకుంది. తూర్పున పొడుస్తున్న సూర్యునివలె మాదిగ పల్లెలకు, అణగారిన వర్గాల పల్లెల్లో వెలుగులు నింపడానికి రాజ్యాంగపరంగా రావలసిన హక్కులు సాధించుకునే దిశగా మాదిగ డప్పుపై చిర్రా చిటికెన పుల్లతో దరువేస్తూ దండోరా మోగిస్తూ దళిత ఉద్యమం తనప్రస్తానాన్ని ప్రారంభించింది. మూడు దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాలే కాక దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఉన్న ఎస్సీలను కూడగట్టుకొని ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ లక్ష్యంగా దేశవ్యాప్తంగా అనేక రాజకీయపార్టీల మద్దతును కూడగడుతూ పార్లమెంటులో ఎస్సీవర్గీకరణ చట్టం చేసేలా పోరాటాలు కొనసాగిస్తుంది. ఎమ్మార్పీఎస్ ఉద్యమం శక్తివంతమైన ఉద్యమంగా గ్రహించిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పాలకులు తమ పబ్బం గడుపుకున్నారే తప్ప దళితుల మధ్య ఉన్న చిన్న సమస్యను పరిష్కరించలేకపోయారు.ఈ పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారు. సామాజిక న్యాయం కోసం జరుగుతున్న ఎమ్మార్పీఎస్ పోరాటం జనాభా దామాషా ప్రకారం మేమెంతో మాకు అంత అనే నినాదంతో ముందుకు సాగుతుంది. 2011జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీజనాభా 1,38,78,078 ఉండగా వీరిలో మాదిగలు 67,02,609 మందికాక మాలలు 55,70,244 మంది ఉన్నారు. అంటే మాలల కంటే మాదిగలు ఉమ్మడి రాష్ట్రంలో 11లక్షల మంది ఎక్కువగా ఉన్నారనేది అక్షర సత్యం. అయితే ఎమ్మార్పీఎస్ ఉద్యమం పోరాటాలను పరిగణనలోకి తీసుకున్న పాలకులు 1997లో న్యాయమూర్తి రామచంద్రరాజు నేతృత్వంలోని కమిషన్ ఎస్సీలను వర్గీకరించాలని సిఫార్సు చేసింది. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో 15శాతం ఎస్సీ కోటాను విభజిస్తూ జీవోను విడుదల చేసింది.'ఎ' గ్రూపులో రెల్లి దానిఅనుబంధ కులాలుసహా మొత్తం 12కులాలను కలుపుతూ వారికి ఒకశాతం కోట ఇవ్వగా, 'బి' గ్రూపులో మాదిగ దాని ఉపకులాలు మొత్తం 18 కులాలను చేరుస్తూ ఏడుశాతం కోటాలను కేటాయించింది. 'సి' గ్రూపులో మాల దానిఉపకులాలు 25కులాలను చేరుస్తూ ఆరుశాతం కోటా కేటాయించగా 'డి'గ్రూపులో అది ఆంధ్రులతో పాటు నాలుగు కులాలనుచేర్చి ఒకశాతం కోటాను నిర్ణయించారు. దీనిపై అప్పట్లో మాలమహానాడు కోర్టుకు వెళ్లింది. ఈ జీవో రాష్ట్రప్రభుత్వ అధికార పరిమితికి మించిందని,రాజ్యాంగ విరుద్ధమైనదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆనాడు ప్రకటించింది. ఆ తర్వాత రెండువేల సంవత్సరంలో తిరిగి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సీలను వర్గీకరిస్తూ రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ చట్టం చేసింది. అప్పటి ఎపి ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్రపతి కె.ఆర్ నారాయణన్ ఆమోదంతో అమల్లోకి వచ్చింది.అప్పట్లోనే ఎస్సీలను ఎబిసిడి గ్రూపులుగా వర్గీకరిస్తూ జనాభా నిష్పత్తి ప్రకారం ఆ కులాలకు కోటాలను నిర్ణయించారు. కానీ 2004 నవంబరులో సుప్రీంకోర్టు ఆ అంశాన్ని కొట్టివేయడంతో మళ్లీ మొదటికొచ్చింది. 2004సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్గీకరణ విషయంపై ఒత్తిడి పెరిగి రాజ్యాంగ సవరణ కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయించారు. దీనికి ప్రతిస్పందనగా ఆనాడు సామాజిక న్యాయం, సాధికారిక మంత్రిత్వశాఖ ఉషామెహ్రా కమిషన్‌ను ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2008లో మంత్రి మీరా కుమార్‌కు కమిషన్ నివేదిక సమర్పించింది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 సవరించాలని ఆర్టికల్ 3వ క్లాజును చేర్చడం ద్వారా రాష్ట్ర అసెంబ్లీలు ఏకగ్రీవ తీర్మానం చేసినపక్షంలో కులాల వర్గీకరణను పార్లమెంటు ఆమోదించవచ్చని ఉషామెహ్రా కమిషన్‌సిఫారసు చేసింది. అయితే కేంద్ర ప్రభుత్వం ఉషామెహ్రా కమిషన్ నివేదికను సీరియస్‌గా తీసుకోకపోవడంతో పరిష్కారానికి నోచుకోలేదు. అనంతరం 2014ఎన్నికలప్పుడు తాము అధికారంలోకివస్తే 100రోజుల్లోనే ఎస్సీవర్గీకణ చేస్తామని బిజెపి ఇచ్చిన హామీ హామీగానే మిగిలిపోయింది.వర్గీకరణ విషయంలోఅప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన ఫలితం లేకుండాపోయింది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలకు ముందే హైదరాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభకు దేశ ప్రధాని నరేంద్రమోడీ హాజరై వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు కమిటీని వేస్తున్నామని ప్రకటించి ఎస్సీ కులాల్లో ఆశలు రేపారు.తాను ఎమ్మార్పీఎస్‌కు నాయకత్వం వహిస్తున్న కృష్ణ మాదిగ సహచరుడిగా వర్గీకరణ ఉద్యమంలో పాలుపంచుకుంటానని ప్రసంగించిన ప్రధానిమాటలు మరింతఆసక్తినిరేపాయి. జరుగుతున్న శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనైనా ప్రధాని హామీమాట నిలుపుకుంటారా?ఎస్సీవర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించేందుకు కేంద్రం తీసు కుంటున్న విధానాలపై ఎస్సీకులాల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. •

# సైబర్ నేరాలను అధిగమించడం ఎలా?

మోటె చిరంజీవి

రోజురోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. సాంకేతికత పెరుగుదలతోపాటు సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. గతంలో డబ్బులు దోచుకుని వెళ్లేవారు. ప్రస్తుతం మోసగాళ్లు సైబర్ నేరాల ద్వారా ప్రజల ధనాన్ని దోచుకుంటున్నారు. మన దైనందిన జీవితంలో ఉదయం నుంచి రాత్రి వరకూ ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు ఇప్పుడు మామూలయ్యాయి. టికెట్లు, వస్తువుల కొనుగోళ్లు, బిల్లులు చెల్లింపులకు ఆన్‌లైన్ మార్గమే శరణ్యమనేంతగా ఆధారపడుతున్నారు. ఇదే సమయంలో సైబర్ నేరగాళ్లు మాటువేసి అమాయకులను లూటీ చేయడం పెరిగింది. ఏదో ఒక రకంగా మభ్యపెట్టి నగదు దోచేస్తున్నారు. విద్యావంతులు కూడా వీరివలలో పడుతున్నారు. అలా పోయిన డబ్బు పోలీసులకు, బ్యాంకులకు, ఫిర్యాదు చేస్తే 100 శాతం తిరిగి వస్తుందన్న గ్యారంటీ ఏమీ లేదు. అందుకే సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తపడడమే ఉత్తమమైన మార్గం. సైబర్ నేరాల్లో దేశంలోనే తెలంగాణ మొదటిస్థానంలో ఉంది. ఆర్థిక నేరాల్లోనూ రాష్ట్రం ముందుందని జాతీయ నేరాల నమోదు సంస్థ నివేదిక విడుదల చేసింది. 2022లో దేశంలో నమోదైన నేరాలకు సంబంధించిన నివేదికను ఎన్‌సిఆర్‌బి వెల్లడించింది. తెలంగాణతోసహా మొత్తం 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నేరాల రేటు జాతీయ సగటు 66.4శాతం కంటే ఎక్కువగా నమోదైందని తెలిసింది. వీటిలో ఢిల్లీ అగ్రస్థానంలో ఉండగా హర్యానా, 118.7శాతం,తెలంగాణ 117 శాతం, రాజస్థాన్ 115.1 శాతం,ఒడిశా 103శాతం, ఆంధ్రప్రదేశ్ 96.2శాతం, అండమాన్,నికోబార్ 93.7శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అదే విధంగా కేరళ 82శాతం,అసొం 81శాతం, మధ్యప్రదేశ్ 78.8శాతం, ఉత్తరాఖండ్ 77శాతం, మహారాష్ట్ర 75.1 శాతం,పశ్చిమబెంగాల్ 71.8 శాతంలో ఉన్నాయి. భారతదేశంలో సైబర్ నేరాలు ఏవిధంగా విజృంభిస్తున్నాయో అధికారిక గణాంకాలే వెల్లడిచేస్తున్నాయి. జాతీయ నేర గణాంకసంస్థ (నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో) గణాంకాల ప్రకారం 2011లో ఐటియాక్ట్ కింద 1791 సైబర్ నేర కేసులు నమోదైతే, 2012లో 2876 కేసులు నమోదయ్యాయి. ఒక్క యేడాదిలోనే 60శాతం పెరుగుదల నమోదైంది. 2008లో దేశవ్యాప్తంగా 288 సైబర్ నేరాలు నమోదైతే, 2009లో 420, 2010లో 966, 2011లో 1791, 2012లో 2876 కేసులు నమోదయ్యాయి. అంటే సైబర్ నేరాల తీవ్రత ఆందోళనకర స్థాయిలో పెరుగుతోందని స్పష్టమవుతోంది. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ సెక్షన్)



ప్రకారం2011లో 422 సైబర్ నేరాలునమోదైతే, 2012లో 601 సైబర్ నేరకేసులు నమోదయ్యాయి. అంటే ఒక్క యేడాది వ్యవధిలో 42.4శాతం పెరుగుదల నమోదయిందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. డబ్బు వ్యవహారాలు ఆన్‌లైన్ అయ్యేకొద్దీ, ఆర్థిక నేరాలు తీవ్రమవుతున్నాయి.ఆర్‌బిఐ నివేదిక ప్రకారం 2021-22లో రూ.60,414 కోట్ల మేర సైబర్ మోసాలు చోటుచేసుకున్నాయి. సైబర్ మోసగాళ్ల వల్ల డబ్బు కోల్పోయిన 75 శాతం మంది బాధితులకు ఆ సొమ్ము తిరిగి రావడం లేదు. లోకల్ సర్కిల్స్ అనే సంస్థ సైబర్ నేరాల బాధితులను మూడేళ్ల పాటు సర్వే చేయగా, వారిలో 74శాతం మందికి ఇప్పటికీ డబ్బు వాపస్ కాలేదని తెలిసింది.33శాతం మంది తమ బ్యాంక్ అకౌంట్, డెబిట్ లేదా క్రెడిట్‌కార్డు పాస్‌వర్డ్స్, ఆధార్, పాన్‌కార్డు నంబర్లను కంప్యూటర్‌లో దాచుకున్నారు. 11శాతం మంది ఈ వివరాలు అన్నింటిని మొబైల్‌లో భద్రపరుచుకున్నట్లు చెప్పారు. దీంతో సులభంగా వంచకులు, హ్యాకర్లు చేతికి అందడంతో వంచనకు గురవుతున్నారు. సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో సైబర్ దాడుల నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ మౌలిక సదుపాయాలను పరిరక్షించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం జాతీయ ఇంటర్నెట్ భద్రత వికాసం 2013ను రూపొందించి విడుదల చేసింది. తద్వారా సైబర్ భద్రత విధానం కలిగిన కొద్దిదేశాల్లో ఒకటిగా భారత్ నిలిచింది. నూతన విధానం కింద 14 సరికొత్త అంశాలను లక్ష్యాలుగా ప్రకటించింది.దేశ ఇంటర్నెట్ అస్థిరతను,ఆర్థిక అస్థిరతతో సమానంగా భావిస్తున్నట్లు పేర్కొంది.ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో కొన్ని లక్షల మంది ఇంటర్నెట్ భద్రతా నిపుణులతో కూడిన సమర్థ సిబ్బంది వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది.సాంకేతికశిక్షణ, సామర్థ్య నిపుణులతో ఈ లక్ష్యాన్ని సాధించాలని నిర్దేశించింది. సైబర్ భద్రతకు సంబంధించిన అన్ని వ్యవహారాలను ఒక జాతీయ నోడల్ ఏజెన్సీతో కలిసి సమన్వయం చేసుకుంటూ ఈ యంత్రాంగాలు పనిచేయాల్సి ఉంటుంది.సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రభుత్వం గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్‌లలో విస్తృతంగా అవగాహన కల్పిస్తుంది. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వారు వెంటనే టోల్‌ఫ్రీ 1930 నెంబర్‌కు కాల్ చేసి, వివరాలు తెలియచేస్తే 24 గంటల్లో డబ్బు తిరిగి ఇచ్చే అవకాశం ఉందని పోలీసులు వివరిస్తున్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలి. అప్పుడే న్యాయం జరుగుతుంది. గుర్తుతెలియని వ్యక్తులు పంపిని లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయొద్దు.అవసరం లేని సమయంలో ఇంటర్నెట్‌ను ఆఫ్ చేసి పెట్టుకోవడం మంచిది. సామాజి మాధ్యమాల్లో వ్యక్తిగత సమాచారాన్ని అప్‌లోడ్ చేయకపోవడమే మంచిది. గోప్యత పాటించాలి. •

# క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులకు కేబినెట్ ఆమోదం




## నేడు లోక్‌సభకు రానున్న బిల్లులు

### వచ్చే వారం రాజ్యసభలో ప్రవేశపెట్టేందుకు నిర్ణయం

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెడుతున్న క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే హోంశాఖ స్థాయీసంఘం చేసిన రెండు సిఫార సులకు మాత్రం ఆమోదం తెలపలేదు. ప్రస్తుతం ఉన్న సవరణ బిల్లులతో యధావిధిగా ముందుకు పోవచ్చని హోంమంత్రి అమిత్‌షాకు అనుమతి నిచ్చింది. వ్యభిచారం, హోమోసెక్సువల్ సెక్స్‌లపై స్థాయీ సంఘం చేసిన సిఫారసులకు అటుప్రధాన మంత్రి మోడీ, ఇటు కేంద్ర కేబినెట్ రెండూ కూడా ఆమోదంతెలపలేదు. వ్యభిచారంశిక్షార్హమైన నేరంగా భారతీయ న్యాయసంహిత బిల్లులో పొందు పరచాలని యధావిధిగా కొనసాగించాలని స్థాయీ సంఘం సూచించింది. అయితే ఈ బిల్లులో ఈ అంశాన్ని సుప్రీంకోర్టు 2018లోనే కొట్టివేసింది. మహిళల పట్ల వివక్ష చూపించినట్లుగా ఉందని, లింగవివక్షవైపు దారితీస్తుందని, మహిళలను కించ పరిచినట్లుగా ఉందని ఈక్లాజ్‌ను తొలగించింది.

అలాగే స్థాయీ సంఘం మరో సిఫారసు కూడా చేసింది. చట్టసమ్మతంకాని ధోరణులు ఐపిసిలోని సెక్షన్ 377ప్రకారం శిక్షార్హమైన నేరంగా పరిగణిం చాలని సూచించింది. అయితే సుప్రీంకోర్టు హోమో సెక్సువల్ సెక్స్‌ను నేరంగా పరిగణించకూడదని ఈ క్లాజ్‌ను తొలగించింది.

ఇద్దరు వయోజనుల పరస్పర అంగీకారంతో జరిగే ప్రక్రియ అని సూచించింది. అయితే స్థాయీ సంఘం మాత్రం పురుషులు, మహిళలు, ట్రాన్స్ జెండర్‌లలో ఈ వైఖరికి పాల్పడితే శిక్షార్హమైన నేరంగా పరిగణించాలని సూచించింది. ప్రధాని కార్యాలయంతోపాటు ప్రధాని, కేబినెట్ ఈసిఫార సుకు అంగీకరించలేదు. అందువల్ల ఐపిసి సెక్షన్ 377ను తొలగించాల్సి వచ్చింది. ఇక వ్యభిచారం లేదా శృంగారం అన్న పదంపై సుప్రీంకోర్టు గతంలోనే తీర్పులు ఇచ్చింది. భార్యను భర్త తన సంపదగా భావిస్తారని, మహిళల స్వయం సంపత్తి, ఆత్మగౌరవాన్ని కాదని శిక్షార్హంగా చూపించలేమని గతంలోనే వెల్లడించింది.

అయితే వివాహం అనేది ఎంతో పవిత్రమైనదని, భారతీయ సమాజ సాంప్ర దాయాలను పరిరక్షిం చేందుకు లింగవివక్షను పారద్రోలాలని స్థాయీ సంఘం సూచించింది. ప్రధాని, ఆయన కార్యా లయం, ఇతర కేబినెట్ సభ్యులు మాత్రం ఇందుకు అంగీకరించారు. వ్యవస్థీ కృత నేరాలు, ఉగ్రవాదం వంటి వాటినిర్వచనాలపై కొన్ని సవరణలు మార్పులు కూడాచేసారు. మొత్తం ఈ మూడు బిల్లులు కూడా లోక్‌సభలో బుధవారం ప్రవేశపెడ తారని, లోక్‌సభ ఆమోదం పొందిన తర్వాత వచ్చే వారం రాజ్యసభకు వెళుతుందని తెలుస్తోంది. కొత్తక్రిమినల్ చట్టాల సవరణ బిల్లులపై ఎంతో వివాదం నడుస్తున్నప్పటికీ ఈ బిల్లులు శీతాకాల సమావేశాల్లోనే ఆమోదింపచేసుకునేందుకు అధికార పక్షం అవిరళ కృషిచేస్తోంది.



## అలాగైతే బందీలు ప్రాణాలతో ఉండరు..

### ఇజ్రాయెల్‌కు హమాస్ హెచ్చరిక

**జెరూసలెం, డిసెంబరు 11:** గాజాలో హమాస్ మిలిటెంట్ల లక్ష్యంగా ఇజ్రాయెల్ తీవ్రంగా విరుచుకు పడుతోంది. ఉత్తర గాజాలో భూతల పోరాటం ఉధృతమైంది. దక్షిణ గాజాలో బాంబుల మోత మోగుతోంది. ఖైదీల విడుదల కోసం తాము చేసిన డిమాండ్లు నెరవేరకపోతే ఇజ్రాయెల్‌కు చెందిన బందీలు సజీవంగా గాజా నుంచి బయటపడలేరని హమాస్ బెదిరింపులకు పాల్పడింది. ఈ హెచ్చ రికల తర్వాత కూడా సోమవారం ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది.

'మా ఖైదీల విడు దల, చర్చలులేకుండా ఇజ్రాయెల్ బందీలు సజీవంగా తమ స్వదేశానికి వెళ్లలేరు' అని హమాస్ బెదిరించింది. గాజాలో హమాస్‌చెరలో 137 మంది బందీలు ఉండగా, 7వేల మంది పాలస్తీనీయులు ఇజ్రాయెల్ జైళ్లలోఉన్నారు. అక్టో బరు 7న హమాస్ ఉగ్రదాడి అనంతరం గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. హమాస్ మిలి టెంట్లు వెంటనే ఆయుధాలు విడిచిపెట్టి లొంగిపో వాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించారు. హమాస్ ముగింపుదగ్గరపడిందని ఆయన అన్నారు. ఓ వైపు కాల్పుల విరమణను చేపట్టాలని అంతర్జా తీయంగా ఒత్తిడి వస్తున్నా ఇజ్రాయెల్ విరమించడం లేదు. కాల్పుల విరమణ కోసం ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అమెరికా అడ్డుకోవడంతో ఇజ్రాయెల్ సైన్యం దాడుల్ని తీవ్రతరం చేసింది. ఈ పోరులో తీవ్రంగా ధ్వంసమైన అల్‌షిఫా ఆసుపత్రిలో ఇప్పటికీ 30వేల మంది ఆశ్రయం పొందుతున్నారని కొన్ని కథనాలు వెలువడ్డాయి. 'మా జీవితం నరకప్రాయంగా ఉంది. ఆహారం, నీరు, కరెంటు లేదు. అనారోగ్యంతో బాధపడు తోన్న చిన్నారులకు ఔషధాలు అందడం లేదు' అని ఓ వ్యక్తి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 2.4 మిలియన్ల గాజా జనాభాలో 1.9 మిలియన్ల మంది తమ ఇళ్లను వదిలి పారిపోయారు. అందులో దాదాపు సగం మంది పిల్లలే ఉన్నారని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. వారిని దక్షిణ గాజాకు వెళ్లిపొమ్మన్న ఇజ్రాయెల్, ప్రస్తుతం అక్కడ కూడా దాడులు చేస్తుండడంతో శరణార్థుల రక్షణ ప్రమా దంలో పడింది. హమాస్ ఆరోగ్య శాఖ తెలిపిన లెక్కల ప్రకారం ఈ యుద్ధంలో ఇప్పటివరకు 17,900 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందారు.



## టిఎంసి ఎంపి మహువా సుప్రీంకు అప్పీలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** టిఎంసి నేత మహువా మొయిత్రా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడంపై ఆమె సోమ వారం కోర్టులో పిటిషన్ వేశారు. ఆధారాల్లేకుండా వచ్చిన ఆరోపణలపై సరైన దర్యాప్తు చేయకుండానే తనపై చర్యలు తీసుకున్నారంటూ ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టాలని ఆమె సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరారు. ముడుపులు తీసుకుని అదానీ గ్రూపునకు వ్యతిరేకంగా పార్ల మెంట్‌లో ఆమె ప్రశ్నలు అడిగారంటూ అభియో గాలు వచ్చాయి.

ఆ అభియోగాలపై విచారణ జరిపిన పార్లమెంట్ ఎథిక్స్ కమిటీ నిజమేనని నివేదిక సమర్పించగా పార్లమెంట్‌లో చర్చ జరిగిన తర్వాత లోక్‌సభ స్పీకర్ డిసెంబర్ 8వ తేదీన మహువా లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. సస్పెన్షన్ ముందు వరకు ఆమె పశ్చిమబెంగాల్‌లోని కృష్ణానగర్ ఎంపిగా ఉన్నారు. క్యాష్ ఫర్ క్వరీ కేసుకు సంబంధించిన తీర్మానానికి అనుకూలంగా సభ్యులు ఓటు వేసిన తర్వాత లోక్ సభలో హై డ్రామా నడిచింది.

ఎంపిలు తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయడంతో మొయిత్రా పార్లమెంట్ నుండి బహిష్కరించబడ్డారు. అదే సమయంలో ఆమె సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ విపక్ష సభ్యులు పార్లమెంట్ నుంచి వాకౌట్ చేసారు. కేసు మూలాలను తీసుకోకుండానే ఎథిక్స్ కమిటీ నన్ను ఉరి తీయాలని నిర్ణయించింది. సాక్ష్యమివ్వడానికి వ్యాపారిని పిలవడానికి అది నిరాకరించింది. ఈ కేసులో ఇప్పటికే సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ పిఇ దాఖలు చేసింది అని ఆమె వేటు సందర్భంగా వ్యాఖ్యానించారు.

## ఇక ప్రతి వారం కేంద్రపథకాల ఫీడ్‌బ్యాక్

### నమో యాప్‌పై అప్‌లోడ్ చేయాలని బిజెపి హైకమాండ్



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులనుంచి అభిప్రాయసేకరణ నేరుగా తీసుకో వాలని ప్రధాని మోడీ నిర్ణయించారు. ప్రతి శని వారం ప్రధానిమోడీ మన్‌కీబాత్‌తోపాటు వారి అనుభవాలను కూడా పంచుకుంటారు. బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, రాష్ట్రయూనిట్ అధ్యక్షులు, పార్టీ తరపున ఎన్నికైన ముఖ్యమంత్రులకు ఈ సమాచారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో ప్రధాని నేరుగా సంభాషిస్తారని, ఆయన మనసులోని మాటనుకూడా వారికి తెలపడంతో పాటు వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటారన్నారు. ఇందు కోసం మూడువేలకుపైగా పబ్లిసిటి కమ్ ఎన్‌రోల్ మెంట్ వ్యాన్లను దేశవ్యాప్తంగా నడిపేందుకు నిర్ణయించారు. ఈ వీడియో వ్యాన్లు ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలగురించి వివరిస్తాయి. వారినికూడా ఈ లబ్దిపొందేందుకు ఎన్‌రోల్ చేసుకోవాలని ఆహ్వానిస్తాయి. జనవరి 2024 కల్లా దేశంలోని 2.70 లక్షల గ్రామాలను కవర్‌చేయాలని లక్ష్యం విధించారు. బిజెపి నాయకులకు ఇందుకు సంబం ధించి హోర్డింగ్‌లు, పోస్టర్లు వేయడం ద్వారా భారీ ఎత్తున ఈ పథకంపై అవగాహన పెంచేందుకు కృషిచేయాలని, యాత్ర వారిప్రాంతాలకు వెళ్లేసరికి అత్యధిక సంఖ్యలో లబ్దిదారులు వచ్చేటట్లు చూడా లని బిజెపి ఆదేశించింది.

వికసిత్ భారత్ వ్యాన్‌ల ద్వారా ఇప్పటికే కోటిమందికిపైగా చేరుకున్నామని పార్టీ నాయకులు జెపి నడ్డాకు వివరించారు. ఎక్కువగ్రామీణ ప్రాంతా ల్లోనే ఈ యాత్రలు ఏర్పాటుచేయాలని సూచిం చారు. అంతేకాకుండా ప్రధానిమోడీ నమో యాప్‌ను కూడా పథకాలకు సంబంధించి వన్‌స్టాప్ షాప్‌గా మారుస్తున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకు వికసిత్ సంకల్ప్ యాత్రను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపికి మేలుజరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి బిజెపి రాజ్యసభ ఎంపి అనిల్‌జైన్‌ను ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర యూనిట్లకు చేరువగా వెళ్లి ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి కేడర్ మొత్తం నమో యాప్‌ను సద్వి నియోగంచేసుకునేలా చూడాలని కోరారు. నమో యాప్ జాతీయ కన్వీనర్ కుల్‌జీత్‌సింగ్ చాహల్ కూడా ఇందుకు సంబంధించి అనిల్‌జైన్‌తో సమ న్వయం చేసుకుంటారు. వికసిత్ సంకల్ప్ యాత్ర ద్వారా వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను అప్‌లోడ్‌చేసేందుకు నమో యాప్‌ను వినియోగంచాలని ప్రధాని సూచించారు. బిజెపి క్షేత్రస్థాయి సైనికులు కూడా ప్రధానిమోడీతో నేరుగా సంప్రదించే వీలు ఈ యాప్‌తోనే వస్తుంది.

2024 ఎన్నికల ప్రచారంతోపాటు మొత్తంపార్టీ అనుబంధ విభాగాలను అప్రమత్తంచేయడంకోసం ఇపుడు కొత్తతరహా పబ్లిసిటీ వ్యాన్‌లతో కేంద్ర ప్రభుత్వపథకాలను ప్రచారంచేయడం ప్రధాన లక్ష్యంగా బిజెపినిర్ణయించింది.

## బిజెపి దగ్గరున్న లక్షకోట్ల నల్లధనం మాటేమిటి?

### థాకరే వర్గం నేత సంజయ్‌రౌత్ సూటిప్రశ్న


**పూణె, డిసెంబరు 11:** ఇండియా కూటమి నాయ కుడివద్ద 200 కోట్లు లభ్యం అయితే భారతీయ జనతాపార్టీ వద్దఉన్న నల్లధనం సుమారు లక్ష కోట్లకుపైబడి ఉంటుందని శివసేన థాకరే వర్గంనేత సంజయ్‌రౌత్ ఆరోపించారు. ఆదాయపు పన్నుశాఖ దాడులపై ఆయన మాట్లాడుతూ ఈ దాడులను కాంగ్రెస్ రాజ్యసభ ఎంపి, ధీరజ్‌సాహు, ఆయన డిస్టిలరీ బిజినెస్‌కుసంబంధించినవని ఈ వ్యాపారం మొత్తం ఆయన సంతానంపర్యవేక్షిస్తారని అన్నారు. ఇప్పటివరకూ 335 కోట్లు లెక్కలు లేని ధనాన్ని స్వాధీనంచేసుకున్నారు. బిజెపి ఇంటిపైకప్పులపైకి ఎక్కిమరీ ధీరజ్‌సాహు కేస్‌ను అదేపనిగా ప్రచారం చేస్తోందని, అదే ఎన్సీపీ నాయకుడు ప్రఫుల్ పటేల్‌కు సంబంధించి ఉన్న 400 కోట్ల కేసు గురించి ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. తాను డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌కు ఇదే విషయమై లేఖరాయనున్నట్లు తెలిపారు. ముఖ్య మంత్రి ఏక్‌నాథ్‌షిండేకు వ్యతిరేకగా దాఖలయిన అనర్హత పిటిషన్లపై మాట్లాడుతూ అనేకమంది థాకరేవర్గం నుంచి వీడిన ఎమ్మెల్యేలు ఏక్‌నాథ్ షిండేతోపాటు వెళ్లారని, అధికార కూటమి నేతలు ఈ శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో సొంతపార్టీవారే ప్రస్తావించాలని తపనపడుతున్నారన్నారు. ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. అజిత్‌పవార్, జయంత్‌పాటిల్, దిలిప్ వాల్సే పాటిల్, సునీల్ తత్కరే వంటివారు



షిండే సిఎం కావడం అంగీకరించరని, మహావికాస్ అగాడిప్రభుత్వంలోనే వారు ఈ అంశాన్ని ప్రస్తా వించారని సంజయ్‌రౌత్ గుర్తుచేసారు.

## పుతిన్‌కు నెతన్యాహు ఫోన్..

### ఇరాన్‌కు సహకారంపై అసంతృప్తి




**టెల్ అవీవ్, డిసెంబరు 11:** ఇరాన్‌కు రష్యా సహకారం అందించడంపై ఇజ్రాయెల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ మేరకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఐక్య రాజ్యసమితిలో ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా రష్యా ప్రతినిధులు మద్దతు తెలపడంపై నెతన్యాహు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్, హమాస్ కాల్పుల విరమణ పాటించాలని శనివారం ఐక్య రాజ్యసమితి తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తీర్మానానికి రష్యా మద్దతు ఇవ్వగా, అమెరికా వీటో అధికారంతో అడ్డుకుంది. ఇరాన్‌కు రష్యా సహకారం అందించడంపై కూడా ఇజ్రాయెల్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇది ప్రమాదకరమైన సహకారమని పుతిన్‌తో నెతన్యాహు చెప్పినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై పుతిన్ స్పందిస్తూ, ఇరువురి మధ్య ఉద్రిక్తతలు తగ్గించేం దుకు రష్యా అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తుందని తెలిపారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దాన్ని ఖండించి తీరాలని పుతిన్ పేర్కొన్నట్లు మాస్కో తెలిపింది. ఉగ్రవాద చర్యలను ఎదుర్కొనే క్రమంలో సామాన్య పౌరులకు ఎలాంటి హాని కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని అభి ప్రాయపడింది. అంతర్జాతీయ పర్యవేక్షణ బృందం గాజాలో పర్యటించి అక్కడి పౌరులకు అందుతున్న మానవతా సాయాన్ని పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని కూడా రష్యా విదేశాంగ శాఖ అభిప్రాయ పడింది.

మరోవైపు హమాస్ ఉగ్రవాదులకు నెతన్యాహు తీవ్ర హెచ్చరికలు చేశారు. హమాస్ ఉగ్రవాదులంతా వెంటనే ఆయుధాలు విడిచిపెట్టి లొంగిపోవాలని, పాలస్తీనియన్ గ్రూప్ ముగింపు దగ్గరపడిందని హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా పదుల సంఖ్యలో హమాస్ ఉగ్రవాదులు తమ బలగాల ఎదుట లొంగిపోయినట్లు ఆయన చెప్పారు. అయితే మిలిటెంట్లు లొంగిపోయినట్లు ఇజ్రాయెల్ ఇంత వరకు సాక్ష్యం చూపెట్టలేదు. మరోవైపు తమవారు లొంగిపోయినట్లు వస్తున్న వార్తలను హమాస్ తోసిపుచ్చింది.

## రాజ్యసభలో జమ్ముకాశ్మీర్ బిల్లులు ప్రవేశపెట్టిన అమిత్‌షా


**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** పార్లమెంటు శీతకాల సమావేశాల్లోఎనిమిదోరోజు కీలకమైన బిల్లులు ప్రవేశపెట్టారు. జమ్ముకాశ్మీర్ రిజర్వేషన్ల సవరణ బిల్లు, జమ్ముకాశ్మీర్ పునర్‌వ్యవస్థీకరణ సవరణ బిల్లులు రాజ్యసభలో హోంమంత్రి అమిత్‌షా ప్రవేశపెట్టారు. అధికరణంరద్దును సవాల్‌చేస్తూ దాఖ లైన పిటిషన్లను విచారించిన సుప్రీం ధర్మా సనం కేంద్రనిర్ణయం రాజ్యాంగబద్ధమేనన్న తీర్పును వెలువరించడంతో అధికార ఎన్డీయేకు కొండంత ఊరట లభించింది. ఈ బిల్లులను రాజ్యసభలో చర్చకు ప్రవేశపెట్టి ఆమోదింపచేసుకునేందుకు అధికారపక్షం కసరత్తులు ముమ్మరంచేసింది. ఈ బిల్లులతోపాటే జలవనరుల స్థాయీ సంఘం నివే దిక, జలశక్తి గ్రాంట్ల డిమాండ్, జలవనరుల శాఖ, నదుల అభివృద్ధి, గంగా ప్రక్షాళణ కార్యాచరణ వంటివి గుమన్‌సింగ్ దామోర్‌ప్రవేశపెడతారు. ఇక జమ్ముకాశ్మీర్ బిల్లులపరంగాచూస్తే ఎస్సీ ఎస్టీ



రిజర్వేషన్లతోపాటు నియామకాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు, వృత్తి నైపుణ్య సంస్థల్లో నివాసాలు వంటి వాటిపై చర్చలుంటాయి. ఈ రిజర్వేషన్ల బిల్లులో రెండో సెక్షన్‌ను సవరించారు. క్షీణించిన అణగారిన వర్గాలు (సామాజికకులాలు) అన్నది చేర్చారు. ఇతర వెనుకబడిన తరగతుల కేటగిరీలో వీటినిచేర్చారు. తర్వాత జమ్ముకాశ్మీర్ పునర్వ్యవ స్థీకరణ బిల్లు చర్చకు వస్తున్నది. హోంమంత్రి రాజ్యసభలో ఈబిల్లులపై చర్చకు ప్రవేశపెట్టారు.

## భూటాన్ సరిహద్దుల్లోకి చొరబడిన చైనా

### ఓవైపు చర్చలు జరుగుతుంటే.. మరోవైపు గ్రామాలు, ఔట్‌పోస్టులు నిర్మాణం




**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** పొరుగు దేశాల భూభాగాలను కబ్జాచేయడం చైనాకు వెన్నతో పెట్టిన విద్య. విస్తరణ కాంక్షతో రగిలిపోయే డ్రాగన్.. పక్క దేశాల ప్రాంతాలను తమవిగా చెప్పుకుంటూ జెండా పాతేయడం అలవాటుగా చేసుకుంది. భూటాన్‌తో సరిహద్దు వివాదంపై ఓపక్క చర్చలు జరుగు తుంటే.. తాజాగా, ఉత్తర భూటాన్‌లోని జకర్లుంగ్ వ్యాలీలో అనుమతి లేని నిర్మాణ కార్యకలాపాలను చైనా చేపట్టినట్టు ఉపగ్రహ ఫొటోలు బయట పెట్టాయి. అరుణాచల్‌ప్రదేశ్ నుంచి 50 కి.మీ. దూరంలో ఉన్న భూటాన్ తూర్పు సరిహద్దు.. ఈ ప్రాంతంలో చైనా చర్యలను అంగీకరించడం తప్ప ధింపునకు వేరే మార్గం లేదని శాటిలైట్ ఫొటోలు సూచిస్తున్నాయి.

'ఇంతకుముందు పశువుల కాపరుల చర్యల ఆధారంగా ఒక ప్రాంతాన్ని తమదిగా చైనా వాదిం చేది.. కానీ, ఇవి మునుపెన్నడూ లేని చర్యలు.. ఏకపక్షంగా భూభాగాన్ని స్వాధీనం చేసుకుని, గ్రామాలు, సైనిక బ్యారక్‌లు, ఔట్‌పోస్టులతో స్థిర ఆవాసాలను ఏర్పాటు చేసుకుని ఆక్రమణకు పాల్ప డుతోంది' అని యూనివర్సిటీ ఆఫ్ లండన్‌లోని స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ (ఎస్ఓఎఎస్) టిబెటన్ చరిత్ర నిపుణుడైన ప్రొఫెసర్ రాబర్ట్ బార్నెట్‌కి అన్నారు. 'జకర్లుంగ్ బేయుల్ ఖెంపాజోంగ్‌కు ఆనుకొని ఉంది.. ఇది భూటానీలకు ముఖ్యమైన సాంస్కృతిక, మతపరమైన ప్రాంతం. సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన ఈ ప్రాంతం తమదేనంటూ చైనా ఇటీవల వివాదాస్పద వాదన తెరపైకి తెచ్చింది.. దీనిపై ప్రతిస్పందనకు సంబంధించి కొన్ని ఎంపికలు ఉన్నాయని తెలుసు' అని ఆయన పేర్కొన్నారు.

మాక్సర్ టెక్నాలజీ నివేదికలోని శాటిలైట్ ఫొటోలు జకర్లుంగ్ లోయలో చైనా భౌతిక ఉనికిని రెండేళ్లుగా ఎలా పెంచుకుందో చూపిస్తుంది. ఈ నెల 7వ తేదీనాటి చిత్రాలు.. నివాస గృహాలుగా కనిపించే కనీసం 129 భవనాలు, కొద్ది దూరంలో ఉన్న రెండో ఎన్‌క్లేవ్‌లో నిర్మాణంలో ఉన్న కనీసం 62 భవనాలను చూపుతున్నాయి. 2021 ఆగస్టుకు ముందు అక్కడ ఎటువంటి భవనాలు లేవని గత ఫొటోలు వెల్లడించడం గమనార్హం. 'ఈ గ్రామాలు కేవలం ఔట్‌పోస్టుకావు.. చైనా ప్రాదేశిక ఆశయా లకు మద్దతు ఇచ్చే సమగ్ర పర్యావరణ వ్యవస్థను ఏర్పరుచుకునే సమగ్ర భాగాలు.. భూటాన్ ప్రకృతి స్థలాకృతి మరింత దోహదం చేస్తుందని ఈ అభి వృద్ధి కార్యకలాపాల పూర్తిస్థాయి అని నొక్కి చెబు తుంది' అని డామియన్ సైమర్ చెప్పారు. తన భూభాగంలోకి చైనా చొరబాటన్లను భూటాన్ ముగించే ప్రయత్నంలో వారితో సంబంధాలను పెంచుకున్న సమయంలో కొత్త ఫొటోలు వెలుగు లోకి వచ్చాయి. ఈ యేడాది అక్టోబరులో విదేశాంగ మంత్రి తండిదోర్జీ భూటాన్‌కు తొలిసారిగా బీజింగ్‌కు వెళ్లారు. అదే నెలలో ప్రధానమంత్రి లోటే షెరింగ్ మాట్లాడుతూ..'ఇటువైపు భూటాన్, ఆవైపు చైనాను చూడాలని మేము ఆశిస్తున్నాం.. ప్రస్తుతం అది దగ్గరగా లేదు' అని వ్యాఖ్యానించారు.

విశేషమేమిటంటే షెరింగ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో.. బీజింగ్, థింపు భూమార్పిడికి అంగీకరించే అవకాశాన్ని తిరస్కరించలేదు. డోక్లామ్ పీఠభూమి మరింత దక్షిణాన ఉంది. నవంబరులో భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నంగ్యేల్ వాంగ్‌చుక్ భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ఉమ్మడి ప్రకటనలో కొనసాగుతున్న సరిహద్దు చర్చల వివరాలు పేర్కొనలేదు. అయినప్పటికీ ఇరుపక్షాలు 'ద్వైపాక్షిక సహకారం, పరస్పర ప్రయోజనాల ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై చర్చలు జరిపాయి.

ఇక, 2017లో భారత్, చైనా దళాల మధ్య రెండున్నర నెలలపాటు డోక్లామ్ వద్ద ప్రతిష్టంభన కొనసాగింది. డోక్లాం త్రికూడలిలో అక్రమంగా చైనా చేపట్టిన రహదారుల నిర్మాణాన్ని భారత సైన్యం అడ్డుకుంది. ఇది ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారితీసింది.

## పంజాబ్ సరిహద్దుల్లో 95 డ్రోన్లు రికవరీ

**చండీఘర్, డిసెంబరు 11:** పంజాబ్‌ప్రాంతంనుంచి సుమారు 95 డ్రోన్లను స్వాధీనంచేసుకున్నట్లు బిఎస్‌ఎఫ్ పశ్చిమకమాండ్ డైరెక్టర్ జనరల్ యోగేష్‌బహదూర్ ఖురానియా వెల్లడించారు. కీలక ప్రాంతాల్లో సిబ్బందిని పెంచి నిరంతరగస్తీవల్లనే ఇది సాధ్యం అయిందన్నారు. మత్తుమాదకద్రవ్యాల స్మగ్లింగ్‌ను అరికట్టాలంటే ముందు డ్రోన్లను రికవరీచేయాలని ఆదిశగానే బిఎస్‌ఎఫ్ కృషిచేసిందన్నారు. పశ్చిమకమాండ్ బిఎస్‌ఎఫ్ సరిహద్దు నిర్వహణలో కీలకంగాపనిచేస్తోంది. కాశ్మీర్, జమ్ము, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లోని భారత్ పాకిస్థాన్ సరిహద్దును పర్యవేక్షిస్తోంది. పంజాబ్, రాజస్థాన్, జమ్ము రాష్ట్రాల్లో డ్రగ్స్ స్మగ్లింగ్‌ను అరికట్టడం సవాల్‌గా మారిందని, ముందు డ్రోన్లను రికవరీచేస్తే ఈసమస్య మూలాన్ని అరికట్టవచ్చని అందుకే డ్రోన్లను రికవరీచేసినట్లు తెలిపారు. రాష్ట్ర పోలీసులు, బిఎస్‌ఎఫ్ సంయుక్త ఆపరేషన్‌లో 95 డ్రోన్లను స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. ముందు ఎక్కడెక్కడ ఈ అక్రమ లావాదేవీలు జరుగుతు న్నాయో వాటన్నింటినీ గుర్తించామని, తర్వాత అటుగా నిఘా పెంచితే డ్రోన్లు పట్టుబడ్డాయని ఆయన అన్నారు. అంతకుముందు బిఎస్‌ఎఫ్ బృందాలు కేవలం సరిహద్దు గస్తీకి మాత్రమే నియమించడం జరిగిందని ఇపుడు డ్రోన్ల రికవరీలో కూడా కీలకంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. సమగ్ర ప్రామాణిక ఆపరేషన్ వ్యవస్థతో వీటన్నింటినీ సాధించామన్నారు. సాంకేతిక, మానవనరుల వినియోగంతోడ్రోన్లు ఎక్కడినుంచి వస్తున్నాయన్నది గుర్తించి పట్టుకోగలిగామన్నారు. పెద్దడ్రోన్లు మూడు నుంచి ఐదు కిలోల డ్రగ్స్‌ను మోసు కొచ్చేవని, ఇపుడు రానురాను 500గ్రాముల బరువు మాత్రమే తీసుకొచ్చే చిన్న డ్రోన్లు కూడా వచ్చాయ న్నారు.

చిన్న డ్రోన్లు కారుచౌకగా లభిస్తాయని, అంతే కాకుండా డ్రోన్‌ను కూల్చినా తక్కువ డేమేజి అవు తుందని అందువల్లనే చిన్న డ్రోన్లను గుర్తిం చడం కూడా కష్టమేనన్నారు. సరిహద్దుగ్రామాల్లో నివసి స్తున్న రైతులను ఆయన ప్రశంసించారు. వాళ్లే మాకు కళ్లు చెవులుగా పనిచేసారన్నారు. 755 కిలోల మత్తుఉత్పత్తులు, 15 రైఫిల్స్, 38 పిస్తోళ్లు డ్రోన్లనుంచి స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా 36మంది పాకిస్థానీయులను అరెస్టు చేసామని, సరిహద్దులమీదుగా చొరబడుతున్న తొమ్మిది మందినిమట్టుబెట్టినట్లు ఆయన తెలిపారు.

# మృత్యుంజయునికి విశేష అభిషేకాలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిటలాడింది. ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. ముఖ్యంగా సోమవారం ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తులు' అభిషేకాల్లో పాల్గొనటానికి'పరుగులు తీస్తుంటారు. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.



# కార్తీక మాసం చివరి సోమవారం పోటెత్తిన భక్త జనం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం సందర్భంగా చివరి సోమవారం కావడంతో ఆలయం భక్త జనంతో నిండింది. శివనామస్మరణతో దద్దరిల్లింది. ఆలయం శివరాత్రిని మరపించింది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తు తాకిడి అధికంగా చోటు చేసుకుంది. సాధారణంగానే శ్రీకాళహస్తీశ్వరాయలంలో సోమవారం గుక్కతిప్పుకునే వీలు లేని విధంగా రాహు కాలంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటారు. కార్తీక మాసం చివరి సోమవారం కావటంతో ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటుచేసుకుంది. ఓ వైపు భక్తుల తాకిడి మరో వైపు కోటి బిల్వార్చన, కుంకుమార్చనల వేద మంత్రాలతో దద్దరిల్లింది. మరో వైపు శివయ్య సన్నిధిలో దీపం వెలిగిస్తే మంచిదనే భావంతో మహిళలు కడలి తరంగాల్లా కదలి వచ్చారు. దాంతో వారికి సదుపాయాలు కల్పించటంలో ఆలయ ఇఓ కె.యస్.రామారావు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అం జూరు తారక శ్రీనివాసులు వారి సిబ్బంది పర్యవేక్షించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ

**ఎటు చూసినా శివనామస్మరణే:** సోమవారం శ్రీకాళహస్తి పట్టణం, ఆలయ పరిసరాల్లోని నాలుగుమాడావీధులు, సన్నిధివీధి, సువర్ణముఖి నది పరిసరాలు ఓంకార నాదం, శివనామస్మరణతో దద్దరిల్లాయి. వేకువ జామునుంచి కర్నాటక, తమిళనాడు నుంచి తరలి వచ్చిన భక్త జనం జీవనది సువర్ణముఖిలో వరదనీటిలో స్నానమాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. నాలుగు గంటలకే ఇఓ కె.యస్.రామారావు ఆలయంలో గోపూజను పర్యవేక్షించారు. సిబ్బందికి బాధ్యతల్ని అప్పగించారు. గోపూజ అనంతరం భక్తుల్ని సర్వదర్శనానికి అనుమతించారు. కాగా ఐదుగంటల నుంచి స్వామి అమ్మవార్లకు ఆలయం తరఫున అభిషేకాలు ప్రారంభించారు. ఆయన ఆలయంలోని తిష్టవేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పర్యవేక్షించారు. ఇక ప్రసాదాల తయారి కేంద్రంలో సిబ్బందికి ముచ్చెమటలు పట్టాయి. అంచనాలకు మించి భక్తులు రావటంతో భారీ ఎత్తున ప్రసాదాల అమ్మకాలు జరిగాయి.

**ప్రసాదాలతో పాటు నిత్యాన్నదానం:** ఆలయానికి వచ్చిన భక్తులు ఇబ్బంది పడకుండా దేవస్థానం బస సదుపాయాలతో పాటు ఏర్పాటు చేసిన నిత్యాన్నదానం ఎంతో ఉపయోగకరంగా ఉంది. గతంలో ఒక్కపూట మాత్రమే అందించే సదుపాయాల్ని నేడు విస్తృతం చేశారు. మధ్యాహ్నం భోజనాలతో పాటు సాయంత్రం రాత్రి అల్పాహారం వసతి కల్పించారు. దాంతో భక్తులు ఎంతో సంతోష పడుతున్నారు. అయితే చుట్టుపక్కల వ్యాపారులు మాత్రం నొచ్చుకుంటున్నారు.

# భక్తితన్మయత్వంలో మల్లాది సోదరుల గానామృతం



దుర్గమ్మను కీర్తిస్తూ మల్లాది సోదరులు గానం చేస్తున్న దృశ్యం, తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌కు దుర్గమ్మ ప్రసాదం, మెమొంటో అందజేస్తున్న ఎంపి మిథున్ రెడ్డి

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** విజయవాడ నగర శాస్త్రీయ సంగీత ప్రియులకు మల్లాది సోదరుల గానామృతం భక్తితన్మయత్వంలో ఓలలాడించింది. మినిస్ట్రీ ఆఫ్ టూరిజం భాగస్వామ్యంతో దుర్గమ్మ ఆలయ నేతృత్వంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో భాగంగా

**మాస శివరాత్రి ఉత్సవాలు:** కార్తీకమాసంలో ఏటా అమావాస్య ముందు వచ్చే చతుర్దశి తిథిన నిర్వహించే మాస శివరాత్రి ఉత్సవాలను దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున సాయం కాలం ఆలయ రాజగోపురం ముందు అన్న ప్రసాద వితరణ చేశారు.

**దుర్గమ్మ సన్నిధిలో వివిపిలు:** బెజవాడ దుర్గమ్మ ను సోమవారం లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిధున్‌రెడి , తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో పాటు సినీ నటుడు వెంకటేష్, సైంధవ్ చిత్రబృందం దర్శించుకున్నారు. వారికి ఆలయమర్యాదలతో స్వాగతం పలికిన తరువాత దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి, తదుపరి దుర్గమ్మ ప్రసాదం,శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



సినీ హీరో వెంకటేష్‌కు, చిత్రబృందానికి దుర్గమ్మ మెమొంటో అందిస్తున్న దృశ్యం

**చివరి కార్తీక సోమవారం భక్తుల రద్దీ :** దుర్గమ్మ ఆలయంలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున దుర్గమ్మను దర్శించుకున్నారు. దుర్గమ్మకు అర్చకస్వాములు నిత్యోత్సవాలైన ఖడ్గమాల పూజ, కుంకుమపూజ, సుప్రభాతం, శాంతికళ్యాణాలను వేదోక్తంగా నిర్వహించారు. అదేవిధంగా పవిత్ర కార్తీకమాసంలో అర్చకస్వాములు లోకంసంక్షేమంగా వుండాలని ప్రార్ధిస్తూ వేదోక్తంగా సహస్ర లింగార్చనను నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యా కాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

**నిత్యాన్నదానానికి లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన జి స్యూనారాయణ ఆయన కుటుంబ సభ్యులు సోమవారం విరాళంగా అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం చేయించిన తరువాత శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేసి వేదాశీర్వచనాలు పలికారు.



దాతలకు శ్రీ అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# రైతులను ఏం ఉద్ధరించారో బహిరంగ చర్చకు రెడీ

### మంత్రి 'కాకాణి'కి టిడిపి నేత బుచ్చయ్య చౌదరి ప్రతిసవాల్

### తుఫాన్ నష్టాన్ని రాష్ట్రప్రభుత్వమే భరించాలి

### రైతులకు తక్షణమే రూ.10వేల కోట్ల ఆర్థికసాయం ప్రకటించాలి



**అమరావతి, డిసెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** అసలు సిసలైన రైతుద్రోహి సిఎం జగన్‌అని, తన తప్పులు,అసమర్ధతను ఇతరులపై నెడుతూ గోబెల్స్ ప్రచారానికి పాల్పడుతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు ,ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి దుయ్యబట్టారు. నిన్నటివరకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ఎవరో కూడప్రజలకు తెలియదని, కాకాణి గోవర్ధన్‌రెడ్డి లాంటి వ్యక్తి సవాల్‌కు తాను సిద్ధమని, దమ్ము,ధైర్యముంటే కాకాణి తాను చెప్పిన అంశాలపై తగిన ఆధారాలతో బహిరంగ చర్చకు రావాలని అన్నారు. ఆయనతో ప్రజల సమక్షంలో చర్చకు తాను సిద్ధమని మంత్రి కాకాణికి ప్రతిసవాల్ విసిరారు. సోమవారం బుచ్చయ్య చౌదరి టిడిపి జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆలుగడ్డకు ,ఉల్లిగడ్డకు తేడాతెలియని సిఎం జగన్ రైతుల్ని, వ్యవసాయాన్ని ఉద్ధరించారా కాకాణి? అంటూ నిలదీశారు. తుఫాన్‌కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంతమేర రైతులు నష్టపోయారో వ్యవసాయశాఖ మంత్రికి తెలుసునా?అని అన్నారు. తుఫాన్ ముందస్తు చర్యలు ,నష్టనివారణ చర్యలు తీసుకోవటంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. మరలా 18వతేదీన మరో తుఫాన్ ప్రభావం రాష్ట్రంపై పడుతుందని వాతావరణశాఖ హెచ్చరించిందని, అపుడు ఈ ప్రభుత్వం ఈసిఎం ఎలా స్పందిస్తారో ?చూడాలన్నారు.

**రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే మూడవస్థానం, కౌలురైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానం:** రైతుల నుంచిధాన్యం సేకరించటంలో, సకాలంలో వారికి డబ్బులు చెల్లించటంలో కూడ జగన్‌రెడ్డి అతని ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. తేమశాతంపేరుతో, గోతాలు ,రవాణా ఖర్చుల ముసుగులో ధాన్యంరైతుల్ని దారుణంగా దోచుకున్నారన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ , పంటనష్టపరిహారం అందించటంలో విఫలమయ్యారన్నారు. మిగ్‌జాం తుఫాన్ వల్లజరిగిన నష్టాన్ని తక్కువగా చూపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మనకంటే చిన్న రాష్ట్రమైన తెలంగాణ కోటి టన్నుల ధాన్యం సేకరిస్తే, ధాన్యాగారంగా పిలవబడే ఆంధ్రప్రదేశ్ 36లక్షల టన్నులకు మించి సేకరించలేదన్నారు. మొన్నటికి మొన్న కూడ తూర్పుగోదావరి జిల్లా పలివెల గ్రామంలో ధాన్యం రైతులు ధర్నాచేశారన్నారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలో మూడవస్థానంలో ఉందని, కౌలురైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానంలో నిలపడమేనా కాకాణి వ్యవసాయ రంగంలో సాధించామని చెబుతున్న పురోగతి? అని ప్రశ్నించారు. కాకాణి నోటికొచ్చినట్టు మాట్లాడితే అబద్ధాలు నిజాలు అవుతాయనుకుంటున్నారన్నారు. తుఫాన్‌వల్ల జరిగిన నష్టాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వమే భర్తీ చేయాలని, నష్టపరిహారంగా ప్రభుత్వం తక్షణమే రాష్ట్ర రైతాంగానికి రూ.10వేల కోట్ల ఆర్థికసాయం అందించాలని అన్నారు. కూలిపోయిన ఇళ్లకు రూ.5లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలన్నారు. చనిపోయిన పశువులు, ఇతర జంతువులకు కూడ తగిన నష్టపరిహారంఅందించాలని డిమాండ్ చేశారు. మరలా పంటలు వేసుకోవటానికి అవసరమైన విత్తనాలను ఉచితంగాఅందించాలన్నారు. వాణిజ్య పంటలు కోల్పోయిన రైతులకు తమ అధినేత చంద్రబాబు కోరినవిధంగా తక్షణమే పరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. టిడిపి ప్రభుత్వం రాగానే రైతాంగానికి, వ్యవసాయానికి అండగా నిలుస్తుందన్నారు. అవసరమైతే రైతుల అప్పుల్ని రీషెడ్యూల్ చేయించి, వడ్డీమాఫీ చేసే బాధ్య తను టిడిపి ప్రభుత్వం తీసుకుంటుందని బుచ్చయ్య చౌదరి వెల్లడించారు.

# పుంగనూరు అభివృద్ధిలో సిఎం చొరవ శ్లాఘనీయం:మంత్రి పెద్దిరెడ్డి

### అభివృద్ధి సంక్షేమం దిశగా రాష్ట్రం పయనం

### నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు

**రొంపిచర్ల, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** పుంగనూరు అభివృద్ధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చొరవ శ్లాఘనీయమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలో రూ.10కోట్లతో పూర్తయిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అంకితం చేసారు. రాష్ట్రం కష్టకాలంలో వున్నప్పటికీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళలా ముందుకు సాగుతోందన్నారు. అభివృద్ధిలో పుంగనూరు చరిత్రలో నిలచేలా చర్యలు తీసుకొన్నామన్నారు. ప్రజలు, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలనే వుద్దేశ్యంతో కోట్లాది రూపాయలు వెచ్చించి విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోనే మంచినీటి సమస్యను అధిగమించేందుకు ఇప్పటికే ప్రతి గ్రామంలోనూ ఓవర్‌హెడ్‌ట్యాంకు నిర్మించామనీ, త్వరలో ఇంటింటికీ కొళాయి ఏర్పాటు చేసే కార్యక్రమానికి రూపకల్పన జరగుతోందన్నారు. పుంగనూరు దాహార్తీ, సాగునీటి అవసరాల కోసం ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి తన సొంత నియోజకవర్గం నుంచి నీరందిస్తామని తెలిపి గొప్ప మనస్సును చాటుకొన్నారని గుర్తు చేసారు. కులం, మతం, ప్రాంతం ఆఖరికీ రాజకీయ పార్టీలను చూడకుండా పారదర్శక పాలన ఆయన సొంతమన్నారు. రాబోయే ఎన్నికల్లో గతం కంటే అధిక సీట్లతో వైకాపా ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేసారు. పెంబ్లికనుమ వద్ద రూ. 3.3కోట్లు, బండకిందపల్లి వద్ద రూ. 3.29కోట్లతో నిర్మితమైన విద్యుత్ సబ్‌స్టేషన్లను ప్రారంభించారు. అదే విధంగా రూ. 15లక్షలతో నిర్మించిన 3స్వచ్ఛమంచినీటి కేంద్రాలు, రూ. 20.80లక్షలతో నిర్మించిన 3వైఎస్సార్, 2ఆర్‌బికే, గ్రామసచివాలయం, అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు, రూ. 1.20కోట్లతో నిర్మించిన షాదీమహాల్‌ను మంత్రి పెద్దిరెడ్డి ప్రారంభించారు.



ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి



ఉపాధ్యాయుడిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

# జగన్‌రెడ్డి.. ఇప్పటికైనా మేలుకో..

### ఉపాధ్యాయుల్ని ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి తెచ్చావ్..

### ఆత్మహత్య యత్నం చేసిన మల్లేష్‌కు సునీత పరామర్శ

**అనంతపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో** పిల్లలకు చదువులు చెప్పి.. సమాజంలో గౌరవప్రదంగా బతుకుతున్న ఉపాధ్యాయుల్ని ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి సీఎం జగన్‌రెడ్డి తీసుకొచ్చాడని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎస్ రద్దు చేయకుండా వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం చేస్తున్న వేదింపులు తాళలేక ఆత్మహత్యాయత్నం చేసిన ఉపాధ్యాయుడు బోయ మల్లేష్‌ను ఆమె పరామర్శించారు. ప్రభుత్వాసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆత్మహత్యాయత్నంకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యంచెప్పి వారికి 50వేలు ఆర్థిక సహాయం ప్రకటించగా ఆ సహాయాన్ని కూడా అందుకోకుండా బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులంటే సమాజంలో ఒక గౌరవం ఉండేదని, కానీ జగన్ రెడ్డి వచ్చిన తర్వాత వారితో చేయరాని పనులు చేయిస్తూ అవమాన పరిచారన్నారు. మీరు మీ ఎమ్మెల్యేలు దోచుకున్నట్టుగా సామాన్య, ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి ఉండదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికైనా జగన్‌రెడ్డి మేల్కొని ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇప్పుడున్న కష్టాలు చూసి కుంగిపోవద్దని, వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమని, మీ అందరికీ న్యాయం చేస్తామన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఆత్మహత్యాయత్నం సరికాదు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో** .ప్రభుత్వ, ఉపాధ్యాయులకు తమకు ఏదైనా సమస్య ఉన్నప్పుడు ఆత్మహత్యయత్నం సరికాదని, రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓ టుతోనే సమస్య పరిష్కారం అవుతుందని సిపిఐ రాష్ట్రకార్యదర్శికె.రామకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆత్మహత్యయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయ బోయ మల్లేష్ ను సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు సిపిఎస్‌నురద్దు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సిపిఎస్‌ను రద్దు చేయకుండా ప్రభుత్వ ఉపాధ్యాయుల ఉద్యోగులను తీవ్రంగా మోసం చేసిన సంగతితెలిసిందేఅన్నారు. ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయుడిని పరామర్శిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు సి.నారాయణ స్వామి, నగర అధ్యక్షులు ఎస్.శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# మీ పార్టీ అధ్యక్షుడిని మార్చినా గెలుపు అసాధ్యం: అచ్చెన్నాయుడు ట్వీట్

**అమరావతి, డిసెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా అధిష్టానం నిర్ణయాలపై తెదేపా సీనియర్‌నేతలు స్పందించారు. ఈమేరకు సోమవారం పొద్దుపోయాక ట్వీట్ చేశారు.. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు స్పందిస్తూ వైకాపా అసెంబ్లీ అభ్యర్థులను కాదు కదా..స్వయంగా ఆ పార్టీ అధ్యక్షుడిని మార్చినా గెలుపు అసాధ్యం 'అనిపేర్కొన్నారు. ఇంకా మూడు నెలలో గడువు ఉందని అచ్చెన్నాయుడు పోస్ట్ చేశారు.

### ఎంతమందిని మార్చినా ఫలితం సున్నా: నరేంద్ర

టిడిపి సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర కూడ స్పందించారు.' మీ ప్రభుత్వాన్ని మార్చాలని ప్రజలు డిసైడ్అయిన తర్వాత మీరు ఎంతమందిని మార్చినా ఫలితం సున్నా అని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేకత ఉందని అభ్యర్థులను మార్చుకుంటూ పోతేపులివెందులతో సహాయమొత్తం 151 మందిని మార్చాల్సిందే అని నరేంద్ర ట్వీట్ చేశారు.

# వరదలపై విష ప్రచారాలను మానండి

### ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాలపై పచ్చ ప్రతికలు కొన్ని విష ప్రచారం చేస్తున్నాయని వెంటనే ఇలాంటి విష రాతలు మానుకోవాలని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయి మండలం మంగొల్లులో సోమవారం ఏర్పాటుచేసిన వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఉదయభాను పాల్గొని ప్రసంగించారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేయటం తగదన్నారు. తుఫాను వలన నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సిఎం ఇప్పటికే తగిన కార్యాచరణ రూపొందించారన్నారు. ప్రజలకు మంచిచేస్తుంటే ఓర్వలేక పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని, రాబోవు ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.



వై ఏపి నీడ్స్ జగన్ సభలో ప్రసంగిస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**సంక్షేమ సారధి జగనన్న:** రాష్ట్ర సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టి, విప్లవాత్మక సంస్కరణలతో తనదైన శైలిలో పరిపాలన చేస్తున్నారని జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. సోమవారం జగ్గయ్యపేట పట్టణంలోని 13వ సచివాలయంలో విప్ ఉదయభాను ఆదేశాలతో ఏర్పాటుచేసిన వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ప్రజలను కలుసుకుని ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల కరదీపికలను వైఎస్ఆర్‌సిపి నాయకులు, కౌన్సిలర్లతో కలిసి పర్యటించిన రాఘవేంద్ర పంపిణీచేశారు. కోట్లాది రూపాయల నిధులతో విశేషమైన అభివృద్ధి పనులు జరుగుతుండగా కళ్ళముందు కన్పిస్తుండగా అభివృద్ధి పనులు జరుగటంలేదని విమర్శలు చేయటం ఏమాత్రం సముచితం కాదన్నారు. కాగా కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాసరావు, ఎస్‌టి విభాగం జగ్గయ్యపేట అధ్యక్షులు లాహోరి బద్ధూనాయక్, సచివాలయ కన్వీనర్లు వెన్నా ప్రశాంత్, వెంకన్న, సుజాత తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అలాగే ఉదయభాను ఏర్పాటుచేసి కొనసాగిస్తున్న రాజన్న ఉచిత భోజన శిబిరంలో 132వ రోజు సోమవారం కోడెబోయిన యామిని ప్రియ, షేక్ హబీబాల వితరణతో 1800ల మంది క్షుద్బాధను తీర్చారు.

# వైఎస్సార్సీ అధిష్ఠానం సంచలన నిర్ణయం: 11 నియోజకవర్గాల్లో ఇన్‌చార్జీల మార్పు

**విజయవాడ.డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల ముందు వైకాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు ఆ పార్టీ క్యాడర్‌లో అలజడిని కలిగిస్తున్నాయి.ప్రస్తుతం వైకాంగ్రెస్ పార్టీ బలీయంగా ఉన్న ఎస్సీ నియోజకవర్గ ఇన్‌చార్జీలను ఆకస్మికంగా మార్చడం ఆ పార్టీ వర్గాలను ఆశ్చర్య చికితులను చేస్తోంది.ఏకంగా ఒక్కటి కాదు రెండు కాదు 11 శాసనసభా నియోజకవర్గాల్లో ఇన్‌చార్జులను మారుస్తున్నట్లు పార్టీ రాష్ట్రకార్యనిర్వాహక వర్గాలు ప్రకటించాయి.ఇది కొంత మంది నేతల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీసింది.11 నియోజకవర్గాల ఇన్‌చార్జీలను పేర్లు పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి,విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. వచ్చే ఏడాది మార్చి తరువాత జరుగనున్న సార్వత్రిక ఎన్నికలు లక్ష్యంగా కొన్ని నిర్ణయాలను వైకాంగ్రెస్ అధిష్టానం తీసుకుంది.అందులో భాగంగా మంగళగిరికి అధికార పార్టీ ఎమ్మేల్యేగా ఆళ్ళ రామకృష్ణారెడ్డి ఉండగానే ఆపో ౭ చైర్మన్ గంజి చిరంజీవికి అప్పగించింది.ఇందుకు సంబంధించిన ప్రకటన వెలువడి,వెలువడక ముందు ఆర్కే ఎంఎల్‌ఏ పదవికి రాజీనామా చేసారు.ఈ విషయమే సంచలనం అనుకుంటుంటే ప్రతిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జీగా బాలసాని కిరణ్‌కుమార్, కొండెపికి మంత్రి ఆదిమూలపు సరేష్, వేమూరు వరికూటి అశోక్‌బాబు,తాడికొండకు మేకతోటి సుచరిత,. సంతనూతలపాడు మేరుగు నాగార్జున, చిలకలూరిపెటకు మల్లెల రాజేష్‌నాయుడు,గుంటూరు వెస్ట్‌కు విడదల రజని,అద్దంకి పాణెం హనిమిరెడ్డి, రేపల్లెకు ఈవూరి గణేష్,గాజువాక నియోజకవర్గం బాధ్యతలను వరికూటి రామచంద్రరావుకు అప్పగించారు.ఈ పర్యాయం బీసీ సామాజిక వర్గానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటున్నందున సీఎం జగన్ ఈ మార్పు చేసారని సజ్జల వివరించారు.ఈ నిర్ణయం సీఎం జగన్ స్వయంగా తీసుకున్నారా ? పార్టీలోని పెద్దల నివేదికల ఆధారంగా తీసుకున్నారా? అనే చర్చ ప్రస్తుతం అధికార పార్టీ వర్గాల్లో నెలకుంది.ఈ క్రమంలో గాజువాక ఇన్‌చార్జీ తిప్పల దేవన్‌రెడ్డి ఆళ్ళగడ్డ బాటలోనే పార్టీకి రాజీనామా చేసి అజ్ఞాతంలోకి వెళ్ళినట్లు కీలక సమాచారం! మంత్రులు మెరుగు నాగార్జున,ఆదిమూలపు సురేష్‌లో తమకు వేరే నియోజకవర్గాల ఇన్‌చార్జీలుగా ఎందుకు నియమించారనే అంశంపై అధిష్టానాన్ని ముక్కుసూటిగానే ప్రశ్నించినట్లు సమాచారం.

# ఆర్టీసి బస్సులో ప్రయాణించిన కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి



నగరంలో ఆర్టీసి బస్సులో ప్రయాణం చేస్తున్న కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు రాలు, కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి ఆర్టీసి బస్సులో ప్రయాణించారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు రోజుల క్రితం మహాలక్ష్మీ పథకంలో భాగంగా ఉచిత ఆర్టీసి బస్సు పథకాన్ని మహిళలకు అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో రేణుకాచౌదరి బస్సులో ప్రయాణించారు. సోమవారం గాంధీభవన్ నుంచి మహిళలతో కలిసి బస్సులో ప్రయాణం చేశారు. ఉచిత పథకాన్ని ఆమె మహిళలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ వాళ్లని చూస్తే జాలి వేస్తోందని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ నేతలు ఇక విశ్రాంతి తీసుకోవాలని వ్యాఖ్యానించారు. తమకు రాని ఆలోచనలు కాంగ్రెస్ పార్టీ వస్తున్నాయని బిఆర్ఎస్ నేతలు కుళ్లుకొంటు న్నారన్నారు. ఉచితబస్సు వల్ల మహిళలకు, విద్యార్థినులకు ఎంతో ఉపయోగమన్నారు. ప్రభుత్వం వచ్చి రెండు రోజులు కాకముందే విమ ర్శలు మొదలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తుం దన్నారు. ఉచితాలు ప్రజల సంక్షేమం కోసమని, దానివల్ల సోమరిపోతులు అవ్వడం ఉండదన్నారు.

# సీజన్ల వారీగా సాగు ప్రణాళికలు

## రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు
## వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** తెలంగాణలో వానాకాలం, యాసంగి సాగు సీజన్ల వారీగా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. సచివాలయంలో సోమవారం వ్యవసాయ శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రణాళికలకు తగినట్లుగా వివిధ పంటల సమయం, ఎరువులు, విత్తనాలు తదితర వాటికి సంబంధించి రైతుల్లో అవగాహన కల్పించి వారిని సాగుకు సమాయుత్తం చేయాలన్నారు.

ప్రధానంగా రాష్ట్రంలో నకిలీ, నాసిరకం విత్తనాలను నియంత్రించడంపై దృష్టి సారించాలని చెప్పారు. పంటల సాగు విషయంలో రైతులు ఇబ్బం దులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

వ్యవస్థలోను, శాఖా పరంగా ఉన్న లోపాలను సవరించుకుని, సమస్యలను అధికమించి రైతుల సంక్షేమం, వారి ఆదాయం పెంచే దిశగా చర్యలు తీసుకోవా లన్నారు. తెలంగాణలో నేల అన్ని రాకాల పంటలకు అనుకూలంగా ఉం టుందని పేర్కొన్నారు. బహుశా దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలోనూ ఇటు వంటి ప్రత్యేకత లేదని స్పష్టం చేశారు.

అధికారులు అందరూ సమన్వ యంతో పనిచేసి వ్యవసాయ ఉత్పత్తులను పెంచి తమ శాఖకు మంచి పేరు తేవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సిఎంఓ కార్యదర్శి శేషాద్రి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# సొంత సంస్థ డైరెక్టర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి అడిషనల్ డైరెక్టర్లుగా చలామణి

## రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరిపై కేసు నమోదు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 11, ప్రభాతవార్త:** తాము పనిచేస్తున్న సంస్థ డైరెక్టర్ పని నిమిత్తం అమెరికాకు వెళ్లడం అవకాశంగా తీసుకున్న ఇద్దరు ఉద్యోగులు డైరెక్టర్ సంతాన్ని పోర్టరీ చేసి తమకు తాము అడిషనల్ డైరెక్టర్లుగా ఛలామణి అవుతూ సంస్థను మోసం చేశారు. అమెరికా నుంచి తిరిగి వచ్చిన డైరెక్టర్ విషయం గమనించి రాయదుర్గం పోలీసులకు పిర్యాదు చేయగా, ఇద్దరు ఉద్యోగుల మీద కేసు నమోదైంది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... మణికొండ చిత్రపురి కాలనీలో ఉర్విన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఉర్విన్ ల్యాబ్స్ డైరెక్టర్ రఘు కుమారీ పనినిమిత్తం 2022 సెప్టెంబరులో అమెరికాకు వెళ్లి 2023 ఏప్రిల్‌లో తిరిగి వచ్చారు. కాగా డైరెక్టర్ రఘు కుమారీ అమెరికాలో ఉన్న సమయంలో సదరు సంస్థలో అపరేషన్స్ బాధ్యతలు నిర్వహించే స్వామీజి, రవికుమార్‌లు డైరెక్టర్ రఘుకుమారీ సంతకాన్ని పోర్జరీ చేసి అడిషనల్ డైరెక్టర్లుగా ఛలామణి అయ్యారు. ఈమేరకు 2022 డిసెంబరులో ఆర్ఓసీలో సైతం అడిషనల్ డైరెక్టర్లుగా నమోదు చేసుకున్నారు. కాగా స్వామీజి, రవికుమార్‌ల కారణంగా సంస్థకు 3కోట్ల రూపాయల నష్టం రావడంతో విచారించిన డైరెక్టర్ రఘుకుమారీ తన సంతకాన్ని పోర్జరీ చేసిన విషయం గుర్తించింది. దీంతో రాయదుర్గం పోలీసులను ఆశ్రయించి, పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు డైరెక్టర్ రఘుకుమారీ సంతకాన్ని పోర్జరీ చేసిన స్వామీజి, రవికుమార్‌ల మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సినీపరిశ్రమపై వారంలో నివేదిక ఇవ్వండి

## సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** తెలంగాణలో తెలుగు చలనచిత్ర పరిశ్రమపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా చిత్ర పరిశ్రమకు సంబంధించిన స్థితిగతులపై అధ్యయనంచేసి వారంలో నివేది కను సమర్పించాలని అధికారులకు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించినట్లు తెలియవచ్చింది.

కాగా సినిమా టోగ్రఫీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయనకు చిత్ర పరిశ్ర మకు చెందిన నటులు, నిర్మాతలు, దర్శకులు ఎవరూ కనీసం శుభాకాంక్షలు కూడా తెలియలేదని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. కేవలం దిల్ రాజు మాత్రమే శుభాకాంక్షలు తెలపగా, మిగిలిన వారెవ్వరూ తనను పట్టించు కోలేదని వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది.

### సిఎం దృష్టికి ఫిల్మ్ ఫెస్టివల్: నిర్మాత కల్యాణ్

హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను నిర్వహించమని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డిని కోరనున్నట్లు నిర్మాత సి కల్యాణ్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ నూతన సీఎం రేవంత్‌రెడ్డిని సినీ పరిశ్రమ తరపున తప్పకుండా వెళ్లి కలుస్తామన్నారు. హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ జరగడం లేదని చెప్పారు.

ఈ నేపథ్యంలోనే ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించాల్సి న ఆవశ్యకత, అవసరాన్ని సీఎంకు వివరిస్తామని పేర్కొన్నారు. చిత్ర పరిశ్ర మ అభివృద్ధి కోసం కొత్త ప్రభుత్వ సహకారం అవసరమన్నారు. ఈ దిశగా అందరం కలసి కృషి చేస్తామని వెల్లడించారు.

# మేడారం జాతరకు ఘనంగా ఏర్పాట్లు

## గిరిజన సంక్షేమ మంత్రి సీతక్క




సోమవారం మాసాబ్‌టాంక్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

**హైదరాబాద్/ములుగు, డిసెంబరు 11 ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో జరగనున్న మేడారం సమ్మక్క, సారక్క జాతరను ఘనంగా నిర్వహిం చాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క (దనసరి అనసూయ) అన్నారు. ఈ జాతరకు జాతీయ పండుగ హోదా కోసం కృషి చేస్తామని వెల్లడిం చారు. తద్వారా రాష్ట్ర నిధులకు కేంద్ర నిధులు తోడైతే మరింత ఘనంగా జరపవచ్చని పేర్కొ న్నారు. ఈ మేరకు మాసాబ్‌టాంక్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లా డుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, తాగునీటి లభ్యత, స్నాన ఘాట్లు తదితర అంశాలపై చర్చించారు. ఇంత క్రితం జాతరకు రెండు నెలల ముందే జరిగి కోయ గిరిజన ఇలవేల్పుల సమ్మేళనం ఈసారి జాతర సమయంలోనే జరిగేటట్లు చూడాలని తెలిపారు. తద్వారా భక్తులకు గిరిజన సంస్కృతి, వైభవం గురించి తెలు స్తుందని చెప్పారు. వచ్చే వారం ఏటూరునాగారం లోని ఐటీడీఏ అధికారులు అందరితో సమీక్షా నిర్వహించి జాతర పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ తన తల్లివంటిదని, ఈ శాఖ ఉద్యోగులు తనను సోదరిలా భావించి తమ సమస్యలను ఎప్పుడైనా చెప్పుకోవచ్చునని భరోసా ఇచ్చారని తెలిపారు. ఈ సమా వేశంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్‌చోంగ్తు, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖ బలోపేతంతోనే భూసమస్యలకు పరిష్కారం

## నవీన్‌మిట్టల్‌తో డిప్యూటీ కలెక్టర్ల సంఘం భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖ బలోపేతంతోనే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనీ డిప్యూటీ కలెక్టర్ల సంఘం నేతలు పేర్కొన్నారు. ఈ శాఖ పటిష్టంగా అమలైతే రైతులు, ప్రజల ఇబ్బందులు తీరతాయాన్నరు. ఈమేరకు సోమవారం సంఘం నూతన కార్యవర్గం అధ్యక్ష కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, ఎన్ఆర్ సరిత, అసోసియేట్ ప్రసిడెంట్ డి.చిన్న వెంకట స్వామి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగులు, రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నవీన్ మిట్టల్‌కు వివరించారు. క్షేత్ర స్థాయిలో రెవెన్యూ వ్యవస్థలను బలోపేతం చేయాల్సి న అవసరం ఉందనీ, భూ పరిపాలన వ్యవస్థను వికేంద్రీకరణ చేయాలని పేర్కొన్నారు. ప్రజలు, రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా క్షేత్ర స్థాయిలో అధికారులకు అధికారాలను కల్పించాలని కోరారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ తాము లేవనెత్తిన సమస్యల పరిష్కారంపై నవీన్ మిట్టల్ సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రమాదేవి, విజయకుమారి, పద్మప్రియ, అర్చన, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్, నవీన్ తదిరులు పాల్గొన్నారు.

# క్రిమినల్ కేసు ఉన్నంత మాత్రాన పాస్‌పోర్టు రెన్యువల్ చేయకపోవడం సరికాదు

## వారం రోజుల్లో జారీ చేయండి: హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** క్రిమినల్ కేసు ఉన్నంత మాత్రాన పాస్‌పోర్టు రెన్యూవల్‌ను నిలిపివేయడం సరికాదని వారం రోజుల్లో సదరు వ్యక్తికి పాస్ పోర్టు రెన్యూవల్ చేయాలని రిజినల్ పాస్ పోర్టు అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద ఉత్తర్వులు జారీ చేశారు. నగరానికి చెందిన రావికంటి వెంకటేశం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించి న్యాయమూర్తి ఈ ఉత్తర్వులు జారీ చేశారు. క్రిమినల్ కేసు ఉన్నంత మాత్రాన విదేశాలకు వెళ్లాలనే పిటిషనర్ స్వేచ్ఛను హరించడం సమంజసం కాదని తీర్పులో న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఈ కేసులో పిటిషనర్ తరపున న్యాయవాది పి లక్ష్మారెడ్డి వాదించారు.

# రంగారెడ్డి మదర్ డెయిరీ పాలకవర్గం రద్దు

## సహకార శాఖ కీలక నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తి దారుల పరస్పర సహకార సంఘం మదర్ డెయిరీ పాలకవర్గాన్ని రద్దు చేస్తూ సహకార శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబరు నెలలో డైరెక్టర్ల పదవులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, వాటిని జరపకుండా పాలకవర్గం ఏకపక్షంగా వ్యవహరించిందనే ఆరోపణలు వచ్చాయి. అలాగే సహకార చట్టం ప్రకారం ప్రతీ ఏడాది సెప్టెంబరు 30 లోగా మహాజన సభను నిర్వహించాల్సి ఉంటుంది. ఇందులో ఆడిట్ నివేదికలు వంటి కీలకమైన వాటికి ఆమోదం పొందాలి. ఇటువంటి వాటితో పాటు, ప్రధానంగా డైరెక్టర్ల పదవులకు ఎన్నికలు జరపకుండా పాలకవర్గం ఉదాశీనవైఖరి అవలంబించదని దాని పరిధిలోని పలువురు పాల ఉత్పత్తిదారుల సంఘాలకు చెందిన అధ్యక్షులు సహకార శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో సహకార శాఖ ఉన్నతాధికారులు ఇబ్రహీంపట్నం సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఎన్ సరస్వతిని విచారణ అధికారిగా నియమించారు. ఈ విచారణలో పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘానికి చట్ట విరుద్ధంగా ఎన్నికలు జరపకుండా పాలకవర్గం నిబంధనలు ఉల్లంఘనకు పాల్పడినట్లు తేల్చారు. ఈ నేపథ్యంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం పాలకవర్గాన్ని రద్దు చేస్తూ రంగారెడ్డి జిల్లా సహకార శాఖ అధికారి ఎన్ ధాత్రిదేవి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మదర్ డెయిరీ చైర్మన్‌తో సహా మొత్తం డైరెక్టర్లు తమ పదవులను కోల్పోయారు.

# 'రైతుబంధు' వేస్తాం.. 24 గంటల ఉచిత కరెంటు ఇస్తాం

## అర్టీసిని నిర్వీర్యం చేసిన గత ప్రభుత్వం
## కార్మికుల సంక్షేమం, సంస్థను పరిరక్షణే ధ్యేయం
## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గత ప్రభుత్వం అర్టీసిని పూర్తిగా నిర్వీర్యం చేసిందని..కార్మికుల సంక్షేమాన్ని, సంస్థను పరిరక్షించడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జిల్లాలోని పార్టీ కార్యాలయంలో అయన సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. కార్మికుల సంక్షేమంతో పాటు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 97 డిపోలు, 42వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతి నిత్యం 45 లక్షల మంది ప్రయాణికులు 35 లక్షల కిలోమీటర్ల మేర అర్టీసి బస్సులు తిరుగు తున్నాయ న్నారు. బిఅర్ ఎస్ మాజీమంత్రి రైతు బంధు ఎప్పుడు వేస్తా రని ప్రశ్నిస్తు న్నారని, వారి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో డిసెంబర్ చివరి వారంలో వేసిందని తాము కూడ అటు ఇటుగా కచ్చితంగా రైతుబంధు రైతుల ఖాతాల్లో వేసి తీరుతా మన్నారు. రాష్ట్రంలోని అర్థిక పరి స్థితిని ప్రజలకు వివరి స్తామన్నారు. రైతు బంధుతో పాటుగా రైతులకు 24 గంటలు కరెంటు ఇచ్చి తీరుతామన్నారు. బీసీ బంధుపై సమీక్ష నిర్వహించి పున: పరిశీలన చేస్తామన్నారు. ప్రగతిభవన్‌కు నేరుగా వచ్చి ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

### అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

**గజ్వేల్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు రోజుల్లోనే రెండు గ్యారంటీలను అమలు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం మంత్రి హోదాలో తొలిసారి గజ్వేల్‌కు వచ్చిన పొన్నం ప్రభాకర్‌ను గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం తూంకుంట నర్సారెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తామని, ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు అందిస్తామన్నారు.

# సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## జమ్ముకశ్మీర్‌లో 370 రద్దు ప్రతిష్టాత్మక నిర్ణయం
## దేశ ప్రజలు ఏకకంఠంతో స్వాగతించారు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటుగా జమ్ముకశ్మీర్ లోనూ సమానమైన అభివృద్ధి జరగాలి, ప్రజలకు హక్కులు, అధికారులుండానేది మోడి సంకల్పంనం అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని, సామాజికంగా, ఆర్థిక పరంగా, మౌలికవసతులు కల్పించి అందరికి న్యాయం జరగాలని అంబేద్కర్ రాసాసి రాజ్యాంగం అమలు కావాలని, బడుగు, బలహీన వర్గాలకు హక్కులుండాలని అన్ని వర్గాలకు దేశంలో ఇతర ప్రాంతాల్లోని ప్రజలు పొందుతున్న హక్కులు వారికి కూడా అందాలని, అన్నింటికి మించి శాంతి సామరస్యాలు వెల్లివిరియాలని, ఉగ్రవాదం కూకటి వేళ్లతో పెకిలించాలనేది మోడి ఆలోచన అన్నారు. శ్రీనగర్ లాల్ చౌక్‌లో త్రివర్ణ పతకాం ఎగరాలంటే పోలీసుల పహార లేకుండా సాధ్యమయ్యేది కాదని, కానీ ఈ రోజు స్వచ్ఛందంగా మన దేశ జెండాలు ఎగురవేస్తున్నారన్నారు. 370 రద్దు తరువాత పాక్ ఉగ్రవాద నెట్ వర్క్ కనుమరుగు అయిందన్నారు. ప్రభుత్వ అధికారులు తిరగాలంటే భయపడే పరిస్థితి నుంచి విదేశీ టూరిస్టులు ఎలాంటి భద్రత లేకుండా తిరుగుతున్నారన్నారు. ఇంతకంటే మంచి మార్పు ఇంకా ఏం కావాలన్నారు. అద్భుతమైన మార్పు జమ్ముకశ్మీర్‌లో కనబడుతుందన్నారు. ఈమార్పును చూసి యావత్ ప్రపంచం నివ్వెరపోతుందన్నారు. మోడి ప్రభుత్వం తీసుకున్న ఈ మార్పుతోనే ఇది సాధ్యమైందన్నారు. రాళ్లు, తుపాకులు పట్టిన కశ్మీర్ యువత చేతుల్లో కంప్యూటర్లు పెట్టి వారిలో మార్పు తీసుకురావాలన్న మోడి సంకల్పానికి సుప్రింకోర్టు సమర్థించడం సంతోషంగా ఉందన్నారు.

రాహుల్‌గాంధీ అత్యంత సన్నిహితుడు కాంగ్రెస్ ఎంపి ధీరజ్‌సాహుకు సంబంధించిన వ్యాపారాలపై ఆదాయపు పన్నుశాఖ అధికారులు చేసిన దాడుల్లో సోమవారం వరకు రూ.351కోట్లు భయటపడ్డాయన్నారు. ఇది దేశ చరిత్రలోనే ఓ సంచలనం అన్నారు. ఇంత పెద్ద ఎత్తున అక్రమ డబ్బు పట్టుబడిన సందర్భాల్లో ఇదే ఎక్కువ అన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు ఆర్థిక సహాయం అందించిన వ్యక్తి సాహు అన్నారు. డబ్బులు లెక్క పెట్టేందుకు మిషన్లు పనిచేయడం లేదన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల కోసం వీటిని పోగేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆదాయపు పన్ను శాఖ అధికారులను తాను అభినందిస్తున్నారన్నారు. సోషల్ మీడియాలో తాను పవన్‌కళ్యాణ్‌ను ఏదో అన్నట్లు తప్పుడు ప్రచారం వస్తుందన్నారు. దీన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. అలాంటి మాటలే జరగలేదని, ఎవరో ఏదో రాసి పెడితే ఎలా అంటూ ప్రశ్నించారు.

# ప్రజావాణిలో స్వీకరించిన వినతులను పరిష్కరిస్తాం

## హానుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

**ప్రభాతవార్త-సుబేదారి:** ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం కోసం వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని సమావేశాపు హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 55 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ వై.వి గణేష్, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సోమవారం హానుమకొండలో నిర్వహించిన ప్రజావాణిలో వినతులను తీసుకుంటున్న కలెక్టర్

# సెంట్రల్ స్కాలర్‌షిప్‌కు అర్హులైన విద్యార్థులు రెన్యువల్‌కు దరఖాస్తు చేసుకోవాలి

## ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నుంచి సెంట్రల్ సెక్టార్ స్కాలర్ షిప్ స్కీమ్ ఆఫ్ నేషనల్ స్కాలర్‌షిప్ ఆఫ్ ద మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రీసోర్స్ డెవలప్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి దరఖాస్తు చేసుకోవ డానికి అర్హులైన విద్యార్థులు తమ దరఖాస్తులను రెన్యూవల్ చేసుకోవాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. ఇందుకు సంబంధించి అర్హులైన విద్యార్థులు రాష్ట్రంలో 9068 మంది ఉన్నారని కేంద్రం తెలిపిందన్నారు. కానీ వారిలో ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంకు సంబంధించి ఇప్పటి వరకు కేవలం 3148 మంది మాత్రమే సెంట్రల్ స్కాలర్‌షిప్ కోసం తమ దరఖాస్తులను రెన్యూవల్ చేసుకున్నారని తెలిపారు. అర్హులైన మిగిలిన విద్యార్థులు ఇప్పటికీ ఎన్ఎస్‌పీ పోర్టల్‌లో తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేసుకోవడానికి కేంద్ర విద్యా శాఖ అవకాశం కల్పించిందని తెలిపారు. కావున అర్హులైన విద్యార్థులు తమ రెన్యూవల్ దరఖాస్తులను అప్‌లోడ్ చేయాలని సూచించారు.

# హామీలను నెరవేర్చని మాజీ సిఎంపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## మాజీ సిఎం కెసిఆర్, మాజీమంత్రి హరీశ్‌రావులపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి హోదాలో భద్రాచలంలో పర్యటించి ఇచ్చిన హామీలు నెరవేర్చని మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావుపై, తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక హామీలు ఇచ్చి భద్రాచలం వాసులను మోసం చేసిన హరీశ్‌రావులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని భద్రాచలం వాసి పూనెం ప్రదీప్‌కుమార్ సోమవారం భద్రాలం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ .. భద్రాచలం శాసనసభ నియోజకవర్గంలోని భద్రాచలం పట్టణానికి మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రి హోదాలో 2016వ సంవత్సరంలో వచ్చి రామాలయ అభివృద్ధికి రూ.100 కోట్లు, అదేవిధంగా 2022వ సంవ త్సరం జూన్ 17వ తేదీన వరదల సమయంలో భద్రాచలంలో ప్రాంతం గోదావరి ముంపుకు గురికాకుండా కరకట్టల నిర్మాణం కోసం ముంపు కాలనీల పునరావాసం కోసం రూ.1000 కోట్లు తక్షణమే ఇస్తామని, వరద ముంపు నుండి భద్రాచలం రామాలయాన్ని, ఈ ప్రాంత ప్రజలను కాపాడుతానని ఇచ్చిన హామీ నెరవేర్చకుండా మోసం చేశాడని అన్నారు.

అదేవిధంగా తెలంగాణ ఉద్యమ సమయంలో భద్రాచలంలో పర్యటించిన ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే భద్రాచలం జిల్లా కేంద్రంగా చేస్తామన్నారు. ఇతర అనేక హామీలు ఇచ్చి ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఈ ప్రాంత గిరిజన, గిరిజనేతరులను అవమానపరిచారని అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా డిసెంబర్ 12, 2014లో హైద్రాబాద్‌లో జరిగిన గిరిజన దస్సులో అప్పటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతి పేద గిరిజన కుటుంబానికి మూడు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వడం జరుగుతుందని, 12 శాతం రిజర్వేషన్‌లను గిరిజనులకు అమలు చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మా ఆదివాసీ బిడ్డలను, ఆదివాసీనైన నన్ను, మా సమాజాన్ని అవమానపరిచాడని ఆవేదన చెందారు.

భద్రాచలం ప్రాంత గిరిజన, గిరిజనేతర ప్రజలను, శ్రీసీతారామచంద్రస్వామి వారిని మోసం చేసి ఇచ్చిన హామీలను నెరవేర్చని వీరిపై తక్షణమే అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# అడివి శేష్ జి2 కోసం..

అడివి శేష్ జి2 ఫస్ట్‌లుక్ విడుదలైనప్పటినుంచి ఈచిత్రంపై అంచనాలు పెరిగాయి.సినిమా స్కేల్ మరింత పెద్దదిగా కన్పిస్తోంది.బనితా సందు హీరోయిన్‌గా నటిస్తోంది. యాక్షన్ స్పై థ్రిల్లం ్ఇపుడు సెట్స్ పైకివెళ్లింది.జి2 షూటింగ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. మొదటి దశ నుంచి



అంతర్జాతీయ స్థాయిలో ఈసినిమా రూపొందుతోంది. ఈసినిమా షూటింగ్ కోసం హైదరాబాద్‌లో 5 అంతస్థుల లావిష్ గ్రాస్‌సెట్‌ను నిర్మించారు.. క్రిస్ప్ సూట్ ధరించిన అడివి శేష్ అందరినీ ఆకట్టుకున్నారు. జి2 స్పై థ్రిల్లర్ ..ఇది సక్సెస్‌ఫుల్ గూఢచారిఫ్రాంచైజీలో నెక్స్ట్‌లెవల్ లో దేశం కోసం పోరాడటానికిఇండియా వెలుపల మిషన్‌లో ఉన్న గూఢచారి కథగాతెలిపారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ,అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ , ఎకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై టిజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు.

# తెలుగులో గ్యాప్ తీసుకోలేదు: హీరో వైభవ్

యువ హీరో,సీనియర్ దర్శకుడు కోదండరామిరెడ్డి తనయుడు వైభవ్ నటించిన తాజా చిత్రం ఆలంబన . ఆయన నరసన పార్వతినాయర్ హీరోయిన్‌గా నటించారు.మురళిశర్మ కీలక పాత్ర పోషించారు.. పారి కె.విజయ్ దర్శకత్వం వహించారు. కోటపాటి జె.రాజేష్ సమర్పణలో కేజీఆర్ స్టూడియోస్, కౌస్తుర్‌ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు నిర్మిస్తున్నాయి. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈసినిమాను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తుంది. డిసెంబర్ 15న తెలుగు ,తమిళ



భాషల్లో సినిమాను విడుదల చేయనున్నారు. ఈసందర్భంగా సోమవారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఏర్పాటు చేశారు. హీరో వైభవ్ మాట్లాడారు. నాకు చాలా పెద్ద సినిమా అన్నారు. ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనానదరు. తెలుగులో మహేశ్వర్‌రెడ్డిగారు విడుదలచేస్తున్నారన్నారు. ఇపుడు ఓటిటి సినిమా థియేటర్ సినిమా అని అందరూ మనకు చెబుతున్నారని అనానదరు. అందరితో యాక్ట్‌చేయటం సంతోషంగా ఉందన్నారు.దర్శకుడు పారి కె.విజయ్ మాట్లాడుతూ, నా తొలిచిత్రమన్నారు. తమిళంతోపాటు తెలుగులో కూడ విడుదల అవటంచాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సినిమా పెద్దవిజయం సాధిస్తుందనే నమ్మకంతో ఉన్నామన్నారు. కార్యక్రమంలో పార్వతినాయర్ ,గంగ ఎంటర్‌టైన్‌మెంట్ అధినేత మహేశ్వర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.

# పెద్ద విజయం సాధించాలి: అనిల్ రావిపూడి

బిగ్‌బాస్ ఫేం సోహెల్ టైటిల్‌రోల్‌లో శ్రీ కోనేటి దర్శకత్వంలో గ్లోబల్‌ఫిలిమ్స్, కథ వేరుంటాది బ్యానర్లపై ఎడి పాషా నిర్మిస్తున్న చిత్రం బూట్ కట్ బాలరాజు .. మేఘలేఖ, సునీల్, సిరిహన్మంత్, ఇంద్రజ నటిస్తున్నారు. .ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సోమవారం బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి బూట్‌కట్ బాలరాజు టీజర్‌ను విడుదల చేశారు. ఫ్యామిలీ, ఫ్రెండ్స్, లవ్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది. బూట్ కట్ బాలరాజు పాత్రలో సోహెల్ హైలీ ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్నారు. సునీల్‌తో పాటు ముక్కు అవినాష్, సద్దాం పాత్రలు



వినోదాన్ని పంచాయి.. మేఘలేఖ, ఇంద్రజ పాత్రల ప్రెజెన్స్ అలరించింది . నేపథ్య సంగీతం వినోదాన్ని రెట్టింపు చేసింది. అనిల్ రావిపూడి మాట్లాడుతూ, టీంకు బెస్ట్ విషెస్ అనిఅన్నారు. ఈచిత్రం హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో సోహెల్, బెక్కం వేణు గోపాల్, దర్శకుడు శ్రీ కోనేటి, నిర్మాత పాషా, ఇంద్రజ, మేఘలేఖ తదితరులు మాట్లాడారు.



## బర్త్‌డే బేబీ

ఆకట్టుకునే అందం, నటనతో తెలుగు ప్రేక్షకుల్లోమంచి పేరు తెచ్చుకున్న హీరోయిన్ నభానటేష్.. నన్ను దోచుకుందువటే.. ఇస్మార్ట్ శంకర్ , సోలో బ్రతుకే సోబెటర్., డిస్కోరాజా, అల్లుడు అదుర్స్ ..మాస్ట్రో వంటి చిత్రాల్లో విభిన్నమైన క్యారెక్టర్స్‌తో నటించి ఆకట్టుకుంది.. సినిమాల బాక్సాఫీసు రిజల్ట్‌తో సంబంధం లేకుండా హీరోయిన్‌గా క్రేజ్ తెచ్చుకుంది.. సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉండే నభానటేష్ ఎప్పటికపుడు ఫొటో షూట్స్ చేస్తూ ఫాలోవర్స్‌ను ఇంప్రెస్ చేస్తుంటుంది. భుజం గాయం కారణంగా సినిమాల నుంచి చిన్న బ్రేక్ తీసుకుంది.. త్వరలో ఆమె కొన్ని ఎగ్జయిటింగ్ ప్రాజెక్ట్సు అనౌన్స్ చేయబోతుంది.. తాజాగా నభానటేష్ బర్త్‌డే.. సోషల్‌మీడియాలో నభాకు విషెస్ చెబుతూ ఫాలోవర్స్ పోస్టులు చేస్తున్నారు. ఆమె మళ్లీ తెలుగు తెరపై సందడి చేయాలని వారంతా కోరుకుంటున్నారు.

# 'డంకీ' నుంచి 'ఓ మాహీ' ప్రమోషనల్ సాంగ్

బాలీవుడ్ బాద్షా షారూక్‌ఖాన్ , రాజ్‌కుమార్‌హిరాని కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం డంకీ. ప్రపంచవ్యాప్తంగా ఈమూవీ డిసెంబర్ 21న భారీస్థాయిలో విడుదల కానుంది.. ఇప్పటికే డంకీ నుంచి డ్రాప్1లో విడుదలైన వీడియో,డంకీడ్రాప్2లో విడుదలైన లుట్ పుట్ గయా. పాట, డంకీ డ్రాప్3లో విడుదలైన నికలే ది కబీ హమ్‌ఘర్ సి..పాట ..డంకీ డ్రాప్4లో విడుదలైన



ట్రైలర్‌తో సినిమాపై హైఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి.. రోజురోజుకీ ఈ అంచనాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి.తాజాగా ఈచిత్రం మేకర్స్ డంకీ డ్రాప్ 5 అం టూ ..ఓ మాహీ..అనేప్రమోషనల్ వీడియో సాంగ్ విడుదల చేస్తున్నారు. ముందుగా ఈపాటకు సంబంధించిన గ్లింప్స్‌ను విడుదలచేశారు. రీసెంట్‌గా షారూక్‌తన అభిమానులు, నెటిజన్స్‌తో సెషన్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఓ మాహీ ..సాంగ్ తనకెంతో ఇష్టమని చెప్పటంతో అభిమానులు ,ప్రేక్షకులు ఈ పాట కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. డంకీ చిత్రంలో టాలెం టెడ్ ఆర్టిస్టులు ప్రేక్షకులను మెప్పించ టానికి సిద్ధమవుతున్నారు. బోమన్ ఇరాని, తాప్సీ పన్ను, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్, అనీల్ గ్రోవర్ సహా బాలీవుడ్ బాద్‌షా షారూక్ ప్రేక్షకుల హృదయాలను దోచుకోనున్నారు. ఏ జియో స్టూడియోస్ , రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ,రాజ్‌కుమార్ హిరాణి ఫిల్మ్సు బ్యానర్స్ సమర్పణలో రాజ్‌కుమార్ హిరాణి, గౌరీఖాన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రం క్రిస్మస్ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున డిసెంబర్ 21న విడుదల కానుంది.

# 'సైంధవ్' నుంచి మరోపాట రిలీజ్

విక్టరీ వెంకటేష్ మైల్‌స్టోన్ 75వ చిత్రం సైంధవ్... ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. శైలేష్ కొలను దర్శకత్వం వహించారు. ఈచిత్రం ప్రతి అప్‌డేట్ కోసం యూనిట్ ఒక ఈవెంట్ నిర్వహించింది.. ఇప్పటికే టీజర్, సాంగ్ విడుదల చేశారు. సోమవారం వీవీఐటి కాలేజీలో విద్యార్థుల సమక్షలో సినిమా సెకండ్ సింగిల్‌ను విడుదల చేశారు.సెన్సేషనల్ కంపోజర్ సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు. వెంకటేష్ , శ్రద్ధా శ్రీనాధ్ మధ్య సాగే సంభాషణలతో పాట ప్రారంభం అవుతుంది.. ఆమె అతని భార్య కాదు కానీ.. కుటుంబ సభ్యురాలిగా ఉండాలను



కుంటుంది. సారా పోషించిన వెంకీ కుమార్తె పాత్రతోపాటు ఇద్దరి చూడచక్కని ప్రయాణాన్ని ఆకట్టుకుంది. జ్వరం ఉన్నపుడు పాప వెంకటేష్‌ను చూసుకోవటం, తల్లి కామల్‌లో శ్రద్ధ సంతకం చేయటం,వెంకీ తన కుమార్తెను ఉత్సాహపరిచేందుకు పాఠశాల వార్షిక వేడకలో హాజరుకావటం వంటి సన్నివేశాలతో ఈపాట మనసుని హత్తుకుంది. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ పతకంపై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. సైంధవ్ చిత్రం వచ్చే ఏడాది జనవరి 13న అన్ని దక్షిణ భాషలు, హిందీలో విడుదల కానుంది.

# 'ఆపరేషన్ వాలెంటైన్' రిలీజ్ డేట్

మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్..హిందీల అరంగేట్రం చేస్తున్న చిత్రం ఆపరేషన్ వాలెంటైన్..సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్‌లో ఒక విజువల్‌వండర్‌గా ఉండబోతుందని తెలిపారు.. యదార్థ సంఘటన స్ఫూర్తితో రూపొందుతున్న ఈచిత్రంలో వరుణ్‌తేజ్ ఇండియన్ ఎయిర్ పైలట్‌గా కన్పించనునానదరు. రాడార్ ఆఫీసర్‌గా మానుషి చిల్లార్ నటిస్తున్నారు., ఇది తెలుగు చిత్రపరిశ్రమలో ఎయిర్‌ఫోర్స్ పై తొలిచిత్రమని తెలుస్తోంది. సినీ ప్రేక్షకులకు గొప్ప సినిమా అనుభూతిని కల్పిస్తామని నిర్మాతలు ఇటీవల ఈచిత్రాన్ని వాయిదా వేస్తున్నట్టు తెలిపారు. ఇపుడు మోషన్ టీజర్‌తో సినిమా రిలీజ్‌డేట్‌ను అనౌన్స్ చేశారు. ఆపరేషన్ వాలెంటైన్ ..వచ్చే ఏడాది ఫిబ్రవరి 16న విడుదల చేస్తున్నట్టు పేర్కొన్నారు. వరుణ్‌తేజ్, మానుషి చిల్లర్ అతిపెద్ద వైమానిక దాడుల్లో ఒకదానికి సిద్ధమవుతున్నందున అద్భుతమైన మోషన్‌టీజర్ ఆపరేషన్ వాలెంటైన్ ప్రపంచం గురించి ఒక గ్లింప్స్‌గా ప్రజెంట్‌చేస్తోంది. నిజమైన



సంఘటనల నుంచి ప్రేరణ పొందిన ఆపరేషన్ వాలెంటైన్ ..దేశభక్తి, ఎడ్జ్ ఆఫ్ ది సీట్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందన్నారు .మన వైమానిక దళవీరుల అసమానమైన ధైర్యసాహసాలను ,దేశాన్ని రక్షించటంలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లను చూపనుంది. ఈచిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ , రినైసన్స్ పిక్చర్స్ సందీప్ ముద్దా నిర్మించారు. నందకుమార్ అబ్బినేని ,గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ సహనిర్మాతలు. ఈచిత్రం తెలుగు ,హిందీ భాషల్లో విడుదల కానుంది

# సిద్ధు జొన్నలగడ్డ కొత్త చిత్రం

స్టార్ బాయ్ సిద్ధ జొన్నలగడ్డ మల్టీటాలెంటెడ్ అన్న సంగతి తెలిసిందే.. హీరోగా, స్క్రీన్ రైటర్‌గా, కోఎడిటర్‌గా, క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా పలు విభాగాల్లో తన సత్తాను చాటుకుంటూ ఉన్నారు. డీజె టిల్లు చిత్రంతో తిరుగులేని బ్లాక్‌బస్టర్ తన ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం ఆయన ఎంతో సెలెక్టివ్‌గా సినిమా కథలను ఎంచుకుంటున్నారు .తాజాగా ఈ హీరో బొమ్మరిల్లు భాస్కర్‌తో చేతలు కలిపారు. .ఈమూవీని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్



నిర్మిస్తున్నారు .ప్రస్తుతం ఈచిత్రానికి వర్కింగ్ టైటిల్‌గా ఎస్వీసిసి 37 అని ఫిక్స్ చేశారు. రీసెంట్‌గా ఈసినిమా పూజా కార్యక్రమాలు జరిగిన సంగతి తెలిసిందే.. సోమవార ఈమూవీ షూటింగ్ ప్రారంభం కానుందని ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. ఈపోస్టర్‌లో బొమ్మరిల్లు భాస్కర్, నిర్మాత ప్రసాద్, హీరో సిద్ధు జొన్నలగడ్డ కన్పించారు. మోస్ట్ ఎలిజబుల్ బ్యాచ్‌లర్ వంటి సూపర్‌హిట్‌తో బొమ్మరిల్లు భాస్కర్ మళ్లీ అందరినీ ఆకట్టుకున్నారు. అలాంటి డైరెక్టర్‌తో యూత్ సెన్సేషన్ సిద్దు జొన్నలగడ్డ సినిమా చేస్తున్నాడని తెలియటంతోనే అంచనాలు పెరిగాయి.. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతునన ఈచిత్రం కచ్చితంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని భావిస్తున్నారు.త్వరలో మరిన్ని వివరాలను తెలియజేయనున్నారు.

# 'హాయ్ నాన్న' టీంకు అభినందన

నాని హీరోగా నటించిన తాజా చిత్రం హాయ్‌నాన్న.. అన్నివైపుల నుంచి ప్రశంసలు అందుకుంటోంది.. ఇలాంటి అద్భుతమైన డ్రామాతో వచ్చినందుకు చాలామంది ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఈచిత్రం టీంకు అభినందనలు తెలపుతూ మెసేజ్ పెట్టారు. హాయ్‌నాన్న టీంకు అభినందనలు.. ఎంతో మధురమైన చిత్రమన్నారు. నిజంగా మనసుని హత్తుకుందని తెలిపారు. నానిగారు అద్భుతమైన నటన కనబరిచారని అన్నారు. ఇలాంటి మంచి కథను చేసేందుకు చాలా గౌరవంగా ఉందన్నారు. డియర్ మృణాల్ మీస్వీట్‌నెస్ తెరపై వెంటాడుతోందని పేర్కొన్నారు. మీలాగే అందంగా ఉందన్నారు. ఇలాంటి స్వీట్ మూవీని ప్రేక్షకులకు అందించిన నిర్మాతలకు అభినందనలు అనితెలిపారు.





# సినీతారల సందడి



హైదరాబాద్ లయన్ కిరణ్ ఆధ్వర్యంలో ఇంద్రలోక్ థీమ్‌తో కూడిన కె.పార్టీ ఫ్యాషన్‌షో ఈవెంట్ అబ్బురపరిచింది. తారామతి బాలాదరి లయన్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంద్రలోక్ థీమ్‌త కెపార్టీ ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. ఏటా లయన్ కిరణ్ తన బర్త్‌డే సందర్భంగా నిర్వహించే కెపార్టీ ప్రత్యేక థీమ్‌లతో నిర్వహిస్తూ ఉంటారు. .ఇపుడు ఇంద్రలోక్ థీమ్‌తో నిర్వహించిన కెపార్టీ ఫ్యాషన్ షోలో సెలబ్రిటీలు,పొలిటీషియన్స్ ,బిజినెస్ మాన్స్, చాలా సరదాగా ఎంజాయ్ చేశారు. సుచిరిండియా సిఇఒ లయన్ కిరణ్ హోస్ట్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో నటుడు సాయికుమార్, అనూప్ రూబెన్స్, ఆర్పీ పట్నాయక్, బిగ్‌బాస్ ,అశ్విని, సరయు, మిత్రశర్మ, ఖయ్యూమ్, సోహైల్, కనిష్క, భూపాల్,మధునందన్, శివారెడ్డి, ఇంటర్నేషనల్ మోడల్స్ ఫ్యాషన్‌తో, రాజకీయ,వ్యాపార ప్రముఖులు, తెలుగు ఇండస్ట్రీకి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన పూల టీలు



రంగు రంగుల చూడచక్కని పూలు కనువిందు చేయడంతోపాటు మనసునూ ఆనందంతో నింపేస్తాయి. అంతేకాదు వాటితో తయారుచేసే వివిధ రకాల టీలు చక్కని ఆరోగ్యాన్నీ అందిస్తాయి. మరెందుకాలస్యం మనమూ ప్రయత్నిద్దామా..

**గులాబీ టీ..** కావాల్సినవి : ఎండిన గులాబీలు-మూడు, గులాబీనీరు-టీస్పూన్, తేనె-రెండు టేబుల్‌స్పూన్లు, నిమ్మరసం- అర టీస్పూన్, నీళ్లు-లీటర్, గ్రీన్‌టీబ్యాగ్‌లు రెండు.

**తయారీ:** పావు లీటరు నీటిని బాగా మరిగించి గులాబీరేకలు, నిమ్మరసం వేయాలి. దీన్ని స్టవ్ మీద నుంచి దించి ఎనిమిది నుంచి పది గంటలపాటు పక్కన పెట్టేయాలి. ఇలా చేయడం వల్ల గులాబీరేకలు పూర్తిగా నానిపోతాయి. తర్వాత వాటిని వడకట్టేయాలి. దీంట్లో టీ బ్యాగులు వేసి మరిగించాలి. ఐదు నిమిషాల తర్వాత వాటిని తీసి తేనె, గులాబీనీరు వేసి బాగా కలపాలి. పాలతో కూడా దీన్ని తయారు చేయొచ్చు.

దీంట్లో ఎక్కువగా ఉండే విటమిన్-సి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. తరచూ దగ్గూ, జలుబు బారినపడకుండా చేస్తుంది. ఇన్‌ఫెక్షన్లతో పోరాడుతుంది.



**శంఖుపుష్పాలతో....** కావాల్సినవి : శంఖుపుష్పాల రేకలు- అర కప్పు, తేనె-టేబుల్ స్పూన్, నిమ్మచెక్క-ఒకటి, నీళ్లు-రెండు కప్పులు.

**తయారీ :** నీళ్లను మరిగించి అందులో శంఖుపుష్పాల రేకలను వేయాలి. తక్కువమంట మీద కాసేపు మరిగిస్తే రంగు దిగుతుంది. ఈ నీళ్లలో తేనె కలిపితే తేనీరు సిద్ధం అవుతుంది. తర్వాత నిమ్మరసం పిండుకుని వేడిగా తాగేయాలి. అలాగే కొబ్బరినీళ్ళ, ఐస్‌క్యూబ్స్ వేసి దీన్ని చల్లగానూ తయారుచేసుకుని తాగొచ్చు. ఆందోళన, ఒత్తిడిని నియంత్రించి మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. శక్తిస్థాయిలను పెంచుతుంది. మెదడు చురుగ్గా పనిచేసేలా చేస్తుంది.



**గోంగూరపూలతో...**

కావాల్సినవి : ఎండిన గోంగూరపూలు-ఆరు, నీళ్లు-రెండు కప్పులు, తేనె-రెండు టేబుల్‌స్పూన్లు.

**తయారీ :** నీళ్లను బాగా మరిగించి దాంట్లో గోంగూరపూల రేకలను వేయాలి. స్టవ్ ఆపేసి గిన్నె మీద మూతపెట్టి ఐదు నిమిషాలపాటు అలాగే వదిలేయాలి. అప్పుడు పూలలోని సారమతా నీళ్లలోకి దిగుతుంది. చివరగా తేనె కలిపితే సరిపోతుంది. వీటిలో విటమిన్-ఎ, సి, ఇనుము, జింక్, కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిలోని పోషకాలు అంతర్గత వాపులను నియంత్రిస్తాయి. ఇవే కాక నీలంపూలతో నీలం టీ తయారుచేస్తారు. ❑



# ఒంటరి పెద్దల జీవితాల్లో వెలుగులు..



**ఓ టీనేజీ పిల్లాడు డబ్బుల కోసం తెలియని వ్యక్తిని అత్యంత కిరాతకంగా చంపడమే కాదు.. ఆపై మృతదేశం ముందు డ్యాన్స్ చేస్తూ పైశాచికంగా ప్రవర్తించాడు. ఢిల్లీలోనే కాదు.. చిన్న కారణాలకే తోటివారిపై దాడికి దిగుతున్న ఉదంతాలను చూస్తున్నాం. ఈ టీనేజింగ్‌లు, వేధింపులు సరేసరి. ఇలాంటివారికి సరైన దిశను చూపిస్తున్నారు. మాకేమీ చేతకాదంటూ నిరాశలోకి కుంగిపోతున్న మహిళలు.. ఒంటరితనంతో బాధపడే పెద్దల జీవితాల్లో ఆనందాన్ని నింపుతున్నారు. చిన్మయి తమ్మారెడ్డి. అందుకే సామాన్యాలే కాదు.. సెలబ్రిటిలూ తనను ఆశ్రయిస్తున్నారు.**

సమస్యను చూసి బాధపడుతూ కూర్చోను. దాని పరిష్కారం కోసం వెతుకుతూ నన్ను నేను ఆనందంగా ఉంచుకుంటా. చిన్నప్పటి నుంచీ ఇదే తత్వం. చుట్టూ ఉన్నవాళ్లు బాధపడుతున్నా తట్టుకోలేను. స్కూల్లో ఉన్నప్పుడు స్నేహతురాళ్లతో కలిసి మురికివాడలకు వెళ్లి పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతలపై అవగాహన కల్పించేవాళ్లం. ఇలా చేయమని నాకెవరూ చెప్పలేదు. ఇదంతా నాన్న ప్రభావం. నాన్న బాలగంగాధర్ నిజామాబాద్‌లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో పనిచేసేవారు. ఎవరికి సాయం కావాలన్నా కాదనకుండా చేసేవారు. అమ్మ రాణి. స్వస్థలం కృష్ణాజిల్లా అయినా నేను పుట్టి పెరిగింది రుద్రూర్‌లో.

**దారి మార్చుకుని...** నాకు ఫ్యాషన్ డిజైనింగ్ చేయాని ఉండేది. కానీ ఎదుటివారి ఆనందం మరింత సంతృప్తినివ్వడం గమనించి దారి మార్చుకున్నా. బిఎ సైకాలజీ, ఎమోషనల్ ఇంటెలిజెన్స్, లైఫ్ కోచ్ కోర్సులు చేశా. అమెరికా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్‌నీ అందుకున్నా. కౌన్సెలింగ్ సైకాజలిస్ట్‌గా హైదరాబాద్‌లో స్థిరపడ్డా. 13 ఏళ్ల ఆపై వయసు వారికి కౌన్సెలింగ్ చేస్తా. అమ్మాయిల్ని ఏడిపించడం, దాడి, వెంటపడటం చేసిన టీనేజర్లకు షీటీమ్ 'భరోసా'తో కలిసికౌన్సెలింగ్ ఇచ్చా. వీళ్లలో సానుకూలత నింపి, తిరిగి ఆ మార్గంలోకి వెళ్లకుండా చూశా. నిజానికి వీళ్ల సమయం గడపకపోవడం, మొబైళ్లిచ్చి ఊరుకోవడం, బలవంతంగా తమ ఇష్టాలను రుద్దడం.. చేస్తుంటారు. తీరా వాళ్ల కోరుకున్నట్లుగా సాధించలేకపోతే తిడుతుంటారు. దీంతో ఆ పిల్లల్లోఆత్మవిశ్వాసం దెబ్బతిని దేనికీ పనికిరామన్న స్థితిలోకి వెళ్లిపోతారు. ఫలితమే తీవ్ర నిర్ణయాలు తీసుకోవడం వగైరా. నేను లైఫ్‌కోచ్, మోటివేషనల్ స్పీకర్‌ని కూడా, యువత ఈ స్థితి వరకూ రాకుండా చేయాలని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలకు వెళ్లి వారితో ఈ చర్యల వల్ల కలిగే నష్టాలు చెప్పడమే కాదు ప్రేరణనీ నింపుతున్నా స్పెషల్ ఒలింపిక్ భారత్‌తో కలిసి మానసిక సమస్యలున్న పిల్లల కోసం పనిచేస్తున్నా. ఇవేకాదు కార్పొరేట్ సంస్థల ఉద్యోగులు, టీచర్లు ప్రొఫెసర్లకు మోటివేషనల్ స్పీచ్‌లిస్తుంటా. పదిహేను వేలమంది పోలీసులతోనూ కలిసి పనిచేస్తున్నా.

**పెద్దవాళ్లయినా ...** ఇల్లు, పిల్లల కోసం కెరియర్‌ని పక్కన పెట్టేస్తారు. వాళ్లే లోకంగా బతికేస్తారు. తీరా చదువు కోసమని వాళ్ల దూరప్రాంతాలకు వెళ్లగానే 'నా అస్తిత్వమేం'టన్న సందిగ్ధంలోకి వెళ్లిపోతారు. ఎంతో అనుభవమున్న పెద్దవాళ్లూ పలకరించేవారు లేక కుంగిపోతుంటారు. వీళ్లకోసం 'రీ డిస్కవరీ, రీఇన్వెంట్' సెషన్లు నిర్వహిస్తుంటా. ఇప్పటివరకూ వేలమందికి కౌన్సెలింగ్ ఇచ్చా. అయితే వాళ్ల ఇబ్బందిని దగ్గరుండి చూస్తా కదా.. నా కారణంగా వాళ్ల జీవితాల్లో మార్పు రావడం చూస్తే చాలా సంతృప్తి. అందుకే పెళ్లి కూడ చేసుకోలేదు. నేనెప్పుడూ సలహాలు ఆలోచించి పెట్టుకోను. వాళ్లతో మాట్లాడి, సమస్య తెలుసుకున్నాక.. దానినుంచి బయటపడటానికి నాకు తోచిన, సులువైన మార్గాన్నే సూచిస్తా. కాబట్టే ఇంతమందితో కలిసి పనిచేసే అవకాశమొచ్చింది. సెలబ్రిటీలకూ కౌన్సెలింగ్ ఇస్తున్నా. హిందీ నటి మనీషా కోయిరాలా తన జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. క్యాన్సర్ బారిన పడ్డాక తెలిసిన వారి ద్వారా నన్ను సంప్రదించారు. ఆవిడకు పదేళ్లుగా కౌన్సెలర్‌గా ఉన్నా. ఈ క్రమంలో అందుకున్న పురస్కారాలూ ఎన్నో. ఆడవాళ్లు బలహీనుత అనుకుంటారు. ఒక బిడ్డని భూమిమీదకు తీసుకురావడానికి ఎంత నొప్పిని భరిస్తారు? దానిముందు ఏ సమస్య అయినా చిన్నదే. పోల్చుకోవడం, నెగెటివ్ ఆలోచనలు పక్కన పెట్టి మీకోసం మీరు ఆలోచించడం, నచ్చింది చేయడం ప్రారంభించండి. అప్పుడే ఆనందంగా సాగగలరు. ❑

# అలకలు మంచికేనట..



దంపతుల మధ్యచిన్నా, పెద్దా గొడవలు చాలానే వస్తుంటాయి. అందుకు పెద్ద పెద్ద కారణాలే అక్కర్లేదు. అవి ఎప్పుడైనా, ఎందువల్లైనా రావొచ్చు. అయితే, వాటి వల్ల మీ భాగస్వామి గురించి తెలియని కొత్త విషయాలను మీరు తెలుసుకోవచ్చు. తిరిగి వాటిని పునరావృత్తం కాకుండా చూసుకుని మీ బంధాన్ని బలపరుచుకోవచ్చు.

❖ తగాదా జరిగిన ప్రతిసారీ కొంతమంది విడిపోవాలనుకుంటారు. కానీ, ఒక్కోసారి ఈ గొడవల వల్ల ఒకరిపై ఒకరికి ఉన్న ప్రేమ బయట పడుతుంది. అది మరింతగా పెరుగుతుంది. నిజానికి బాధని గుండెల్లో పెట్టుకుని ఒంటరిగా కుమిలిపోయే కంటే.. దాన్ని వెళ్లగక్కేస్తే ఆ సమస్యకు త్వరగా పరిష్కారం లభిస్తుంది. దాంతో ఇరువురి మధ్య మరింత నమ్మకం ఏర్పడుతుంది.

❖ గొడవల వల్ల లాభాలున్నాయి కదాని ప్రతిసారీ కయ్యానికి కాలు దువ్వకూడదండోయ్! తగాదాలనేవి అనుకోకుండా వచ్చినప్పుడు వాటిని వీలైనంత సామరస్యంగా పరిష్కరించుకోవాడానికే ప్రయత్నించాలి. అప్పుడు మాత్రమే దాంపత్య జీవితం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతుంది. వీలైనంత వరకు గొడవలకి వివాహ బంధంలో చోటు ఇవ్వకూడదు. అప్పుడు మాత్రమే భార్యభర్త అనుబంధం సాఫల్యం అవుతుంది. ❑

# టిఫిన్ మానేస్తే ..

కొంతమంది అమ్మాయి లు బరువు తగ్గాలనుకొని అల్పాహారాన్ని మానివేస్తారు. తగ్గలేరు సరికదా నీరసం, నిస్సత్తువ తోడవుతాయి. జుట్టు రాలడం మొదలైంది. ఉదయం ఆరోగ్య పరంగా పలు ప్రయోజనాలను అందించే అల్పాహారాన్ని మానేయడం సరైనది కాదంటున్నారు నిపుణులు.


**జీవక్రియలు.** శరీరానికి దాదాపు 12 గంటల విరామం తర్వాత అందించే అల్పాహారం జీవక్రియలను సక్రమంగా జరిగేలా చేస్తుంది. ఈ విరామాన్ని పెంచినా లేదా పూర్తి దాటవేసినా కూడా జీవక్రియల వేగం క్రమేపీ మందగిస్తుంది. కెలోరీలను ఖర్చు చేసే శక్తిని నెమ్మదిగా శరీరం కోల్పోతుంది. దాంతో కొవ్వు పెరుగుతుంది. అల్పాహారాన్ని తీసుకోనివారిలో కన్నా తీసుకున్నవారిలో జీవక్రియల వేగం అధికంగా ఉన్నట్లు పలు అధ్యయనాలు కూడా తేల్చాయి. శరీరంలోని చక్కెర స్థాయులను అల్పాహారం సమన్వయం చేస్తుంది. లేదంటే మైగ్రేన్ సమస్య, రక్తపోటు వంటివి వచ్చే ప్రమాదమూ ఉంది.



**శిరోజాలపై..** పలు రకాల అనారోగ్యాలకు కారణమయ్యే అల్పాహారం దాటవేత కురులనూ ప్రభావితం చేస్తుంది. ప్రొటీన్ల శాతం తగ్గడంతో శరీరంలోని కెరొటిన్ స్థాయుల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. దీంతో శిరోజాల పెరుగుదలకు ఆటంకం ఏర్పడుతుంది. దీంతో జుట్టు రాలుతుంది. ఒత్తైన జుట్టు కావాలంటే ప్రొటీన్లను ఉదయం ఆహారంలో అధిక మొత్తంలో తీసుకోవడం తప్పని సరి. అల్పాహారం తీసుకోకపోవడంతో కొవ్వు స్థాయులు పెరిగి అధికబరువు సమస్య దరిచేరుతుంది. లండన్ క్యాన్సర్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ప్రకటించిన నివేదిక ప్రకారం. ఈ సమస్య క్యాన్సర్‌కు కారణమవచ్చు. అలాకాకుండా ఉండాలంటే పోషకవిలువలున్న అల్పాహారాన్ని తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. ❑

# మీది జిడ్డు చర్మమా ?

జిడ్డు చర్మంతో బాధపడే అమ్మాయిలు చాలామందే ఉంటారు. ఈ చర్మతత్వం మొటిమలు, మచ్చలకు కారణమవుతుంది. అందుకే కొన్ని ఇంటి చిట్కాలతో జిడ్డుదనాన్ని దూరం చేసు కోవచ్చంటున్నారు నిపుణులు.



▸ పాలను ముఖానికి అప్లై చేసుకొని పావుగంటయ్యాక గడిగేసుకోవాలి. తద్వారా చర్మంపై జిడ్డుదనం తొలగుతుంది. జిడ్డుకు కారణమయ్యే సీబమ్ ఉత్పత్తి కూడా అదుపులోకొస్తుంది.

▸ తేనెతోనూ ముఖంపై జిడ్డుదనాన్ని తొలగించచ్చు. ఇందుకోసం తేనెను ముఖానికి పూతలా పూసుకోవాలి. 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఫలితం ఉంటుంది.

▸ ముఖాన్ని శుభ్రపరుచుకునే నీళ్లలో నిమ్మరసం కలుపుకొన్నా, నిమ్మరసంతో తయారుచేసిన ఐష్‌క్యూబ్‌లతో ముఖాన్ని రుద్దుకున్నా చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.

▸ గుడ్డులోని తెల్లసొన, ద్రాక్షరసం, నిమ్మరసం.. ఈ మూడింటినీ కొద్ది మొత్తాల్లో తీసుకొని మిశ్రమంగా చేసుకోఎవాల. దీన్ని ముఖానికి పూసుకొని పావుగంట తర్వాత కడగేసుకోవాలి. నిమ్మరసం సహజసిద్ధమైన కేన్సర్‌గా పనిచేస్తుంది. గడ్డులోని తెల్లసొన చర్మం బిగుతుగా మారడానికి, ద్రాక్షరసం చర్మం మృదువుగా మారడానికి ఉపకరిస్తాయి.

▸ సాధారణంగా ఆయిలీ స్కిన్ ఉన్నవారు ఎక్కువసార్లు ముఖం కడుక్కుంటూ ఉంటారు. ఇది మంచిది కాదు. ఎందుకంటే ఈ క్రమంలో పదే పదే సోప్ లేదా ఫేస్‌వాష్ వాడతే.. వాటిలో ఉండే రసాయనాలు చర్మాన్ని పొడిబారేలా చేస్తాయి. కాబట్టి సాధారణ నీటితో రోజుకు రెండు లేదా మూడుసార్ల ముఖం శుభ్రం చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

▸ నీళ్లలో చెంచా ఉప్పు కలిపి ఒక స్ప్రే బాటిల్‌లో పోసుకుని దగ్గర పెట్టుకోండి. రోజులో ఒకటి లేదా రెండుసార్లు ఆ నీటిని ముఖం మీద స్ప్రే చేసుకుని ముఖం అంతా సమానంగా పరచాలి. కాసేపు అలాగే ఆరనివ్వాలి. దీనివల్ల కూడా జిడ్డుదనం క్రమంగా తగ్గుముఖం పడుతుంది. ❑

# చిన్న బొజ్జలో ఇబ్బందా ?

చంటి పిల్లల్లో తరచూ ఎదురయ్యే సమస్య మలబద్ధకం. పిల్లలు చురుగ్గా ఉంటే మనకే బాధా ఉండదు. కానీ ఇలాంటి సమస్యలు ఎదురవ్వగానే కంగారు పడి డాక్టర్ దగ్గరికి పరుగు పెడతాం. అలా చేయడం మంచిదే అయినా, ఈ చిట్కాలు పాటించి చూడండి. ఫలితం ఉంటుంది.

❖ వర్కోట్లు చేయించాలి. ఇదేంటి అంత చిన్నపిల్లలకి వ్యాయామాలేంటి అనుకుంటున్నారా? ఇది తేలిక పాటి వ్యాయామం. బుజ్జాయిని వెల్లకిలా పడుకోబెట్టి, కాళ్లను సైకిల్ తొక్కిన మాదిరిగా చేయాలి. అలా కాసేపు చేస్తే పేగుల్లో కదలిక జరిగి మలబద్ధకం తొలగిపోతుంది.

❖ వేడినీటితో స్నానం చేయించాలి. దీని వల్ల వారి శరీరానికి చక్కని ఉపశమనం లభిస్తుంది. శరీర భాగాలన్నీ చురుగ్గా మారతాయి. బుజ్జాయి పొట్ట ఖాళీ అవుతుంది.



❖ బుజ్జి పొట్టపై కొబ్బరి నూనె రాసి చేత్తో సున్నితంగా వృత్తాకారంలో మసాజ్ చేయండి. దీనివల్ల పేగు కదలికలు మెరుగవుతాయి. సమయానికి పాలు పట్టాలి. అలాగే ఏడాది దాటిన చిన్నారులకి సమయాను గుణంగా కొద్దిగా మంచి నీటిని కూడా తాగించాలి. ఘనాహారం పెడుతుంటే. మెత్తగా ఉడికించిన బార్లీ, గోధుమ ఓట్స్ వంటి పీచు ఉండే ఆహారపదార్థాలను పెట్టాలి. ఇవి మలబద్ధాకాన్ని తగ్గిస్తాయి. ❑

# చెలి చిట్కా

పచ్చి కొబ్బరి చిప్పల లోపల కొద్దిగా నిమ్మరసం రాస్తే వారం తాజాగా ఉంటాయి.



# తలకిందుల స్వర్గం

ఇక్ష్వాకు రాజు త్రిశంకుడు బొందితో స్వర్గానికి వెళ్లాలనుకున్నాడు. కులగురువు వశిష్ఠుడు అది అసాధ్యమన్నాడు. త్రిశంకువు ఆయనపుత్రులను అదే అడిగాడు. తండ్రి కాదన్న పని తాము చేస్తే ఆయన్ను అవమానించడమే నన్నారు వశిష్ఠుని వందమంది పుత్రులు. 'మరెవ్వరి సాయంతోనైనా అనుకున్నది సాధిస్తాను' అన్నాడు రాజు. గురుధిక్కారానికి శపించి రూపం మార్చారు గురుపుత్రులు. బ్రహ్మర్షి అయ్యేందుకు తీవ్ర తపస్సు చేస్తున్న విశ్వామిత్రుణ్ణి శరణువేడాడు త్రిశంకువు. విశ్వామిత్రుడు 'మజ్ఞం చేసి స్వర్గానికి పంపుతాను కానీ, నీ రూపాన్ని మాత్రం మార్చలేను' అన్నాడు. యజ్ఞానికి మునులందరినీ పిలుచుకుని రమ్మని తన కుమారులకు పుర మాయించాడు. విశ్వామిత్రునికి భయపడి అంతా వచ్చారు. కానీ వశిష్ఠుని పుత్రులు రాకపోగా హేళన చేశారు. అది విని విశ్వామిత్రుడు శపించాడు. హవిర్భాగాలను తీసుకోవడానికి దేవతలు నిరాకరించగా విశ్వామిత్రుడికి కోపం హెచ్చింది. తన తపశ్శక్తితో కొంత నష్టం కాగా మిగిలిన మహిమతో రాజును సశరీరంగా స్వర్గానికి వెళ్లమన్నాడు. గురుపుత్రుల శాపం పొందిన నీకు స్వర్గంలో ప్రవేశించే అర్హత లేదు. కనుక తలకిందులుగా వెళ్లాడు' అన్నాడు ఇంద్రుడు. అలా కిందికి పడుతున్న త్రిశంకువు రక్షించమంటూ విశ్వా మిత్రుణ్ణి ప్రార్థించాడు. ఆయన రాజుని ఆకాశం మధ్యలోనే నిలిపి, దక్షిణ దిక్కున సప్తర్షులను, కొన్ని నక్షత్రాలను సృష్టించి, దేవతలను కూడా సృష్టించబోయాడు. కానీ మునులూ దేవతలూ వారించారు. 'ఈ రాజుని స్వర్గంలో నిలబెడతానని మాటిచ్చాను. అందుకోసం నేను సృష్టించిన ఈ స్వర్గాన్ని శాశ్వతంగా ఉండనీయండి' అన్నాడు. అందుకు సమ్మతించిన దేవతలు త్రిశంకువును అక్కడే స్వర్గసుఖాలను అనుభవించమన్నారు. అందరూ సంతోషించారు. ❑

ఆధ్యాత్మికం




# ముగ్గులకు ఆహ్వానం

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.
మెయిల్ :
cheli@vaartha.com

# నేటినుంచి టి20ల్లో స్టాప్ క్లాక్ రూల్!



**న్యూఢిల్లీ:** పరిమిత ఓవర్ల క్రికెట్‌కు ఉన్న ఆదరణను కాపాడుతూనే ఈఫార్మాట్లలో వేగం పెంచే దిశగా అడుగులు వేస్తున్న అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఈనెల 12నుంచి పొట్టిఫారానమట్‌లో కొత్త నిబంధన అమలుకు తెచినచంది. విండీస్ ఇంగ్లండ్ జట్లమధ్య ప్రారంభం అయ్యే ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌నుంచి ఐసిసి స్టాప్‌క్లాక్ అనే నిబంధన తెచ్చింది. ఈ నిబంధన వచ్చే ఏడాది ఏప్రిల్ వరకూ ప్రయోగాత్మకంగా అమలులో ఉంటుందని ఐసిసి ఇటీవల వెల్లడించింది. స్టాప్ క్లాక్‌రూల్ పురుషుల వన్డే, టి20 ఫార్మాట్లలో అమలులో ఉంటుంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఓవర్‌కు ఓవర్‌కు మధ్య అధిక సమయం వృధా అవుతుందని భావిస్తున్న ఐసిసి ఈ ఫారానమట్లలో మరింత వేగం పెంచేందుకు ఓవర్‌కు ఓవర్‌కు మధ్య 60 సెకన్లసమయాన్ని మాత్రమే గ్యాప్‌టైమ్‌గా ఫిక్స్ చేసింది. బౌలింగ్ జట్టు ఈసమయంలోపే మరుసటి ఓవర్‌వేసేందుకు బౌలర్‌ను దించాల్సి ఉంటుంది. రెండుసార్లు ఈనిర్దిష్ట వ్యవధి దాటితే మూడోసారికి బౌలింగ్ జట్టుకు ఐదు పరుగులు పెనాల్టీగా విధిస్తారు. ఈ పరుగులు బానయటింగ్ టీమ్ స్కోరుకు చేరతాయి. ఫీల్డ్ అంపైర్లు స్టాప్ క్లాక్‌తో ఈ సమయాన్ని నిర్ధారిస్తారు. నవంబరు 21న అహనమదాబాద్‌లోజరిగిన బోరునడ సమావేశంలో స్లాప్ క్లాక్ నిబంధన అమలుపై ఐసిసి నిర్ణయం తీసుకుంది.

# అండర్19 ప్రపంచకప్ షెడ్యూలు విడుదలచేసిన ఐసిసి



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా వేదికగా వచ్చే ఏడాది జనవరి 19నుంచి ఫిబ్రవరి 11వరకూ జరిగే అండర్19 క్రికెట్ ప్రపంచకప్ 2024 షెడ్యూలును ఐసిసివిడుదలచేసింది. ఈ మెగా టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్‌జనవరి 20న తమ తొలిమ్యాచ్ ఆడుతుంది. బ్లోంఫొటీన్ వేదికగా జరిగే ఈమ్యాచ్‌లో యంగ్ ఇండియా బంగ్లాదేశ్‌తో తలపడుతుంది. ఆ తర్వాత భారత్ జనవరి 25,28 తేదీల్లో ఐర్లాండ్, అమెరికా జట్లతో తమ తొలి రౌండ్ మానయచ్‌లు ఆడుతుంది. జనవరి 19న జరిగే టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో ఐర్లాండ్, యుఎస్ఎ జట్లు తలపడతాయి. 16 జట్లు నాలుగుగ్రూపులుగా విభజించిన ఈటోర్నీలో మొత్తం 41 మ్యాచ్‌లు జరుగుతాయి. గ్రూప్ ఏలో భారత్, బంగ్లాదేశ్, ఐర్లాండ్, యుఎస్ఎ జట్లు ఉండగా గ్రూప్‌బిలో ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్,స్కాట్లాండ్ జట్లు, గ్రూప్‌సిలో ఆస్ట్రేలియా, శ్రీలంక, జింబాబ్వే, నమీబియా జట్లు గ్రూప్‌డీలో ఆఫ్ఘనిస్తాన్,పాకిస్థాన్,న్యూజిలాండ్,నేపాల్ జట్లు పోటీపడనున్నాయి. తొలుత ఈటోర్నీని శ్రీలంకలో నిర్వహించాలని ఐసిసి భావించింది.అయితే ఆదేశ క్రికెట్‌బోర్డులో నెలకొన్న అనిశ్చితి కారణంగా ఐసిసి వేదికను దక్షిణాఫ్రికాకు మార్చింది.

# విరుష్క బంధానికి ఆరేళ్లు!



**ముంబయి:** విరాట్‌కోహ్లీ అనుష్కశర్మ అంటే ప్రపంచక్రికెట్‌లో పరిచయం అక్కర్లేని జంట. ఇద్దరూ వివాహ బంధంతో ఒక్కటయి నేటికి ఆరేళ్లు పూర్తయ్యాయి. ఇద్దరిప్రేమకు ప్రతిరూపంగా 2021 జనవరి 11న వీరికి వామికా కుమార్తె జన్మించింది. 2013లో ఒక షాంపూయాడ్‌లో మొదటిసారికలుసుకున్నారు. అప్పటినుంచి మంచి మిత్రులుగా కొనసాగారు. తర్వాత వీరిద్దరి మైత్రి ప్రేమగా మారింది. కొన్నినెలలపాటు ఈ ప్రేమజంట విహరించింది. చివరకు ఇరుకుటుంబాలను ఒప్పించి పెద్దల ఆశీర్వాదంతో 2017 డిసెంబరు 11న వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్‌తో వివాహ బంధంలోకి ప్రవేశించారు. నేటితో ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా జంటకు సంబంధించిన ఫోటోలు విడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. ఇద్దరిఫ్యాన్స్‌తోపాటు కోహ్లీ దంపతులకు శుభాకాంక్షలు కూడా వెల్లువెత్తాయి. ఇపుడు విరుష్క జంటపేరు నెట్టింట్లో జోరుగాట్రెండింగ్‌లో ఉంది. ఐపిఎల్‌ఫ్రాంచైజీ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుకూడా విరుష్క దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపింది.

# ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌గా ట్రావిస్ హెడ్

**దుబాయి:** వనేనడప్రపంచకప్‌లో అదరగొట్టిన ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ నవంబరు నెలకుగాను ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుకు ఎంపికయానయరు. భారత పేసర్ మహ్మద్‌షమీ ఆసీస్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్‌లు కూడా ఈ అవార్డురేసులో ఉండగా చివరకు హెడ్ విజేతగా నిలిచాడు. 2023 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా ఛాంపియన్‌గా నిలవడంలో ట్రావిస్ కీలక పాత్రపోషించాడు. చేతికి వేలి గాయం కారణంగా టోర్నీలో మొదటి సగం మానయచ్‌లకు దూరంగా ఉన్నా తర్వాత జట్టులో కీలకంగా మారాడు. ముఖనయంగా సెమీ ఫైనల్ ఫైనల్ మ్యాచ్‌ల్లో అద్భుతంగా ఆడాడు. సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై 62 పరుగులుచేసి ఆతడు తుదిపోరులో కూడా సత్తా చాటాడు. భారత్ ఇన్నింగ్స్‌లో కీలకమైన రోహిత్‌శర్మ క్యాచ్‌ను అందుకున్నాడు. 241 పరుగుల లక్ష్యఛేదనలో 47/3 స్కోరుతో కష్టాల్లో పడిన ఆసీస్‌ను ట్రావిస్ హెడ్ 120 బంతుల్లో 137 పరుగులుచేసి ఆదుకున్నాడు. దీనితో ఏడు ఓవర్లుమిగిలి ఉండగానే ఆస్ట్రేలియా విజయం సాధించింది. మహిళల క్రికెట్‌లో బంగ్లాదేశ్ యువ స్పిన్ సంచలనం నహిదా అక్తర్ నవంబరునెలకుగాను ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుకు ఎంపికైంది. ఈ అవార్డును గెలుచుకున్న మొట్టమొదటి బంగ్లాదేశ్ మహిళాక్రికెటర్‌గా రికార్డు సృష్టించింది. బంగ్లా టాప్ ఆర్డర్ బ్యాటర్ ఫర్గానా పాక్ స్పిన్నర్ సాదియా ఇక్బాల్‌ను వెనక్కినెట్టి, నహీదా ఈఅవార్డును సాధించింది.




# భారత్‌తో ఐదు టెస్ట్‌మ్యాచ్‌లకు ఇంగ్లండ్ జట్టు రెడీ




**ముంబయి:** భారత్‌లో వచ్చే ఏడాది జనవరి 25నుంచి మార్చి 11 వరకూ జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌కోసం 16 మంది సభ్యుల జట్టును ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు ప్రకటించింది. ఈజట్టుకు సారధిగా బెన్‌స్టోక్స్‌ను ఎంపికచేసిన ఈసిబీ ముగ్గురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లకు ఛాన్స్ ఇచ్చింది. పేస్‌బౌలర్ గన్ అట్కిన్సన్, ఆఫ్ స్పిన్నర్ టామ్ హార్ట్లీ, ఆఫ్ స్పిన్నర్ షోయబ్‌బషీర్‌లకు ఛాన్స్ ఇచ్చింది. గాయం కారణంగా గత కొంతకాలంగాజట్టుకు దూరంగా ఉన్న జాక్ లీచ్ భారత్‌తో సిరీస్‌తో టెస్ట్‌క్రికెట్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వఉన్నాడు. ఈ సిరీస్‌కోసం భారత జట్టునుప్రకటించాల్సి ఉంది. జట్టుపరంగా బెన్‌స్టోక్స్, రెహాన్ అహ్మద్, జేమ్స్ ఆండర్సన్,గస్ అట్కిన్సన్, జానీ బెయిర్‌స్టో, షోబయ్ బషీర్, హ్యారీబ్రూక్, జాక్ నరకాలే,బెన్‌డకెట్, బెన్‌ఫోక్స్, టామ్ హార్ట్లీ, జాక్ లీచ్, ఒల్లీపోప్,ఓలీ రాబిన్సన్, జోరూట్, మార్క్‌వుడ్‌లు ఎంపికయానయరు. తొలిటెస్టు జనవరి 25నుంచి 29వరకూ హైదరాబాద్‌లోను, రెండో టెస్ట్ ఫినరబవరి 2నుంచి ఆరువరకూ విశాఖలోను, మూడవ టెస్టు ఫిబ్రవరి 15నుంచి 19వరకూ రాజ్‌కోట్‌లోనూ నాలుగో టెస్ట్ ఫిబ్రవరి 23నుంచి 27వరకూ రాంచీలోను, ఐదో టెస్ట్ మార్చి 7-11వరకూ ధర్మశాలలోను జరుగుతాయి.

# సెలెక్టర్ కావడంకోసం అన్నిఫార్మాట్లకు గుడ్‌బై



**కరాచి:** వన్డేప్రపంచకప్‌లో పాకిస్థాన్‌క్రికెట్ జట్టు దారుణంగా పేలవ ప్రదర్శన ఇచినచంది. లీగ్‌స్టేజ్‌కే పరిమితం కావడంతో పాక్‌క్రికెట్ బోర్డు ప్రక్షాళనకు దిగింది. బాబర్ ఆజమ్ తన కెప్టెన్సీకి రాజీనామాచేసాడు. సెలక్షన్ కమిటీనికూడా పిసిబి మార్చేసింది. అయితే సెలక్షన్ కమిటీలోకి సభ్యుల ఎంపికపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. ఫిక్సింగ్ ఆరోపణలతో శిక్ష అనుభవించిన మాజీ కెప్టెన్ సల్మాన్‌భట్‌ను తీసుకోవడం మాజీలకు నచ్చలేదు. తాజాగా ఒక ఆటగాడు సెలక్షన్ కమిటీలోకి వచ్చేందుకు అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. 38 ఏళ్ల అసద్ షాఫిక్ అన్ని ఫార్మాట్లక్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. దీనితో ఆతడిని సెల్కర్‌గా నియమించేందుకు పిసిబికి సులువయింది. మైదానంలోకి రావాలన్న ఆసక్తి తగ్గుతున్నదని, అంతర్జాతీయ క్రికెట్‌కు ఫిట్‌నెస్ కూడా ఉండాలి. దీనితో వీడ్కోలు పలకాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపాడు. జాతీయ జట్టు సెలక్టర్‌గా బాధ్యతలుచేపడుతుండటం ఆనందంగా ఉందని, కఠినమైన సవాళ్లను ఎదుర్కోనాల్సి వస్తున్నదని, వాటన్నింటికీ సిద్ధంగా ఉంటానని అసద్ చెప్పాడు. జట్టునుంచి 2020లో తప్పించిన తర్వాత దేశవాళీ క్రికెట్‌లో ఆడటం ఆపలేదు. జట్టులో అవకాశం వస్తుందన్న ఆశతో ఉన్నానని అన్నాడు. ఇప్పటికే నా వయసు 38 ఏళ్లని క్రికెట్‌నుంచి పక్కకు వైదొలగాలని ఇతరులనుంచి చెప్పించుకోవడంకంటే ఆనిర్ణయమే బెటర్ అనిపించింది. 2010లో స్పాట్ ఫిక్సింగ్ ఉదంతం పాక్‌క్రికెట్‌కు క్లిష్టమైన రోజులని అన్నాడు. మిస్బా నాయకత్వంలో పాక్‌క్రికెట్‌కు క్లీన్ ఇమేజ్ దక్కిందని గర్వంగా చెవుతానని అన్నాడు. అసద్ పాక్ తరపున 77 టెస్టులు, 60 వన్డేలు, 10 టి20లు ఆడాడు. మూడు ఫార్మాట్లలో కలిపి ఆరువేలకుపైగా పరుగులు సాధించాడు.

# ఆపిల్‌కు మరో ఎగ్జిక్యూటివ్ గుడ్‌బై!

**వాషింగ్టన్, డిసెంబరు 11:** అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం ఆపిల్ నుంచి మరో కీలక ఎగ్జిక్యూటివ్ వైదొలగనున్నట్లు తెలిసింది. ఐఫోన్, ఆపిల్ వాచ్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన టాంగ్ టాన్, కంపెనీ నుంచి నిష్క్రమించనున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఫిబ్రవరి నుంచి ఆయన అందుబాటులో ఉండక పోవచ్చునని విశ్వసనీయ వర్గాలను ఉలంకిస్తూ నివేదిక వెలువడింది. టాంగ్ టాన్ నిష్క్రమణ ఆపిల్‌కు పెద్ద ఎదురుదెబ్బగా పలువురు టెక్ నిపుణులు అభివర్ణిస్తున్నారు. ప్రస్తుతం కంపెనీలో ఆయన ప్రోడక్ట్ డిజైన్ విభాగానికి ఉపాధ్యక్షుడి హోదాలో పనిచేస్తున్నారు. ఆపిల్ ఉత్పత్తుల విక్రయాల్లో ఐఫోన్, ఆపిల్ వాచ్‌లదే కీలక వాటా. కంపెనీ ఆదాయంలో దాదాపు సగం వీటి అమ్మకాల నుంచే వస్తోంది. టాంగ్ టాన్ వీటి రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. అలాగే ఎయిర్‌పాడ్స్ డిజైన్‌లోనూ ఆయన తోడ్పాటు చాలా ముఖ్యమైందని కంపెనీ వర్గాలు తెలిపారు. ఆయన కృషి వల్లే కంపెనీ వృద్ధిలో వాచ్, ఎయిర్‌పాడ్స్ కీలకంగా మారాయని వెల్లడించాయి. టాంగ్ టాన్ నేతృత్వంలోని ప్రోడక్ట్ డిజైన్ విభాగం ఉత్పత్తుల ఫీచర్లను నిర్ణయించడంలో చాలా కీలకంగా వ్యవహరించేదని కంపెనీలోని కొందరు వ్యక్తులు తెలిపారు. వాటి ఆకారం, లుక్ దగ్గరి నుంచి ఇంజినీరింగ్ వరకు అన్నీ టాంగ్ బృందమే నిర్ణయించేదని పేర్కొన్నారు. టచ్ ఐడి, ఫేస్ ఐడి, డిస్‌ప్లే వంటి హార్డ్‌వేర్ టెక్నాలజీస్ విభాగాధిపతి స్టీవ్ హోటెలింగ్ కూడా కంపెనీ నుంచి బయటకు వెళుతున్నారని తెలిపింది. ఇలా తక్కువ వ్యవధిలోనే ఇద్దరు ఉన్నతోద్యోగులు వైదొలగడం ఆపిల్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని పలువురు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.




# 70వేలకు చేరుకున్న సెన్సెక్స్

**ముంబై, డిసెంబరు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఆద్యంతం తీవ్ర ఊగిసలాట మధ్య చలించాయి. చివరకు లాభాలతో ముగిసాయి. రెండు ప్రధాన సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ సోమవారం కూడా సరికొత్త జీవన కాల గరిష్టాలకు చేరాయి.



ఉదయం సానుకూలంగా ప్రారంభమైనప్పటికీ, గరిష్టాల వద్ద లాభాల స్వీకరణతో సూచీలు తీవ్ర ఒడుదుడుకుల్లో కదలాడాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలూ మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఉదయం సెన్సెక్స్ 69,925.63 పాయింట్ల వద్ద సానుకూలంగా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 70,057.83 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్టానికి చేరింది. ఈ సూచీ 70వేల కీలక మైలురాయిని దాటడం ఇదే తొలిసారి. చివరకు సెన్సెక్స్ 102.93 పాయింట్లు పెరిగి 69,928.53 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 27.70పాయింట్లు పెరిగి 20,997.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.39 వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, యుపిఎల్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఆటో, అదానీపోర్ట్స్, ఎల్‌టిఐఎమ్, ఐటిసి, కోల్ ఇండియా, ఎన్టీపీసీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, గ్రాసిమ్ ఇండియా, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, కోటక్ మహీంద్రా బ్యాంకు, హిండాల్కో, ఏసియన్ పెయింట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో డాక్టర్ రెడ్డీస్, యాక్సిస్ బ్యాంకు, సిప్లా, ఐషర్‌మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బిపిసిఎల్ , ఒఎన్‌జిసి, హిందుస్థాన్ యూనిలీవర్, విప్రో, మారుతి సుజుకి, బజాజ్ ఫిన్ సర్వ్, దివీస్ ల్యాబ్స్, అపోలో హాస్పిటల్, బ్రిటానియా, సన్‌ఫార్మా వంటి కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇటీవల స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్ట్ అయిన 'ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ' షేరు విలువ సోమవారం బిఎస్ఇలో 20శాతంర్యాలీ చేసి రూ.85.02 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. ఐపిఒ ఇష్యూ ధర రూ.32తో పోలిస్తే షేరు విలువ ఇప్పటి వరకు 165శాతం పెరగడం విశేషం. పిఎం కుసుమ్ పథకం కింద రుణాలిచ్చేందుకు ఐఆర్ఇడిఎ ప్రత్యేకంగా ఓరిటైల్ డివిజన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడమే ఈ ర్యాలీకి కారణంగా తెలుస్తోంది.


# డాలర్ల ట్రేడింగ్‌కు ఆర్‌బిఐ రెడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** దేశీ ఆర్థిక వ్యవస్థను నిర్వహించడంలో ఆర్‌బిఐ పాత్ర ఎనలేనిది. పలు ఆర్థిక సంస్థలను నియంత్రిస్తూ, ఇండియాను వృద్ధిపథంలో నడిపించడానికి అలుపెరుగని పోరాటం చేస్తుంది అనడంలో సందేహం లేదు. అయితే కొన్ని నిర్ణయాలు కఠినతరమైనా, క్లిష్ట పరిస్థితుల్లో తీసుకోక తప్పడం లేదు. స్వదేశీ సంస్థలను కంట్రోల్ చేయడమే కాకుండా విదేశీ మారక ద్రవ్యాన్ని కూడా ఆర్‌బిఐ నియంత్రిస్తూ ఉంటుంది. ఆర్థిక వ్యవస్థలో విదేశీ కరెన్సీ సర్క్యులేషన్ రిజర్వ్ బ్యాంకు కనుసన్నల్లోనే జరుగుతుంది. సాధ్యమైనంత వరకు వాటిని ఖర్చుపెట్టడాన్ని అడ్డుకుంటూ, విదేశీ ద్రవ్య నిల్వలు పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తుంది. అయితే అనుకోని పరిస్థితుల్లో రూపాయి విలువ క్షీణిస్తున్న సమయంలో మాత్రం వెంటనే రంగంలోకి దిగుతుంది. సరిగ్గా ఇప్పుడు అదే చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. డాలరుతో పోలిస్తే భారత్ కరెన్సీ విలువ జీవిత కాల కనిష్టానికి చేరింది. దీంతో రూపీ నష్టాన్ని పరిమితం చేసేందుకు యుఎస్ డాలర్లను ఆర్‌బిఐ విక్రయించాలని చూస్తున్నట్లు మీడియా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఆ పని చేయవచ్చని వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి. ఇదే సమయంలో సోమవారం చాలా ఆసియా కరెన్సీలు క్షీణించగా, రూపీ నష్టాలు అదుపులోకి వస్తాయని భావించే వారూ ఉన్నారు. గతంలో నవంబరు 10న 83.42 వద్ద రూపాయి జీవితకాల కనిష్టాన్ని నమోదుచేసింది. అయితే ఈ స్థాయి వద్ద రూపాయి విలువను ఆర్‌బిఐ కాపాడే ప్రయత్నం చేస్తుంటుంది అని ఓ ప్రైవేట్ బ్యాంకుకు సంబంధించిన విదేశీ మారక ద్రవ్య ప్రతినిధి తెలిపారు.

# దిగిరానున్న ఉల్లి ధరలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** పెరిగిన ఉల్లి ధరలు త్వరలోనే దిగొస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. జనవరిలో కిలో ఉల్లి ధర రూ.40 దిగువకు చేరుతుందని ఆశిస్తున్నట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం కిలో ఉల్లి సగటు ధర రూ.57.02గా ఉంది. ఇటీవలి కాలంలో ఉల్లి ధరలు బాగా పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం గత వారం కీలక నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. ఉల్లి ఎగుమతులను వచ్చే యేడాది మార్చి వరకు నిషేధించింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో కిలో ఉల్లి ధర రూ.80 దాటింది. మండీల్లో రూ.60పైనే పలుకుతోంది. దీంతో కేంద్రం రంగంలోకి దిగి చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ధరలు ఎప్పుడు దిగొస్తాయని మీడియా అడిగిన ప్రశ్నకు బదులిస్తూ రోహిత్ కుమార్ సింగ్ పై విధంగా స్పందించారు. 'కొంతమంది కిలో ఉల్లి ధర రూ.100 దాటుతుందని అంటున్నారు. కానీ రూ.60 దాటదని మేం చెబుతూ వస్తున్నాం. సోమవారం ఉదయం దేశవ్యాప్తంగా సగటు ధర రూ.57.02గా ఉంది. ఇది రూ.60 దాటదు. ఎగుమతులపై నిషేధం వల్ల రైతులపై ఎలాంటి ప్రభావం ఉండదు. కొంతమంది వ్యాపారులు బంగ్లాదేశ్, భారత్ మార్కెట్ల మధ్య ఉన్న ధరల వ్యత్యాసాన్ని సాకుగా చూపి రైతులను మధ్యపెడుతు న్నారు. దీని వల్ల వ్యాపారులే నష్టపోతారు' అని రోహిత్ కుమార్ సింగ్ అన్నారు. జులై నుంచి ఉల్లి ధర పెరుగుదల రేటు రెండంకెల్లో నమోదవుతోంది. అక్టోబర్‌లో ఇది 42.1 శాతం వద్ద నాలుగేళ్ల గరిష్టానికిచేరింది. ఈ యేడాది ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 4 మధ్య దేశం నుంచి 9.75 లక్షల టన్నుల ఉల్లి ఎగుమతి అయింది. బంగ్లాదేశ్, మలేషియా, యుఎఇ మన ఉల్లిని అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో ఉల్లి సాగు విస్తీర్ణం తగ్గిందనే వార్తలు వెలువడినప్పటి నుంచి దేశంలో ధరలు పెరుగుతూ వస్తున్నాయి. దీన్ని కట్టడి చేయడం కోసమే కేంద్రం పలు చర్యలకు ఉపక్రమించింది.



# కొత్త వ్యాపారంలోకి కోకా-కోలా..

**వాషింగ్టన్, డిసెంబరు 11:** అమెరికాకు చెందిన దిగ్గజ బెవరేజెస్ తయారీ సంస్థ కోకా-కోలా భారత మార్కెట్లపై భారీగా దృష్టిసారించింది. ఈ క్రమంలో అనేక కొత్త ఉత్పత్తులను విడుదల చేస్తోంది. కోకా-కోలా ఇండియా తాజాగా ఆల్కహాలిక్ బెవరేజెస్ మార్కెట్లోని వ్యాపారాన్ని టార్గెట్ చేసింది. దీనికి ముందు దేశంలో టీ బ్రాండ్ విడుదల చేసింది. అయితే ప్రస్తుతం లెమన్-డౌ ఉత్పత్తి పైలట్ టెస్టింగ్‌తో ఆల్కహాల్ మార్కెట్లోకి దూసుకుపోవాలని నిర్ణయించింది. రెడీ టు డ్రింక్ ఆల్కహాల్ విభాగంలో వ్యూహాత్మక విస్తరణపై కంపెనీ దృష్టిసారించింది. లెమన్-డౌ భారతదేశంలో కోకా-కోలా మొట్టమొదటి ఆల్కహాలిక్ పానీయాల సమర్పణను సూచిస్తుంది. కంపెనీ తొలుత దీనిని గోవా, మహారాష్ట్రలోని కొన్ని




ప్రాంతాల్లో పైలట్ విక్రయాలను మొదలుపెట్టింది. ఆల్కహాలిక్ కాక్‌టైల్ లెమన్-డౌ దీనికి 'చుహై' అని కూడా పిలుస్తారు. ఇది జపాన్ నుంచి ఉద్భవించింది. భారతీయ ఆల్కహాల్ పంపిణీ, తయారీ రంగాలలోని సంక్లిష్టతలను గుర్తిస్తూ, కోకాకోలా భారీ నియంత్రణ, పన్నుల కారణంగా క్రమంగా మార్కెట్లోకి ప్రవేశించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

# వాణిజ్యం

## స్టాక్ మార్కెట్లలో అదానీ దూకుడు..

**ముంబై, డిసెంబరు 11:** ఈ యేడాది ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న అదానీ గ్రూప్ ఎట్టకేలకు తిరిగి నిలదొక్కుకోగలిగింది. అంతర్జాతీయ స్థాయిలో భారీ పెట్టుబడులను ఆకర్షిసూనత, ముందుకు దూసుకువెళ్తోంది. తాజాగా తమ కంపెనీల భవిష్యత్ ప్రణాళికను గ్రూప్ చైర్మన్ గౌతమ్ అంబానీ వెల్లడించారు. మల్టీ బిలియనీర్ గౌతమ్ అదానీ కంపెనీల ర్యాలీ స్టాక్ మార్కెట్లో కొనసాగుతోంది. దేశంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం వివిధ రంగాల్లో తమ కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టనున్నట్లు గౌతమ్ అదానీ తెలిపారు. మొత్తం 7 లక్షల కోట్ల మేర ఇన్వెస్ట్ చేయాలని చూస్తున్నట్లు చెప్పారు. రాబోయే 10యేళ్లలో ఎనర్జీ సొల్యూషన్స్‌లో భారీగా పెట్టుబడి పెట్టేందుకు తమ ప్రణాళికను



ఇటీవల ప్రకటించారు. ఈ మేరకు స్టాక్ ఎక్ఛేంజీ ఫైలింగ్‌లో వివరాలు వెల్లడించారు. పర్యావరణ హితంగా తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని చూస్తున్నట్లు చెప్పారు. 2025 నాటికి కార్బన్-న్యూట్రల్ పోర్ట్ కార్యకలాపాలను జాతీయ ప్రమాణంగా సెట్ చేస్తామని ఎక్స్‌లో తెలిపారు. '2040 నాటికి ఎపిసెజ్‌ను నికర జీరోగా నిలపాలని భావిస్తున్నాం. పర్యావరణ అనుకూల పరివర్తనలో భాగంగా అన్ని క్రేన్లను విద్యుదీకరించడం, డీజిల్ ఆధారిత వాహనాలను బ్యాటరీ బేస్డ్ ఐటివిలుగా మార్చడం వంటి చర్యలు తీసుకోనున్నాం. ఇందుకుఅదనంగా 1000ఎండబ్ల్యూ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ఇన్‌స్టాల్ చేయాలని చూస్తున్నాం'అని సోషల్ మీడియా పోస్ట్‌లో వెల్లడించారు. గుజరాత్‌లోని కచ్ వద్ద తమ సంస్థ అభివృద్ధి చేస్తున్న ప్రపంచంలోని అతిపెద్ద గ్రీన్ ఎనర్జీ పార్క్‌కు సంబంధించిన ప్రణాళికలను కూడా ఆయన పంచుకున్నారు. ఎడారిలో 726 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో చేపట్టనున్న ఈప్రాజెక్ట్, అంతరిక్షం నుంచి కూడా కనిపిస్తుందన్నారు. 20 మిలియన్ల గృహాలకు కరెంట్ సరఫరా చేసేవిధంగా 30జిడబ్ల్యూ విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు చెప్పారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.